# ప్రతీకారం

మాదిరెడ్డి సులోచన



నల్లమల అడవి వళ్ళు విరుచుకొని కళ్లుతెరిచి మత్తుగా నవ్వింది. కొండవెనకగా కన్పిస్తున్న తూర్పు ఆకాశం అరుణరేఖలు పులుముకొని, పులిచంపిన లేడి నెత్తుర్ని ఆత్రంగా తాగినతోడేలు మూతిలా వుంది.

చీకట్లతో పోరాడుతూ చెట్లసందుల్నుంచి జారిన వెలుగు పొడలు, కొండరాళ్లమీద, తెల్లనిమచ్చల్లా, కన్పిస్తున్నాయి.

ప్రియురాలి కంఠస్వరం విన్న ప్రియుని గుండెల్లా, పులికి ఆహారంగా విప్పచెట్టుకు కట్టివున్న మేకపిల్ల మెడలో గంటలు గల్లుమన్నాయ్.

పొదలో ఎండుటాకులు ఏదో జంతువు కాలికింద, కన్నె పిల్ల నవ్వులా గలగల మంటున్నాయ్.

ఆశబ్దం చెవులురిక్కించి వింటూ మేకపిల్ల, తను కలలో కూడా ఊహించని వ్యభిచారాన్ని భర్తఅంటగడితేస్థాణువులా నిల్చుండిపోయిన నవవధువులా, భయంతో బిగుసుకు పోయింది.

మంచెమీద రాత్రంతా నిద్రలేకుండా కూర్చునివున్న ముగ్గురు వ్యక్తుల తాలూకు ఆరుకళ్లు ఆ మసకచీకట్లో మిణుగురు పురుగుల్లా కణకణలాడుతున్నాయ్.

"అది పులే సందేహం లేదు. రాత్రంతాపొదలో పొంచి కూర్చున్నట్టున్నది" అన్నాడు మూర్తి ఉత్సాహంగా.

"అది పులికాదు. పులికి జిత్తులు వెయ్యడం తెలియదు" అన్నాడు శర్మ.

"పులి చాలా తెలివైన జంతువు" మూర్తి అన్నాడు.

జగన్నాథం చేతిలోకి తుపాకి తీసుకొని పొదకేసి గురిపెట్టి దీక్షగా చూస్తున్నాడు. పొదలోనుంచి ఏదోజంతువు బయటకు దూకింది.

"పులికాదు. లేడి. లేడి. నేను చెప్పలా!" అన్నాడు మూర్తి.

మూర్తి మాటలు పూర్తి అయీ కాకుండానే జగన్నాథం తుపాకి పట్టుకొని, మంచెదూకి ముందుకు పరుగుతీశాడు.

"లేడి మెరుపులా మాయమైంది" అన్నాడు శర్మ.

కొద్దినిముషాల్లో జగన్నాథం కూడా కనుమరుగైనాడు.

"పులివేటకు వచ్చిన జగన్నాథానికి పాపంలేడిచిక్కింది" అన్నాడు శర్మ బద్ధకంగా వళ్ళు విరుచుకుంటూ.

"అదిమాత్రం చిక్కుతుందని నమ్మకం ఏమిటి?" అన్నాడు మూర్తి ఆవలిస్తూ.

ఐదడుగుల పదకొండు అంగుళాల పొడవూ, కండపుష్టి గల జగన్నాథం చెట్లమధ్యగా, కొండరాళ్లమీద పరిగెత్తుతున్నాడు. పక్షులు గోలగా అరుస్తున్నాయి. బలంగా పడుతున్న జగన్నాథం కాళ్లకింద కొండరాయి నల్లగా మెరుస్తోంది.

జగన్నాథం వయసు ముప్పైఐదు సంవత్సరాలు. పట్టుదలను సూచించే పెద్దగడ్డం. ఉత్సాహానికి ప్రతినిధిలా పొడవాటి ముక్కు చిన్న చిన్న కళ్లలో పదునుగా, నిశ్చలంగా వుండే చూపులు. ఒకసారి చూసినవాళ్ళు మర్చిపోలేని ప్రత్యేకత ఏదోవుంది అతని వ్యక్తిత్వంలో.

లేడి కనిపించినట్టే కనిపించి ఇట్టే మాయం అయింది. జగన్నాథం నిలబడి నలువైపులకూ చూపులు తిప్పాడు. లేడికోసం వెదుకుతున్న జగన్నాథం కళ్లకు దూరంగా, ఘాట్ రోడ్డుమీద దిగువకు వస్తున్న నల్లటి ఎంబాసిడర్ కారు కన్పించింది.

కారు ఒక్కసారిగా ఆగింది. డ్రైవరుసీటు నుంచి ఒక యువకుడుదిగి రోడ్డుకు అడ్డంగావున్న రాళ్ళను వంగి తొలగిస్తున్నాడు.

రెప్పపాటుకాలంలో పొదలచాటునుంచి నలుగురు వ్యక్తులు కర్రలతో ముందుకుదూకి ఆ యువకుడిమీద దాడి చేశారు. ముందుసీట్లో కూర్చున్న యువతి డోర్ తెరిచి దిగి ముందు పరిగెత్తింది "రక్షించండి! రక్షించండి!" అని అరుస్తూ.

ఆమె అరుపులు కొండరాళ్ళను ఢీకొని చెట్లమధ్య ప్రతిధ్వనిస్తున్నాయి.

జగన్నాథం ముందుకు పరుగుతీశాడు. తన చేతిలో తుపాకీ వుంది. తను ఆ యువకుణ్ణి రక్షించగలడు. ఆత్మస్థైర్యం పరుగువేగం పెరిగింది.

"రక్షించండి! రక్షించండి!" అని అరుస్తూ పరిగెత్తుకొస్తున్న యువతి, ముందుకు పరిగెత్తుతున్న జగన్నాథాన్ని కొట్టుకుంది.

పడిపోతున్న యువతిని, కుడిచేతిలో తుపాకి వుండడం వల్ల ఎడంచేత్తో పట్టుకొని, పడకుండా గుండెలమీదకు లాక్కున్నాడు జగన్నాథం.

నిలదొక్కుకొని ఆ యువతి "రక్షించం ..." జగన్నాథం ముఖంలోకి చూసి ఎవరో పీకనొక్కేసినట్టు ఆగిపోయింది.

ఆ యువతి ముఖంలోకిచూసి జగన్నాథం క్షణంలో శిలలమధ్య ఒకశిలగా నిలబడిపోయాడు. అతనిలోని చైతన్యం గడ్డకట్టుకుపోతుంటే, కళ్ళలో బాధ సుడులుతిరిగింది.

దూరంనుంచి ఆర్తనాదం విన్పించింది.

"జగన్నాథం! పరుగెత్తు! వాళ్ళు నా భర్తను చంపేస్తున్నారు". ఒక్కసారిగా నిద్రమేల్కొన్నదానిలా అడిగింది.

జగన్నాథం ఉలకలేదు. పలకలేదు. అలాగే ఆమె ముఖంలోకి చూస్తూ నిల్చున్నాడు.

"జగన్నాథం! నీకు పుణ్యం వుంటుంది. నా భర్తను రక్షించు". అంటూ ఆ యువతి ఒక్కసారిగా జగన్నాథం కాళ్ళకు చుట్టుకుంది.

ఏదో విషప్పురుగు కాళ్ళకు చుట్టుకున్నట్టు ఉలిక్కిపడి జగన్నాథం కాళ్ళతోనే ఆమెను విదిలించి దూరంగా వెళ్ళి నిల్చున్నాడు.

"జగన్నాథం! నా భర్తను రక్షించు. ఏమిటి అలా చూస్తావు? నేను రాధను" దీనంగా వేడుకున్నది రాధ.

"హూ! రాధా!" గొణుక్కున్నాడు జగన్నాథం.

"ప్లీజ్! నా మాంగల్యం కాపాడు. నా పసుపుకుంకుమ నిలబెట్టు". మళ్లీ కాళ్ళమీద పడబోయింది.

"హూ! మాంగల్యం: పసుపుకుంకుమ! అవున్లే! పాపం భారత స్త్రీవిగదా? ప్రేమ మొగుడిమీద కాదు. మాంగల్యం మీదా, పసుపు కుంకం మీదా!" వ్యంగ్యంగా నవ్వాడు. ఆ నవ్వులో పగపట్టిన కాలనాగు బుస విన్పించి భయంగా కళ్లెత్తి చూసింది రాధ.

"జగన్నాథం కళ్ళల్లో కసి...పెదవుల్లో ప్రతీకారజ్వాల ...కన్పించి నిలువెల్లా వణికిపోయింది రాధ.

"జగన్నాథం...నా భర్తను రక్షించు...నాకోసం కాదు ...కనీసం నాలో జీవం పోసుకుంటున్న ప్రాణికోసం... నా భర్తను రక్షించు. నా బిడ్డను తండ్రి లేనిదాన్నిగా చెయ్యకు." అంటూ పిచ్చిదానిలా జగన్నాథం చేతులు పట్టుకోబోయింది.

జగన్నాథం రెండడుగులు వెనక్కువేశాడు. వికటంగా అట్టహాసంచేశాడు. పిచ్చిగా నవ్వుతున్నాడు. కొండల్లో ఆ నవ్వు భయంకరంగా ప్రతిధ్వనించింది. చెట్లమీది పిట్టలు అరుస్తూ ఎగిరిపోతున్నాయి.

రాధ రెండు చేతులూ జోడించింది. ఆమెగొంతు పెగలడంలేదు.

"నీ భర్తను రక్షించాలా రాధా? నీ మాంగల్యం కాపాడాలా? నన్ను నువ్వు చంపేసి పదేళ్లయింది. చచ్చిపోయిన మనిషి బ్రతికివున్న వాళ్లను ఎప్పుడైనా, ఎక్కడైనా రక్షించాడా?" జగన్నాథం కళ్లలో నాగుపామువిషం మిలమిల లాడింది. గిర్రున వెనక్కు తిరిగాడు.

"జగన్నాథం..." అంటూ అతనివెనకే పిచ్చిదానిలా పరిగెత్తసాగింది రాధ. జగన్నాథం వెనక్కు తిరిగి చూడాకుండా గబగబా ముందుకు సాగిపోతున్నాడు. అతని శరీరం ప్రతీకారజ్వాలలతో దహించుకు పోతోంది.

వెనకనుంచి హృదయవిదారకమైన ఆర్తనాదం...బలవంతంగా శరీరంనుంచి ఎవరో లాగేస్తున్నప్పుడు ప్రాణం ఆ శరీరాన్ని వదిలిపోతూ పెట్టే గావుకేక...కొండరాయిలా వచ్చి తగిలింది రాధాదేవికి. అరుస్తూ గిర్రున వెనక్కు తిరిగి పరిగెత్తింది.

మానవుడిలో అనాదిగా ఒదిగివున్న పైశాచిక ప్రవృత్తి ప్రత్యక్షంగా, నగ్నంగా నర్తిస్తూ కన్పించింది రాధాదేవికి. రక్తపు మడుగులో పడివున్న భర్త శరీరం మీద విరుచుకొని పడిపోయింది.

## 2

జగన్నాథం జీపు నడుపుతున్నాడు. ఆ స్పీడూ, అతని తీరూ చూసి, శర్మా, మూర్తీ ప్రాణాలు ఉగ్గబట్టి కూర్చున్నారు.

"జగన్నాథం! నీ ఆరోగ్యం బాగున్నట్టులేదు. నేను డ్రయివ్ చెయ్యనా?" బెదురుగానే అడిగాడు మూర్తి.

జగన్నాథం ఆ మాటవిన్నాడో లేదోకాని జీప్ మాత్రం ఒక్కసారి భయంకరమైన జర్క్ ఇచ్చి స్పీడ్ అందుకుంది.

శర్మ భయంగా మూర్తి ముఖంలోకి చూశాడు. ఏదో అనబోతున్న శర్మను సైగతో వారించాడు మూర్తి.

డెబ్బయ్ మైళ్ల స్పీడ్‌తో జీప్ ఘాట్‌రోడ్డు దిగుతోంది. మలుపు వచ్చినప్పుడల్లా, జీప్ గిరగిరా తిరుగుతూ కిందకు లోయల్లోకి పడిపోతున్నట్టూ, ఆఖరు క్షణం దగ్గర పడినట్టూ అనిపించి కళ్ళుమూసుకుంటున్నారు శర్మా, మూర్తీ. వంకర్లుతిరుగుతూ జీప్ కిందగా సర్రున జారిపోతున్న నల్లటి రోడ్డు, వంకర్లుతిరుగుతూ సరసర పుట్టలోకి పాకిపోతున్న నల్లత్రాచులా వుంది.

లేడివెంట పరిగెత్తిన జగన్నాథం అంత ఉద్రేకంగా, ఉన్మాదంతో తిరిగి రావడానికి కారణం ఎంత ఆలోచించినా ఆ ఇద్దర్లో ఎవరికీ బోధ పడలేదు.

"పిచ్చిగాని ఎక్కలేదు కదా?" అన్నట్టు మూర్తి కణత దగ్గర వేలు రివర్స్‌లో తిప్పుతూ సైగ చేశాడు.

శర్మ శరీరం బిగుసుకుపోయింది. ముఖానికి పట్టిన స్వేద బిందువుల్ని కర్చీపుతో తుడుచుకున్నాడు.

జీప్ జగన్నాథం ఇంటిముందు ఆగింది. ఇంటిముందు జనం గుమిగూడివున్నారు. జగన్నాథం ఆత్రంగా జీప్‌దూకి జనాన్ని తోసుకుంటూ గబగబా లోపలకు పోసాగాడు. మూర్తీ, శర్మా అతన్ని అనుసరించారు. ఎవర్నీ ఏమీఅడగడం లేదు. ఏ దుర్వార్త చెబుతారోనని భయంగా వుంది. జగన్నాథాన్ని చూసి జనం తప్పుకుంటూ గుసగుసలుగా మాట్లాడుకుంటున్నారు.

జగన్నాథానికి వరండాలోనే ఫామిలీ డాక్టర్ ఎదురైనాడు. డాక్టర్ను చూసి, జగన్నాథం అతనిముఖంలో భయంగా చూస్తూ నిలబడిపోయాడు. డాక్టరు ఏదో చెప్పబోయి చెప్పలేక 'ధైర్యంగా వుండు!' అన్నట్టు భుజంతట్టి గబగబా వెళ్ళిపోయాడు. డాక్టరు వెళుతున్న వైపు ఓక్షణం చూసి జగన్నాథం ఒక్క ఉదుటున లోపల హాల్లో ప్రవేశించాడు. జగన్నాథాన్ని చూసి అక్కడ చేరిన స్త్రీలు పక్కకు తప్పుకున్నారు.

చాపమీద భార్య లక్ష్మి శవం కన్పించింది జగన్నాథానికి. ఐదేళ్ల రవి తల్లి శవం మీదపడి 'లేవమని' ఏడుస్తున్నాడు. జగన్నాథం శరీరం పట్టు తప్పుతోంది. కళ్ళు తిరిగి తూలిపోతున్న జగన్నాథాన్ని మూర్తి, శర్మా పట్టుకున్నారు.

"పాపం! చాలా అన్యోన్యంగా వుండేవారు."

"రాత్రి గుండెలో నొప్పిగా వుంది అన్నదట నౌకరు అప్పన్నతో. ఇంతలోనే ఇంత ముంచుకు వస్తుందని ఎవరనుకున్నారు?"

"భర్త రాత్రంతా ఇంట్లో లేడటగా?"

"ఆయకి వేట పిచ్చి. నెలకు సగంరోజులు అడవుల్లోనే తిరుగుతుంటాడు."

"అయినా ఆ ఇల్లాలు పల్లెత్తుమాట అనేదికాదు."

చుట్టూ స్త్రీల కంఠాలు వినిపిస్తున్నాయి. కాని జగన్నాథం వినేస్థితిలో లేడు.

"నన్ను క్షమించు లక్ష్మి" అని ఒక్కమాట మాత్రం అనగలిగాడు. దిగాలుపడి ఆమె తల దగ్గిర, ముఖంలోకి చూస్తూకూర్చుండిపోయాడు. అతని కళ్లముందు రాధాదేవి కన్పించింది. శపిస్తూ, తిడుతూ కన్పిస్తోంది.

తను పాపం చేశాడు. తన పాపానికి తగిన ప్రాయశ్చిత్తమే జరిగింది. ఆమె భర్తను తను చంపాడు. భగవంతుడు తన భార్యను తీసుకెళ్ళాడు. కళ్ల వెంట నీరు కారిపోతున్నది. పసివాణ్ణి దగ్గరకు తీసుకొని వెక్కి వెక్కి ఏడవసాగాడు.

"ఊరుకో జగన్నాథం!" అంటూ భుజంమీద చెయ్యి వేశాడు మూర్తి.

### 3

జగన్నాథం కళ్ళు పీక్కుపోయి సంస్కారంలేని జుట్టుతో మూర్తీభవించిన విషాదంలా వున్నాడు. అమ్మ కావాలని ఏడుస్తున్న రవిని ఎత్తుకొని వేంకటేశ్వరస్వామి ఫోటో ముందు కెళ్ళి నిలబడ్డాడు.

"స్వామీ! నేను చేసిన పాపానికి ఈ పసివాణ్ణి శిక్షిస్తున్నావా? ఏపాపం ఎరగని పిల్లవాడికి తల్లిని దూరంచేశావు. నేను దుర్మార్గుణ్ణి. పాపిని. క్రూరుణ్ణి. కాని నాకంటే నువ్వే ఎక్కువ దుర్మార్గుడివి. మంచివాళ్లను శిక్షిస్తావు. అమాయకుల్ని ఏడిపిస్తావు.''

మూర్తి వచ్చి జగన్నాథం భుజంమీద చెయ్యి వేసేంత వరకూ ఈలోకంలో లేడు.

"ఏమిటి జగన్నాథం!? ఆరూపం ఏమిటి? మరీ నువ్వు ఇంతగా కుంగిపోతే ఎట్లా? ఆ పసివాడు ఏం కావాలి? అన్నీ తెలిసి నువ్వే ఇంతగా దిగ జారిపోతే...''

"అన్నీ తెలిసిన వాళ్లకు బాధపడటం తెలియదా మూర్తీ? వాళ్ళకు మనసూ... ఆ మనసులో మమత వుండదా? లేదు... లేదు... నాకు మనసేమిటి? మమతలేమిటి? నేను దుర్మార్గుణ్ణి. రాక్షసుణ్ణి. నాలో మానవత్వం లేదు." ఆవేశంగా అన్నాడు జగన్నాథం

"ఇందులో నువ్వుచేసిన దుర్మార్గం ఏమిటో నాకు అర్థం కావడంలేదు. రోజూ అదే ధోరణి. చావు బ్రతుకులు మన చేతుల్లో వున్నాయా? పిల్లవాడి ముఖం చూసైనా నువ్వు ధైర్యంగా వుండాలి." ఓదార్పుగా అన్నాడు మూర్తి.

"నా బాధ నీకు అర్థం కాదు. నేను పాపం చేశాను. పశ్చాత్తాపం నన్ను దహించివేస్తోంది ప్రతి నిముషం నా మనస్సును ఏదో మొండికత్తి కోస్తూవుంది. నేను చేసిన పాపానికి ఫలితం ఈ పసివాడు అనుభవిస్తున్నాడు. భగవంతుడికి దయలేదు."

"నువ్వు పాపం చెయ్యడం ఏమిటి? పిచ్చిమాటలు మాట్లాడకు." మందలించాడు మూర్తి.

"నిజం మూర్తి నేను చాలా పెద్దపాపమే చేశాను. నిండుప్రాణం తీశాను. నువ్వు పోలీసు ఆఫీసరుగా ఎన్నో రకాల అపరాధుల్నీ హంతకుల్నీ చూసి వుంటావు. కాని నా లాంటి హంతకుణ్ణి, హత్య చేసికూడా ఎవరి అనుమానానికీ గురికాకుండా, పెద్దమనిషిలా చెలామణి అయ్యే నాలాంటి హంతకుణ్ణి చూసి వుండవు."

మూర్తి ఉలిక్కిపడ్డాడు. "నువ్వు హత్య చేశావా? ఎప్పుడు? ఎవర్ని?" జగన్నాథం కళ్ళలోకి తీవ్రంగాచూస్తూ ప్రశ్నించాడు మూర్తి.

"అవును నేను హంతకుణ్ణే. కాని నువ్వు నన్ను అరెస్టు చెయ్యలేవు. నీ 'లా' నన్ను శిక్షించలేదు. ఇలాంటి హత్యలు కూడా వుంటాయని నువ్వు కల్లో కూడా ఊహించి వుండవు. చెబుతాను విను. స్నేహితుడిగానే కాక పోలీసు ఆఫీసరుగా చెబుతున్నాను. నీకు చేతనైతే నన్ను అరెస్టుచేసి శిక్ష విధించేలా చూడు, ఈ రంపపుకోత తప్పుతుంది." అన్నాడు జగన్నాథం!

మూర్తి మౌనంగా పైపు పీలుస్తున్నాడు. ఆలోచిస్తున్నాడు. జగన్నాథం హంతకుడా? అంతా విన్నాక తనేం చెయ్యాలి? స్నేహితుణ్ణే తను అరెస్టు చెయ్యగలడా? చెయ్యకపోతే తన డ్యూటీ? ధర్మం?

"అప్పన్నా! బాబును తీసుకెళ్లు!" జగన్నాథం రవిని అప్పన్నతో ఆడుకోమని పంపించాడు.

మూర్తి జగన్నాథం ముఖంలోకి చెప్పమన్నట్టు చూశాడు.

జగన్నాథం దూరంగా కనిపించనిదాన్ని దేన్నో చూడడానికి ప్రయత్నిస్తూ చెప్పడం ప్రారంభించాడు.

"మా నాన్నగారు ఫారెస్టు కాంట్రాక్టరనీ, నేను ఇంజనీరింగ్ పాసయాననీ నీకు తెలుసు. మా నాన్నగారికి నేను ఒకరికింద పనిచెయ్యడం ఇష్టంలేదు, కాంట్రాక్టులు చూసుకోమన్నారు. ఒకరోజు వర్క్ సూపర్వైజ్‌చేసి జీప్‌లో ఇంటికి వస్తున్నాను. ఆ వర్క్ హైదరాబాద్‌కు దాదాపు అరవై మైళ్ళదూరంలో జరుగుతోంది. దారిలో ఎవరిదో. కారు ఆగివుంది. ఒక నడికారు వ్యక్తి చెయ్యి చూపించాడు జీప్ ఆపాను.

"బాబూ! కారుఆగిపోయింది. ఊరు ఇంకా ఇరవై మైళ్ళుంది చీకటి పడుతోంది. ఆడపిల్లతో ఈ రాత్రంతా ఈ పొలాల మధ్య వుండటం అంత మంచిదికాదు. రోజులుకూడా బాగా లేవు. కాస్త సహాయం చెయ్యాలి," అన్నాడు.

నేను కార్లో కూర్చునివున్న యువతికేసి కళ్లుతిప్పాను. వెంటనే కళ్ళు మరల్చుకోలేకపోయాను. వేషం సాదాగా వుంది. మహారాణిలా హుందాగా అందంగావుంది. నేను అలా చూస్తుంటే ఆ అమ్మాయి కార్లో ఇబ్బందిగా కదిలి ముఖం తిప్పుకుంది. అప్పటికి కాని నేను ఎంత అనాగరికంగా ప్రవర్తించానో తెలుసుకోలేకపోయాను. నా జవాబుకోసం ఆత్రంగా చూస్తున్న ఆతనితో అన్నాను: "అలాగేనండీ!" జీప్‌కు కారు కట్టాడు డ్రైవర్. వాళ్ళిద్దరూ జీప్‌లో ముందు సీట్లోనే కూర్చున్నారు. మాటల్లోతెలిసింది ... అతను ఒక

మోతుబరి రైతు. మా నాన్నగారితో బి. ఏ. వరకూ కలిసీ చదివారు. తర్వాత ఆయన పొలాలు చూసుకుంటూ తమ ఊళ్లోనే వుండిపోయారు. మళ్లీ ఇలా మా కుటుంబంతో పరి చయం కలిగినందుకు ఆయన చాలా సంతోషించారు. ఆయన పేరు రఘురామయ్యగారు.

వారి ఇంటిముందు జీప్ ఆపి, కారుకు కట్టినతాడు ఊడదీసిన తర్వాత జీప్ ఎక్కుతుంటే ఆయన నన్ను లోప లకు రమ్మనమని ఆహ్వానించారు. నేను ఆ అమ్మాయి... పేరు రాధ...చూశాను. రాధ కళ్ళతోనే నన్ను ఆహ్వానిం చింది ముసి ముసిగా నవ్వుకుంటూ.

పొద్దుపోయిందనీ, నాన్నగారుగాబరా పడుతుంటారనీ, మళ్ళీ త్వరలో వచ్చి కలుసుకుంటానని చెప్పాను. ఆ మాటలు రఘురామయ్యగారితో అన్నానేగాని ఉద్దేశించింది రాధనే. జీప్ స్టార్ట్ చేస్తూ ఆమె ముఖంలోనికి చూశాను. ట్యూబ్ లైటు వెలుతుర్లో ఆమె ముఖం స్పష్టంగా కనిపిస్తోంది. "తప్పక వస్తారు గదూ?" ఆమె అడగలేదు. కాని ఆమె కళ్ళలో అదే భావం నాకు కన్పించింది. ఉత్సాహంగా జీప్ స్టార్ట్‌చేస్తూ చెయ్యి ఊపాను. ఆమె కూడా జవాబుగా 'టా టా' చెప్పింది చెయ్యెత్తి.

ఈ విధంగా అయిన పరిచయం మా రెండు కుటుంబాల మధ్య గాఢానుబంధంగా మారింది. రఘురామయ్యగారు అప్పుడప్పుడు మా ఇంటికి వచ్చి నాన్నగారితో గంటలకొదీ గడిపేవారు. నాన్నగారూ, నేనూ కూడా వర్క్ పూర్తిచేసు కొని వస్తూ, దారిలోవున్న వారింటికి వెళ్ళేవాళ్ళం క్రమంగా రాధకూ నాకూ మధ్య అనుబంధం పెరిగింది. అది గమనించిన నాన్నగారు ఆమెను కోడలుగా తెచ్చుకోవడానికి అంగీకరించారు. నిశ్చితార్థానికి ముహూర్తం పెట్టుకున్నారు.

అంతవరకూ చెప్పిన జగన్నాథం దీర్ఘంగా నిట్టూర్చాడు. ఆలోచిస్తూ కూర్చున్నాడు.

''ఆఁ. ఆ తర్వాత?" కుతూహలంగా అడిగాడు మూర్తి.

"కొత్తబట్టలూ, నగలూ తీసుకొని అమ్మా, నాన్నా, నేనూ వాళ్ల ఊరు వెళ్ళాం. ఇల్లు సున్నాలు కొట్టి అలంకరించ బడింది. కొంతమంది దగ్గరిబంధువులు కూడా వచ్చారు. పార్టీ జరుగుతున్న సమయంలో పిల్ల మేనమామ వచ్చి అందరి ముందూ మేము దావా ఓడిపోయామని చెప్పాడు. రాధ తండ్రి షాక్ తిన్నట్టు అయిపోయాడు. నాన్నను అడి గితే అవుననీ, హైకోర్టులో అపీలు చేస్తున్నామనీ, తప్పక మేమే గెలుస్తామనీ చెప్పారు. కాని రఘురామయ్యగారు రెచ్చి పోయి ఆ విషయం ముందే చెప్పకుండా దాచినందుకు నాన్న గారిని తూలనాడారు. నాన్నగారికీ కోపం వచ్చింది. ఇద్దరు ఘర్షణపడ్డారు. రాధా, నేనూ బిక్కమొహాలు వేసుకొనీ కూర్చున్నాం. ఇదంతా కొందరి పెద్దలకు సదారగా తోచింది. దావా గెల్చిన తర్వాతే నిశ్చితార్థం పెట్టుకుందాం అంటూ బట్టలూ, నగలూ, రాధ తండ్రి నాన్నగారిముందు పెట్టేశాడు. నాన్నగారికి తలకొట్టేసినట్టయింది. గబగబా వచ్చి కార్లో కూర్చున్నారు.అమ్మ కూడా వచ్చి కూర్చొంది. రఘురామయ్య గారు పాలేరు చేత నగలూ, బట్టలూ కార్లో పెట్టించాడు. నాకు చాలా అవమానంగా తోచింది. వెంటనే వెళ్ళి కార్లో కూర్చున్నాను. వెళుతూ వెళుతూ రాధ ముఖంలోకి చూశాను. తల దించుకొని కూర్చున్న ఆమె ముఖంలో ఎలాంటి భావం నాకు కన్పించలేదు." అంతవరకూ చెప్పి సిగరెట్ ముట్టిం చాడు జగన్నాథం.

"ఆ తర్వాత?" అన్నాడు మూర్తి,

జగన్నాథం అదోలా నవ్వాడు."కథచాలా ఇంటరెస్టింగ్‌గా వుందిగదూ?" అన్నాడు. మూర్తి గతుక్కుమన్నాడు.

రెండోరోజు నేను రాధావాళ్ళ ఇంటికి వెళ్ళాను. నాన్న గారికి తెలిస్తే ఊరుకోరని నాకు తెలుసు. అయినావెళ్ళాను. జీప్ ఆగగానే రాధ బయటికి వచ్చింది, ఎక్కడికైనా వెళ్దాం రమ్మన్నాను. తనతో మాట్లాడాలన్నాను, కాని రాధ అందుకు అంగీకరించలేదు. ఇక్కడే మాట్లాడుకుందామని నన్ను డ్రాయింగ్‌రూంలోకి తీసుకెళ్ళి కూర్చోపెట్టింది. ఎదురుగా తలవంచుకొని కూర్చొంది. రాధ దిగులుగా వుంది.

"రాధా! నువ్వులేకుండా నేను బతకలేను. ''చాలా పాత డైలాగే చెప్పాను.

రాధ జవాబివ్వలేదు. ఆమెకళ్ళలో నీరు తిరిగింది.

"మేము ఈ దావా తప్పక గెలుస్తాం!" అన్నాను.

కాని ఆమె సమాధానం చెప్పలేదు. "ఒకవేళ గెలవక పోయినా నేను పెళ్ళాన్ని పోషించలేనంత అసమర్థుణ్ణి కాను." అన్నాను.

రాధ రెండు చేతులతో ముఖం కప్పుకొని ఏడ్చింది. నేను దగ్గిరగా వెళ్ళి ఆమె చేతుల్ని తొలగిస్తూ "నాతో వచ్చేయ్! రిజిష్టర్‌మారేజ్ చేసుకుందాం!" అన్నాను.

ఆమె బెదురుగా నా చేతులు విడిపించుకున్నది.

"నాకు సమాధానం కావాలి. నువ్వు నన్ను ప్రేమిస్తు న్నావా? నా అర్జనా?'' ఖచ్చితంగా అడిగాను.

రాధ అసహాయంగా చూసింది. "నీ మనస్సు నాకు తెలుసు. వచ్చేయ్ నాతో రాధా!'' అన్నాను.

రాధ నేను ఎంతగా బతిమాలినా ఒప్పుకోలేదు. అలా వచ్చేస్తే వంశగౌరవం దెబ్బతింటుందని ఆమె భయం. అలాంటి విషయాలు ఆమెకు ఊహించడానికే భయం అని

అర్థం చేసుకున్నాను. చివరకు మా కేసువిషయం తెలిసేంత వరకూ మరెవర్నీ చేసుకోననీ, ఒకవేళ కేసుపోయినా నన్ను తప్ప మరొకర్ని చేసుకోననీ, అంతవరకూఆగమని ప్రాధేయ పడింది. కొంతకాలం పోయాక తండ్రిని ఎలాగయినా వప్పించ గలనని ఆమె నమ్మకం. చివరకు నిరాశతోలేచివస్తున్న నాతో కేసు గెలిచేంతవరకు తనను చూట్టానికికూడా ప్రయత్నించవద్దని చెప్పింది. తండ్రి అంటే ఆమెకు చాలా భయం అని అర్థం చేసుకున్నాను. అలాగే మాటఇచ్చి వచ్చేస్తుంటే కన్నీళ్ళతో సాగనంపింది. రాధమీద నాకు కోపం, విసుగూ కలిగాయి ఆ క్షణంలో.

మా నాన్నగారు కూడా రాధపేరు ఎత్తితే ఇంతెత్తున ఎగిరి పడేవారు.

ఆరోజు... నేను ఏనాటికీ మర్చిపోలేని రోజు... నా జీవితాన్నే తారుమారు చేసిన రోజు...మేము దావా గెలిచిన రోజు. వార్త వినగానే నాన్నగారితో చెప్పకుండా, కారు తీసుకొని రాధావాళ్ళ ఊరు వెళ్ళాను. దారిలో ఎన్నెన్నో ఊహించుకున్నాను. మధుర స్వప్నాలలో తేలిపోయాను. రాధా... నేనూ... ప్రపంచంలో మేమిద్దరమే ఉన్నట్టు వూహించుకుంటూ వెళ్ళాను. ఊళ్ళో ప్రవేశిస్తూ వుండగానే మంగళవాద్యాలు వినిపించాయి. శుభసూచకం అనుకున్నాను. రాధావాళ్ళ ఇల్లు దగ్గిర అవుతుంటే వాద్యాలు కూడా దగ్గిరౌతున్నట్లనిపించింది. రాధ ఇంటిముందు తాటాకుపందిరి కన్పించింది. ఓ క్షణం గుండె ఆగిపోయినట్టనిపించింది. మళ్ళీ నాకు నేనే అలా ఎన్నటికీ జరగదని ధైర్యం ఇచ్చుకుంటూ కారుదిగి పందిట్లోకి నడిచాను. పెళ్ళిమండపంలో ఎదురుగా రాధ పెళ్ళికూతురై కూర్చుని వుంది. కాలు ముందుకు పడలేదు. చేతికి అందిన పందిరిగుంజపట్టుకొని నిలదొక్కుకున్నాను. పందిరికి చేరబడి నిల్చున్నాను. చూస్తూ నిల్చున్నాను. నాకేమయిందో తెలియడంలేదు. సమస్తం కళ్ళముందు దోపిడీ అయిపోతుంటే అసహాయంగా చూస్తూ నిలబడ్డాను. మంగళసూత్రధారణజరగబోతూంది అక్షింతలు పందిట్లో వున్నవాళ్ళ చేతుల్లో దీవించమని పెడుతున్నారు. అంతా చూస్తున్నాను. తెలుస్తూనేవుంది. చిన్నగాయం తగిలితే బాధతో విలవిలలాడిపోతాం. కాని లోతుగా గాయం తగిలినప్పుడు బాధ తెలియదు. నా చేతిలోకూడా ఎవరో అక్షింతలు పెట్టారు. యాంత్రికంగాఅందుకున్నాను. మేళాలు ఒక్కసారి తారస్థాయిలో చెవులు చిల్లులుపడేలా మ్రోగాయి. పెళ్ళికొడుకు మాంగల్యం తీసుకొని నిల్చున్నాడు. రాధ తలెత్తి నాకేసి చూసింది. అసహాయంగా చూసింది "ఓడిపోయాను క్షమించు." అన్నట్లు ఉన్నాయి ఆ చూపులు. బహుశా అది నా భ్రమే కావచ్చు. బహుశా ఆమె నన్ను ఆ పందిట్లో చూసివుండకపోవచ్చు. కాని నాకు అప్పుడు అలా అనిపించింది. పెళ్ళికొడుకు మాంగల్యం కట్టాడు. నా వస్తువును అతనిదానిగా చేసుకున్నట్టుఅనిపించింది. గుప్పెట్లో అక్షింతలు తడిసిపోతున్నాయి. అందరూ అక్షింతలు పెళ్ళి మండపం మీదకు విసిరారు. నేనూ విసరబోయి, వెనక్కి రోడ్డుమీదకు కసిగా విసిరాను. గబగబా కారుదగ్గరకు నడిచి వచ్చేశాను.

నాకు ఏడుపురాలేదు. బాధ తెలియలేదు. కాని గుండెల్లో ఏదో బుసలు కొట్టింది. కసి పడగవిప్పింది. ద్వేషం కొండీ ఎత్తింది. పడగవిప్పిన పాము దేన్నయినా కాటువెయ్యాలి. విషం నిండుగావున్న తేలు కొండీతో ఏది అందుబాట్లో వుంటే దాన్నే కొడుతుంది. లేకపోతే దానికి శాంతి వుండదు. అశాంతిగా, పిచ్చిగా తిరుగుతుంది. నా పరిస్థితి అలాగేవుంది. నా శరీరంలోని అణువణువూ ప్రతీకారాగ్నితో జ్వలిస్తోంది.

ఆనాటినుండి నేను పూర్తిగా మారిపోయాను. నా గుండెల్లో తడి ఆరిపోయింది. కళ్ళలో ఆర్ద్రత ఎండిపోయింది. నాలోని సున్నితభావాలు మొద్దుబారిపోయాయి ఆనాటినుంచి హింస నా రెండో ప్రకృతిగా ఏర్పడింది. జంతువుల్ని వేటాడటం ప్రారంభించాను.

జంతువుల్ని చంపడంలో ఏదో ఆనందం కలిగేది. నెలకు సగంరోజులు అడవుల్లోనే వేటాడుతూ గడిపేవాణ్ణి. అయినా నాలో రగుల్కొన్న జ్వాల చల్లారలేదు. రోజురోజుకు విజృంభించసాగింది. నాన్నమాట కాదనలేక వివాహం చేసుకున్నాను. అయినా వేటమానలేదు. వేటలలోనే నీతో నాకు పరిచయం అయింది.

ఆరోజు...అదే, మనం చివరిసారిగా వేటకువెళ్ళినరోజు. నాలో కోరలు చాచిన ప్రతీకారజ్వాల చల్లారింది.

దెబ్బతిన్న ప్రేమ ద్వేషంగా మారింది. ద్వేషం ప్రతీకారాన్ని కోరింది.

ప్రతీకారవాంఛ జ్వాలలా రగిలి రగిలి ప్రతి నిముషం నన్ను దహిస్తూ దారుణబాధకు గురిచేసింది. ఆనాడు నాకు ప్రతీకారం తీర్చుకొనే అవకాశం దొరికింది. జ్వాలచల్లారింది. మళ్ళీ మామూలు మనిషిని అయాను. చేసినదానికి పశ్చాత్తాపం కలిగింది. నేను పాపం చేశానని బాధపడ్డాను. ఇంటికి చేరేటప్పటికే నా పాపానికి ప్రతిఫలం నాకోసం వేచివుంది. ఈ పసివాణ్ణి తల్లిలేనివాణ్ణిగా చేసి నేను చేసిన పాపాన్ని ప్రతి నిముషం గుర్తుచేస్తున్నాడు భగవంతుడు." జగన్నాథం కంఠం బొంగురుపోయింది.

"ఆరోజు అడవిలో జరిగిందేమిటో చెప్పలేదు. అసలా విషయం చెప్పకుండానే పాపం చేశానంటే నాకేం అర్థం కావడంలేదు." అన్నాడు మూర్తి దీర్ఘంగా ఆలోచిస్తూ.

జగన్నాథం ఆరోజు జరిగిన సంఘటన వినిపించాడు.

"ఇప్పుడు చెప్పు. నేను హంతకుణ్ణి కాదా? నాలాంటి హంతకులను నువ్వు దండించగలవా?" ఉద్రేకంగా అడిగాడు జగన్నాథం.

మూర్తి తన స్నేహితుడు హత్య చెయ్యలేదని తెలుసుకొని రిలీఫ్‌గా నిట్టూర్చాడు. లేచివెళ్ళి జగన్నాథం భుజంమీద చెయ్యి వేశాడు.

"నువ్వు మళ్ళీ నన్ను వేటకు రమ్మని పిలుస్తున్నావు. అలాగయినా ఈ దుఃఖాన్ని మర్చిపోతానని నీ ఉద్దేశ్యం." కొంచెం ఆగి,మళ్ళీ అన్నాడు జగన్నాథం "ఇకచాలు. ఇంత వరకు చేసిన జీవహింస చాలు. నో ఫర్దర్ కిల్లింగ్ నో హంటింగ్.

"జరిగిందేదో జరిగిపోయింది. రవికోసమయినా మళ్ళీ నువ్వు మామూలు మనిషివి కావాలి." అన్నాడు మూర్తి.

"అవును నేను మనిషిని అవుతాను. ఎందుకో తెలుసా? నా రవిని మానవత్వానికి ప్రతిరూపంగా, మంచి మనిషిగా, మనసున్న మనిషిగా తీర్చిదిద్దటానికి నేను మనిషిని అవుతాను." ఉద్రేకంగా అన్నాడు జగన్నాథం.

## 4

ఇంట్లో అడుగుపెట్టిన జగన్నాథం, రవి నౌకరు అప్పన్నతో ఆడుకోవడం చూస్తూ నిల్చున్నాడు. ఐదేళ్ల రవి టాయ్‌గన్ తీసుకొని హంటింగ్ ఆట ఆడుతున్నాడు. అప్పన్న పులిచర్మం కప్పుకొని, జంతువులా కాళ్లమీదా చేతులమీదా పాకుతూ పక్కగదిలోకి పరిగెత్తాడు. రవి అప్పన్నను తరుముతూ వెళ్ళాడు. అప్పన్న మధ్య మధ్య వెనక్కు తిరిగి రవి పైపైకి దూకుతున్నట్టు నటిస్తున్నాడు. రవి వీరుడిలా ఎదుర్కొంటున్నాడు.అలా ఆడుతూ ఆడుతూ ఇద్దరూ జగనాధ్నం హంటింగ్‌కుసంబంధించిన సామానుగల గదిలో ప్రవేశించారు. గదినిండా పులితోళ్ళూ, జింకతోళ్ళూ వున్నాయి. స్టఫ్డ్ జంతువులు వున్నాయి. గోడకు తుపాకి తగిలించి వుంది. ఒక టేబుల్‌మీద రకరకాల కత్తులు వున్నాయి! ఆ గదిలోకి రాగానే రవికి ఓ ఆలోచన తట్టింది. టేబుల్‌మీద వున్న చిన్నబాకు తీసుకొని పైకి వస్తున్న పులి మీదకు విసిరాడు. అప్పన్న కెవ్వున అరిచాడు. జగన్నాథం పరిగెత్తుకొచ్చాడు. అప్పన్న పులిచర్మం దూరంగా విసిరికొట్టి రక్తం కారుతున్న భుజం పట్టుకొని కూర్చుండిపోయాడు.

జగన్నాథాన్ని చూసి రవి ఉత్సాహంగా తను పులిని ఎలా ఎదుర్కొన్నదీ విజయగర్వంతో చెప్పసాగాడు.

జగన్నాథం అప్పన్న గాయం కడిగి కట్టు కట్టాడు. తర్వాత ఆ గదికి తాళం వేసి, ఎవరూ తన అనుమతి లేకుండా తాళం తియ్యకూడదని ఆదేశించాడు. రవిని దగ్గరకు పిలిచి కూర్చో పెట్టుకున్నాడు.

"అప్పన్నను ఎందుకు పొడిచావు బాబూ?" అన్నాడు జగన్నాథం కొడుకుతల నిమురుతూ.

'అప్పన్న కాదునాన్నా! పులి. పులిని చంపేశాను. ఒక్క దెబ్బకే చంపేశాను. అచ్చం నీలాగే... కదూ?" అన్నాడు అమాయకంగా చేతులు తిప్పుతూ రవి.

జగన్నాథం గుండె కలుక్కుమంది. కళ్ళలో నీరు తిరిగింది. రవికి ఏం సమాధానం ఇవ్వాలో తోచలేదు. దీర్ఘంగా నిట్టూర్చాడు.

''వీల్లేదు. రవి నాలా కాకూడదు. రవిని క్రూరత్వానికీ, హింసకూ దూరంగా పెంచుతాను, మనసుగల మనిషిని చేస్తాను. అహింసామూర్తిని చేస్తాను.' తనలోతనే మళ్ళీ మళ్ళీ అవే మాటలు అనుకున్నాడు జగన్నాథం.

## 5

జగన్నాథం భగవద్గీత చదువుకుంటున్నాడు. రవి పరిగెత్తుకొచ్చి తండ్రి మెడచుట్టూ చేతులువేసి, వీపుమీద వాలి, మెడమీదగా తలవంచి ''నాన్నా! నాన్నా!"అన్నాడు.

జగన్నాథం పుస్తకం మూసి పక్కన పెట్టాడు. రెండు చేతులూ వెనక్కు పోనిచ్చి రవిని ముందుకు లాక్కుని ఒళ్లో కూర్చో పెట్టుకున్నాడు.

"ఏరా బాబూ! ఎక్కడ కెళ్ళావ్ ఇంతసేపూ?" తల నిమురుతూ అడిగాడు జగన్నాథం.

"తోటలోకి వెళ్ళాను నాన్నా! మరేమో! నేను చెప్పను... నువ్వే చెప్పు! ఈ డబ్బాలో ఏముందో చెప్పు చూద్దాం!" అన్నాడు రవి మూతవున్న సిగరెట్ టిన్ చూపిస్తూ

జగన్నాథం టిన్ను అందుకోబోయాడు.

"ఊహూ! చూడకుండా చెప్పాలి." అన్నాడు రవి.

"మరేమో... అందులో... మరేమో... ఏమో నాకు తెలియదు నువ్వేచెప్పు.'' అన్నాడు జగన్నాథం ఓటమిని అంగీకరిస్తూ చిన్నపిల్లవాడిలా అమాయకంగా ముఖంపెట్టి.

"నాన్న ఓడిపోయాడు'' అంటూ చప్పట్లు కొట్టాడు రవి.

"ఓడిపోయానన్నానుగా? మరి అందులో ఏముందో చూపించు."

"అయితే కళ్ళు మూసుకో. అమ్మదొంగా. వేళ్ల సందు నుంచి చూస్తున్నావ్. ఆఁ అట్టా! ఇక తెరువ్!"

జగన్నాథం కళ్లు తెరిచి డబ్బాలోకి చూశాడు. ముఖం వెలా వెలా పోయింది. ఆడబ్బాలో ఓ పిచ్చుకపిల్ల కొన ఊపిరితో కొట్టుకుంటూ వుంది.

"దీన్ని మరేమో నాన్నా ఎక్కడ పట్టుకున్నానంటే..."

"బాబూ! తప్పు. ఇలాంటి పనులు చెయ్యకూడదు," మధ్యలోనే అందుకొని మందలింపుగాఅన్నాడు జగన్నాథం..

"ఎందుకు తప్పు?"

"దాన్ని అమ్మనుంచి వేరుచేస్తే అది చచ్చిపోదూ? అది చచ్చిపోతే పాపం దాని అమ్మ కూడా ఏడ్చి ఏడ్చి చచ్చిపోతుంది.

"అమ్మ చచ్చిపోయినట్టా?" బిక్క ముఖం వేసి అడిగాడు రవి.

"అవును బాబూ! చూడు అది ఎలా కొట్టుకుంటుందో? నిన్ను ఇరుకుడబ్బాలో పెట్టి మూతవేస్తే ఏంచేస్తావు?"

"ఏడుస్తాను. అది ఏడవటం లేదుగా?"

"దానికి ఏడవటానికి నోరులేదు. అది ఏడవలేదు. కాని నొప్పి కలుగుతుంది. చూడు ఎలా తన్నుకుంటుందో! అప్పన్నా! ఈ పిచ్చుక పిల్లను తీసుకెళ్ళి తోటలో వదిలేయ్!" జగన్నాథం అప్పన్నను కేక పెట్టాడు.

అప్పన్న వచ్చి పిచ్చుకపిల్లను తీసుకెళ్ళాడు.

జగన్నాథం రవిని చెయ్యిపట్టుకొని హాల్లోకి తీసుకెళ్ళి బుద్ధుని ఫొటోముందు నిలబెట్టాడు.

"బాబూ! చూడు. ఆ ఫోటోలోవున్నది ఎవరో చెప్ప గలవా?"

"ఓ! బిచ్చగాడు!"

"కాదు. రాజకుమారుడు!"

"మరి చేతిలో బిచ్చపు గిన్నె వుందిగా?"

"అవును! అది బిక్షంకోసం పట్టుకొన్న పాత్రే. అతని రాజ్యాన్ని వదిలేసి సన్యాసం పుచ్చుకున్నాడు. అతని కథ చెబుతాను వింటావా?"

రవి ఉత్సాహంగా తల తిప్పాడు కథ పేరు వింటూనే, జగన్నాథం రవిని కూర్చోబెట్టి బుద్ధునికథ వినిపించాడు. కథ ముగించి రవి ముఖంలోకి చూశాడు తండ్రి, ఏడేళ్ళు నిండాలేని రవి కథ శ్రద్ధగా విన్నాడు. కళ్ళనిండుగా నీరు కమ్మివుంది. అది చూసి జగన్నాథం సంతృప్తి పడ్డాడు.

"ఇంకెప్పుడూ పిట్టల్ని పట్టుకోను. తూనీగల్ని చంపను. చీమల్ని చంపను. నేనుకూడా బుద్ధుణ్ణి అయిపోతాను." అన్నాడు రవి కళ్ళనుంచి నీరు కారుతుంటే తుడుచుకుంటూ.

"బాబూ!" అంటూ పట్టలేని ఆనందంతో రవిని కౌగి లించుకున్నాడు జగన్నాథం.

## 6

రవికి ఎనిమిదో ఏడు వచ్చింది. జగన్నాథం ఆ రోజు రవికి గాంధీజీవితం కథగా వినిపిస్తున్నాడు. రవి శ్రద్ధగా వింటున్నాడు.

మూర్తి కూతుర్ని వెంటబెట్టుకొని వచ్చాడు. రజని రవి కంటే ఒక సంవత్సరం చిన్నది.

రజని రవి చెయ్యి పట్టుకొని "రా! ఆడుకుందాం!" అన్నది. తండ్రి అనుమతికోసం అతని ముఖంలోకి చూశాడు. జగన్నాథం వెళ్ళమన్నట్టు తల ఊపాడు.

చెస్‌బోర్డు టేబుల్‌మీద పరిచి మూర్తి ఎదురుగా కూర్చుని కాయన్స్ పేరుస్తున్నాడు జగన్నాథం.

"జగన్నాథం: పిల్లల్ని డిసిప్లిన్ పేరుతో మరీ కట్టడి చెయ్యకూడదు. ఇప్పటినుంచే అహింస పేరుతో పెద్ద పెద్ద లెక్చర్లు ఇవ్వడం పిల్లలపట్ల అన్యాయం చెయ్యడమే అవుతుంది. వాళ్లకు స్వేచ్ఛ ఇవ్వాలి. మా రజని చూడు. ఎట్లా నిర్భయంగా వుంటుందో?" అన్నాడు మూర్తి రాజు ముందున్న సిపాయిని ముందుకు జరుపుతూ.

"మొక్కగా వంగనిది మానై వంగుతుందని నేను నమ్మను. పిల్లల మనసులు మైనపు ముద్దలా వుంటాయి. మనం కోరినవిధంగా మలచటానికి అనువైన వయస్సు ఇదే. నేను ఆశించే ఆదర్శ శిఖరాలను మా రవి అధిరోహిస్తాడనే నమ్మకం నాకుంది." అన్నాడు జగన్నాథం గుర్రం ఎత్తు వేస్తూ.

రవి పరిగెత్తుకుంటూ వచ్చాడు. "నాన్నా! చూడు! రజని తూనీగల్ని పట్టుకొని వాటి రెక్కల్ని విరిచేస్తుంది. పాపం అవి చచ్చిపోవూ?" అన్నాడు జాలి ఉట్టిపడే గొంతుతో.

జగన్నాథం మూర్తి ముఖంలోకి గర్వంగా చూశాడు. మూర్తి చిరునవ్వు నవ్వాడు.

"చూడు నాన్నా! తూనీగల్ని పట్టుకుంటే రవి కొడతానని బెదిరిస్తున్నాడు!" రవి వెనక వచ్చిన రజని అన్నది ఏడుపు గొంతుతో.

"పొండి! వెళ్ళి ఆడుకోండి! పోట్లాడుకోవద్దు!" అన్నాడు మూర్తి తలెత్తకుండానే ఎత్తుగురించి ఆలోచిస్తూ.

పిల్లలిద్దరూ మళ్ళీ పరిగెత్తుకెళ్ళారు.

"అమ్మా నాన్నా ఆట ఆడుకుందామా?" అడిగింది రజని.

"వద్దు. అది పిచ్చి ఆట. రాజకుమారుడూ-రాజకుమార్తె ఆట ఆడుకుందాం!" అన్నాడు రవి.




మా ఇతర ఔషధములు :

| | | |
|---|---|---|
| గర్భరక్షక | : | గర్భపోషణకు, సుఖప్రసవమునకు |
| మాదీఫల రసాయనం | : | వేవిళ్ళకు, మలబద్ధమునకు |
| సౌభాగ్య శొంఠి | : | ప్రసవానంతరం బలమునకు, క్షీరవృద్ధికి |


"అది ఎట్లా ఆడాలి?"

"నువ్వు కష్టంలో వుంటావు. అప్పుడు నేను వచ్చి రక్షిస్తాను నిన్ను పులి మింగబోతుందనుకో నువ్వు ఏడుస్తావు. నేను అప్పుడు గుర్రం ఎక్కి నీ దగ్గరకు వస్తాను. పులిని చంపి నిన్ను రక్షిస్తాను." రాజకుమారుడి పోజులో నిల్చొని అన్నాడు రవి.

"వట్టొట్టి గొప్పలు, నీ కవన్నీ చేతకాకేం?" అంది రజని ఎగతాళిగా.

రవికి కోపం వచ్చింది. రోషం వచ్చింది. ముఖం ఎర్రబడింది తన సాహసాన్ని ప్రదర్శించాలనే పట్టుదల కలిగింది. రజని చెయ్యి పట్టుకొని గార్డెన్ వెనగ్గా ఉన్న పూరిపాక దగ్గరకు తీసుకెళ్ళి లోపలకు నెట్టి బయటినుంచి తలుపు వేశాడు. ఇంట్లోకి పరుగెత్తుకెళ్ళి నిప్పుపెట్టె తెచ్చాడు రజని ఏడుపు విని తోటలోకి వచ్చిన అప్పన్నకు రవి నిప్పుపుల్లగీచి పాకకు అంటించడం కన్పించింది. అప్పన్న కేకలు పెడుతూ పాకవైపు పరిగెత్తాడు ఆ కేకలు విని జగన్నాథం, మూర్తీ కూడా బయటకు వచ్చారు. అప్పటికే పాక మీద మంటలు లేచాయ్. అప్పన్న తలుపు తెరిచి రజనిని బయటకు ఎత్తుకొచ్చాడు. జగన్నాథం, మూర్తీ విషయం అర్థంచేసుకున్నారు. జగన్నాథం పిచ్చికోపంతో ఊగిపోయాడు. రవిని ఈ చెంపా ఆ చెంపా వాయించాడు. మూర్తి జగన్నాథాన్ని తోసేసి రవిని ఎత్తుకుని ఓదార్చసాగాడు. రవి మూర్తి మెడ చుట్టూ చేతులువేసి వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు

"ఊరుకో రవీ! నువ్వు చాలా ధైర్యశాలివి నువ్వు గొప్పవాడివి అవుతావు. రాజకుమారుడంతటి గొప్పవాడివి." అంటూ ఓదారుస్తున్న మూర్తిని జగన్నాథం విస్మయంగా చూశాడు.

మూర్తి ఎంత మంచివాడు, తన కూతురికి ఎంత గండం తప్పింది? ఎంత తేలిగ్గా తీసుకున్నాడు! ఆలోచిస్తున్నాడు జగన్నాథం.

రవిని దించుతూ రజనితో "వెళ్ళండి! వెళ్ళి ఆడుకోండి! పోట్లాడుకోవద్దు!" అన్నాడు మూర్తి. పిల్లలిద్దరూ వెళ్ళిపోయారు. ఈసారి తోటలోకి కాదు. ఇంట్లోకి వెళ్ళారు. జగన్నాథం ఏవో అనబోయి, స్నేహితుడి చేతిని తన చేతిలోకి తీసుకొని నొక్కి వదిలేశాడు.

ఇద్దరూ వెళ్ళి మళ్ళీ చెస్ ముందు కూర్చున్నారు.

## 7

గండిపేట కాలేజీ యువతీ యువకులతో కలకలంగా వుంది. ఆ పిక్‌నిక్ పార్టీలో రజని ప్రత్యేక ఆకర్షణగా

వుంది. ముఖ్యంగా ప్రకాశ్ రజనిని ఒక్క నిముషం విడవకుండా చుట్టుకొని తిరుగుతున్నాడు. పాటలతో, డ్యాన్సులతో, కిలకిల నవ్వులతో, కోలాహలాలతో హడావిడిగా వుంది వాతావరణం. చూసేవాళ్ళకు సాక్షాత్తు యవ్వనం ఉరుకులు పరుగులు తీస్తోన్నట్లు వున్నది.

రవి మాత్రం దూరంగా ఓ చెట్టుకింద కూర్చుని పుస్తకం చదువుకుంటున్నాడు. రజని వచ్చి రవిని ట్విస్టు డ్యాన్సుకు ఆహ్వానించింది? రవి అంగీకరించలేదు. రజని రవి చెయ్యిపట్టుకొని లేవదీయటానికి ప్రయత్నించసాగింది.

"ఏమిటి రవీ! మరీ ముసలాడిలా ప్రవర్తిస్తున్నావ్? అసలు నువ్వు ఇక్కడికి ఎందుకు వచ్చావో అర్థంకావడం లేదు." అన్నది రజని.

"నీ పోరు పడలేక." అన్నాడు రవి పుస్తకంమీదనుంచి కళ్ళు ఎత్తకుండానే.

"మరయితే ఈ డ్యాన్సు కూడా నాకోసమే చెయ్యి."

"నన్ను విసిగించకు. అలాంటివి నాకు ఇష్టం వుండవు" అన్నాడు రవి విసుగ్గా.

"నువ్వు రాకపోతే నేనూ వెళ్ళను." రవి వీపుకు వీపు ఆనించి కూర్చుని మొండిగా అన్నది రజని.

రవి సిగ్గుగా లేచి నిల్చున్నాడు. "వస్తావా మరి?" రజని ఉత్సాహంగా అడిగింది.

"రాను నన్ను విసిగిస్తే ఇక్కడనుంచి వెళ్ళిపోతాను." అన్నాడు రవి.

"రజని డార్లింగ్! నువ్విక్కడున్నావా? నేను నీకోసం ఎక్కడెక్కడో వెతికాను, రవి కోసం..." రజని కోపంగా చూసింది. ప్రకాశ్ మాటలు మధ్యలోనే ఆగిపోయాయి.

రవి మళ్ళీ కూర్చుని పుస్తకం తెరిచాడు.

"వస్తావా రావా?"! విసుగ్గా అడిగాడు ప్రకాశ్ రజనిని ఉద్దేశించి.

రజని ప్రకాశ్ వెనకే వెళుతుంటే రవి పుస్తకం మీద నుంచి కళ్ళెత్తి ఓ క్షణం చూసి మళ్ళీ పుస్తకం చదవడంలో లీనమైపోయాడు.

౮

"నన్ను ప్రేమిస్తావా లేదా? ఇప్పుడే చెప్పు!"

"ప్రేమించకపోతే?"

"ఇప్పుడే ఈ సరస్సులో పడి చస్తాను," అన్నాడు హిప్పీరావు హేమతో.

హిప్పీరావు అసలు పేరు అప్పారావు. 'అప్పారావు' చాలా మొరటుగా వుంది గనక తన పేరు హిప్పీరావుగా మార్చుకున్నాడు అప్పారావు. హిప్పీరావును దూరంనుంచి


మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేచనముతో
చికిత్సను పొందండి
- శస్త్రచికిత్స
అవసరముండదు!

సహించలేని బాధ ఉందా? తీవ్రంగా దురద వుందా? మంటతో నెత్తురు పడుతుందా? అమోఘమైన చికిత్స, ఎంత మాత్రము కాలయాపన చేయవద్దు! ఉపేక్షిస్తే తీవ్రమైన పరిస్థితులకు దారి తీసి-శస్త్రచికిత్స తప్పనిసరి ఔతుంది. సకాలంలో హెడెన్‌సాతో ఉపశమనాన్ని పొందండి. ఇది నమ్మకమైన బర్మను మూలశంక విరేచనము. 108 దేశాలలో వైద్యులందరూ శిఫారసు చేస్తున్నారు. హెడెన్‌సా శీఘ్రంగా గుణాన్నిచ్చి బాధను దురదను శమింపజేస్తుంది-విరేచనము ఎంతమాత్రము కష్టమనిపించదు. హెడెన్‌సాలో ఉండే అమోఘమైన మందులు సామర్థ్యంగా గుణాన్ని కలిగించి రక్త శంకలను ముకుళింపజేసి ఆరోగ్యకరమైన టిస్యూ రంధ్రాల ప్రవృద్ధికి సహకరిస్తుంది. గమనించండి మూలశంకలకు సకాలంలో హెడెన్‌సా చికిత్స చేసుకుంటే మున్ముందు శస్త్రచికిత్స అవసరముండదు!

హెడెన్‌సాలో మత్తును కల్గించే మందులు ఏమియు లేవు.

చూస్తే ఆడదో, మగవాడో చెప్పడం కష్టమే. మెడలవరకు పెరిగిన జుట్టూ, పెరిగీ పెరగనట్టుండే గడ్డం, వంటికి అతుక్కున్నట్టుండే దుస్తులూ, మెళ్లో గొలుసు, కాస్త నడుం తిప్పుతూ నడక...స్థూలంగా హిప్పీరావు రూపం ఇది. బాగా ఏపుగా పెరిగిన ఆడపిల్లలా వుంటాడు ఆ గడ్డం లేకపోయినట్లయితే. హేమ పొట్టిగా గుమ్మటంలా మూడు సున్నాలు చుట్టినట్టు ఉంటుంది.

"నేను చెప్పేది ముందు విని..."

"వింటాను. ముందు చెప్పు. నిన్నే ప్రేమిస్తున్నానని చెప్పు. ఆ ఒక్క మాట ముందు చెప్పి తర్వాత ఎన్నయినా చెప్పు వింటాను," అన్నాడు హిప్పీరావు.

"అదికాదు."

"ఎందుకుకాదు. తప్పక అవుతుంది. మన పెళ్ళి ఎలా కాదో చూస్తాగా? కాని ఆ ఒక్క మాట మాత్రం అను."

"అడుగో మా నాన్న!" లేచి పరిగెత్తుకెళ్ళి చెట్ల చాటున దాక్కున్నది.

"నమస్కారాలండీ మామగారూ!" హిప్పీరావు ఎదురుగా వెళ్ళి పరంధామయ్యకు నమస్కరించాడు.

"ఎవడ్రావాడు? మామగారూ?" అంటూ చేతిలోని వంకీ కర్రను గాల్లోకి లేపాడు.

హిప్పీరావు కాలికి బుద్ధిచెప్పాడు. "అంట్లవెధవ! ఆడంగి సన్నాసి! అల్లుడంట! అల్లుడు!" పరంధామయ్య గొణుక్కుంటూ వెళ్ళిపోయాడు.

హిప్పీరావు తిరిగి వచ్చి రాతిమీద కూర్చుని హేమకోసం ఎదురు చూస్తున్నాడు. వెనక నుంచి వచ్చిన హేమ కళ్ళు మూసింది.

"అమ్మదొంగా!" అంటూ హేమను ముందుకు లాక్కుని ముద్దు పెట్టుకున్నాడు. ఇద్దరూ పకపక నవ్వారు.

## 9

రవి బట్టలు సర్దుకుంటున్నాడు. జగన్నాథం అవీ ఇవీ అందిస్తూ ట్రైనింగ్ పీరియడ్‌లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చెబుతున్నాడు. తండ్రిమాటలు నవ్వుతూ వింటున్నాడు రవి. అతని ప్రాణాలన్నీ తనమీదే వుంటాయి. చిన్నపిల్లవాడికి చెప్పినట్టు వేళకు భోజనం చెయ్యమనీ, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోమనీ పదేపదే చెబుతున్నాడు.

"కంగ్రాచ్యులేషన్స్ రవీ!" మూర్తి చెయ్యిచాపి రవిని అభినందించాడు. రజనికూడా శుభాకాంక్షలు అందజేసింది

"ఇప్పుడా రావడం?" అన్నాడు జగన్నాథం నిష్ఠూరంగా.

"ఊళ్ళోలేనీ వారం రోజులున్నుంచి. నీతో చెప్పి వెళ్ళే సమయంకూడా లేకపోయింది. రాగానే తెలిసింది. రవికి ఐ. పి. యస్. సెలక్షన్ వచ్చిందని. రజని చెప్పింది." అన్నాడు జగన్నాథం.

రజని అటెన్‌షన్‌లో నిల్చుని రవికి శాల్యూట్ చేసి "సర్!" అని మళ్ళీ అటెన్‌షన్‌లో నిల్చుంది. రవినవ్వుతూ దగ్గిరకువచ్చి రజని చెవి మెలి పెట్టాడు. "బాబోయ్! వదులు!" అంటూ చెవి విడిపించుకున్నది.

జగన్నాథం, మూర్తీ పకపక నవ్వారు.

"ఎంతకాలం ట్రైనింగ్?" అడిగాడు జగన్నాథం.

"ఆరు నెలలు!"

"ఆ తర్వాత... లెఫ్ట్... రైట్... లెఫ్ట్... రైట్... 144...304...పుట్ హిం ఇన్‌సైడ్...కిక్ హిం అవుట్... సో ఆన్...అంతేగా'' అని కిలకిల నవ్వింది రజని.

రవి బట్టలు పెట్టెలో సర్దుకుంటూ ముసిముసిగా నవ్వుకున్నాడు. రజనికూడా సామాను సర్దడంలో సహాయం చెయ్య సాగింది. అలా సర్దుతున్న రజని నెత్తిమీద ఒక మొట్టికాయ వేశాడు రవి. "బాబోయ్! చూడు నాన్నా! రవీ! కొడుతున్నాడూ." చిన్నపిల్లలా ఏడుపు నటిస్తూ కేక పెట్టింది.

మూర్తి గలగల నవ్వాడు.

"ఏమోయ్ మూర్తీ నీ కొడుకుని...అహింసామూర్తీ... ఇంకా ఏదేదో చెయ్యడానికి ఇన్ని సంవత్సరాలూ ప్రయత్నించావుగదా? మరి చివరకు ఈ పోలీసు ఉద్యోగానికి పంపిస్తున్నావేం?" అన్నాడు మూర్తి జగన్నాథంతో.

"తగిన డిపార్టుమెంటుకే పంపిస్తున్నాను. ఆ డిపార్టుమెంటులోనే ఇలాంటి వాళ్లవసరం చాలా ఎక్కువగావుంది ప్రస్తుతం!" అన్నాడు జగన్నాథం గర్వంగా.

"పోలీసు డిపార్టుమెంటూ—ఆదర్శాలూ—!" ఆశ్చర్యంగా అన్నాడు మూర్తి

"అవును, రవిని నేను నా ఆదర్శాలకు ప్రతిరూపంగా తీర్చి దిద్దాను. అతనికి తగిన శాఖ అదే. దండించడం మాత్రమే పోలీసువాళ్ల కర్తవ్యం కాదు. అపరాధుల్నీ, దుర్మార్గుల్నీ సంస్కరించి మనుషుల్లా మార్చడం కూడా వారి ధర్మం. దొంగల్ని పెద్ద మనుష్యులుగా మార్చడం వారి కర్తవ్యం. దేశాన్నీ, సంఘాన్నీ విశృంఖలతనంచి కాపాడటం వారి ధ్యేయం కావాలి. జైళ్ళు బందిఖానాలుగాక, సంస్కార గృహాలుగా మారాలి. అందుకే నేను కావాలనే రవిని ఐ. పి. యస్. పరీక్షకు పంపాను" గర్వంగా అన్నాడు జగన్నాథం.

"చాలా పెద్ద భ్రమలోనేవున్నావ్. నేను ఈశాఖలో 25 సంవత్సరాలు ఉద్యోగంచేసి రిటైర్ అయ్యాను. ఆ శాఖ సంగతి నాకు బాగా తెలుసు. ఇరవై సంవత్సరాలనుంచీ, నీ కొడుకును ఏదేదో చెయ్యాలని నువ్వు చేసిన ప్రయత్నం అంతా వృథాఅయినట్లే. ఆరునెలల్లో...కాదు ఆ ఖాకీదుస్తులు ధరించిన ఆరురోజుల్లో నీ కొడుకు మారిపోకపోతే నన్ను అడుగు. ఈ ఉద్యోగం అటువంటిది. ట్రైనింగు నుంచి తిరిగి రాగానే చూస్తావుగా? ముఖంలో గర్వం...కళ్లలో అధికారం...కంఠంలో కర్కశత్వం...నడకలో బిగింపు... మాటలో మొటుతనం...ఇవన్నీ రవిలో నీకు కన్పిస్తాయి." అన్నాడు మూర్తి.

"నువ్వూ చూస్తావు...వాడి ముఖంలో సౌజన్యం... కళ్లలో కరుణ...కంఠంలో ఆర్ద్రత...మాటలో అణుకువా... ప్రవర్తనలో బాధ్యత...ఇవి అన్నీ రవిలో చూస్తావు." అన్నాడు రవికేసి సగర్వంగా చూస్తూ.

మూర్తి చిరునవ్వు నవ్వాడు.

రవీ, రజనీ వాళ్లమాటలు వింటూ, తమలో తామునవ్వుకుంటూ సామాను సర్దుతున్నారు.

## 10

రైలుగట్టిగా కూతవేసి కదలింది. రవి కిటికీ నుండి తల బైటికి పెట్టి చెయ్యి ఊపాడు. మూర్తీ, రజనీ చేతులు ఊపారు. జగన్నాథం కదులుతున్న రైలుతోపాటు నడుస్తూ, "బాబూ! ఆరోగ్యం జాగ్రత్త" అన్నాడు ఆర్ద్రంగా.

తండ్రి కన్పించినంతవరకూ బయటికి చూసి, రైలు వేగం అందుకోగానే రవి కిటికీలోంచి తల లోపలకు తీసుకొని కూర్చోబోతూ, చేతిలో సూట్ కేసుతో నిల్చున్న యువతిని చూశాడు. ఆమె అంత సేపూ తననే గమనిస్తున్నదని తెలుసుకున్న రవి, ఆమె కళ్ళలోకి లోతుగా, కొంటెగా చూశాడు. ఆమె కళ్ళు మరల్చుకుంది. సూట్ కేస్‌కింద పెట్టి, రవికూర్చున్న బర్త్‌మీద రెండో చివర కూర్చుంది.

రవి బ్లిడ్జి చేతిలోకి తీసుకుని చదవసాగాడు. కాని మనస్సు అందులో లగ్నం కావడంలేదు. మధ్య మధ్య పేపరు మీద నుంచి కళ్లెత్తి ఆ యువతిని చూడ సాగాడు. ఎందుకో రవికి ఆమె ముఖం మీదనుంచి కళ్ళు మరల్చాలని అనిపించడం లేదు. మళ్ళీ మళ్ళీ చూడాలని వుంది. అలా చూడడం సభ్యతకాదని మనస్సు హెచ్చరిస్తోంది.

"ఆ పేపరు కొంచెం ఇస్తారా?" కంఠం వీణలా పలికింది. రవి ఉలిక్కిపడి, అంతలోకే సర్దుకొని మౌనంగా పేపరు అందించాడు.

"ఏమండీ నా కంఠం అంత కఠోరంగా వుందా?" అడిగింది ముసిముసిగా నవ్వుతూ.

"ఆఁ! అబ్బే లేదే! ఏం?" అన్నాడు తెల్లమొహం వేసి రవి

"మరి! అలా ఉలిక్కిపడ్డారేం?" కొంటెతనం తొంగి చూసింది ఆమె కళ్లలో.

"ఓ అదా! అదీ! అదే, అందమైన ఆడపిల్ల అనుకోకుండా పలకరిస్తేనూ..." అంటూ కొంటెగా చూశాడు రవి. చురకత్తుల్లా తళ తళలాడుతూ కోసుకుపోయే ఆ చూపుల్ని ఎంతోసేపు ఎదుర్కోలేక కళ్ళు మరల్చుకుంది ఇందిర.

"అంటే, అందంగాలేని ఆడపిల్లలు పలకరిస్తే ఉలిక్కిపడరన్నమాట!" అన్నది ఇందిర మరోవైపుకి చూస్తూనే.

"ఏమండోయ్! లాయర్‌లా ప్రశ్నలు వేస్తున్నారు!" అన్నాడు రవి కొంచెం చనువు తీసుకుంటూ.

"లాయర్‌లా ఏమిటి నేను లాయర్నే!"

"అలా చెప్పండి. అందరిచేతా అబద్ధాలు పలికించే ఉద్యోగం అన్నమాట!"టీజింగ్‌గా అన్నాడు రవి.

"అవును! చెయ్యని హత్యానేరం మీ నెత్తిన పడిందనుకోండి. ఎన్ని అబద్ధాలాడేనా మిమ్మల్ని రక్షిస్తాను. మిమ్మల్ని నిరపరాధిగా నిరూపిస్తాను." ఆ కంఠంలోగర్వం, ముఖంలో గాంభీర్యం ఉట్టిపడుతూ వుంది.

"ఒకవేళ నిజంగా నేను హత్య చేస్తాననుకోండి."

"హత్యా? మీరా? అబ్బే మీకు చేతకాదు. ఆడపిల్ల పలకరిస్తే గాల్లోకి మూడడుగులు ఎగిరి, మళ్ళీ అదే పోజులో కిందపడే మీరు హత్య ఏం చెయ్యగలరండీ?" అంటూ కొంటెగా కిలకిల నవ్వింది.

ఈసారి రవికి నిజంగా ఉక్రోషం వచ్చింది. ముఖం ఎర్రబడింది.

"ఎందుకు చెయ్యలేను. బ్రతికించడం కష్టంకాని,చంపటం చాలా తేలిక. మాటవరసకు హత్య చేశాననుకోండి. అప్పుడు కేసు తీసుకోమని అడగటానికి మీదగ్గిరకే వస్తాను. మరి మీరు తీసుకుంటారా?"

"ఎందుకు తీసుకోను! కేసులు చెయ్యడం నా వృత్తి. మీకేసు కూడా తీసుకుంటాను. మీ తరపున వాదిస్తాను."

"అంటే కేసు గెలిపించాలి కనక మీరు కొన్ని అబద్ధాలు ఆడి, నాచేత మరికొన్ని అబద్ధాలు ఆడిస్తారన్నమాట."

''అయ్యో మీకు 'లా' గురించి ఏమీతెలియదు. తెలియని విషయాల గురించి మాట్లాడకుండా వుండటం తెలివైన పని. ఆ! అడగనేలేదు. మీ పేరు?"

"నాపేరు రవి. పుట్టింది గుంటూర్లో. వుంటున్నది హైదరాబాద్‌లో. మాతృభాష తెలుగు. మా నాన్న పేరు జగన్నాథం. అమ్మ చిన్నప్పుడే పోయింది. అన్నీ నిజమే చెబుతున్నాను. దేవునిముందు ప్రమాణంచేసి చెబుతున్నాను." బోనులో నిల్చున్న ము ద్దా యి లా నిల్చొని గబగబా చెప్పేశాడు రవి.

"బలేవారండీ! చాలా చమత్కారంగా మాట్లాడతారు." అంటూ ఇందిర గలగల నవ్వింది.

"సెలయేరు ప్రవహిస్తున్నట్లుంది మీరు నవ్వుతుంటే. మా లాయరుగారి పేరు తెలుసుకోవచ్చునా?'' అన్నాడు రవి ఆమె కళ్ళలోకి గుచ్చిగుచ్చి చూస్తూ.

ఆ చూపుల చురుకుదనాన్ని తట్టుకోలేక ఇందిర కళ్ళు వాలిపోయాయి. బుగ్గల్లోకి రక్తం చిమ్మి ఎర్రబడ్డాయి.

''ఇందిర" అంది తలవంచుకొని సిగ్గుపడుతూ.

"అదీ అలా సిగ్గుపడాలి. ఆడవాళ్ళకు సిగ్గే అందం. అందమైన ఆడవాళ్ళు సిగ్గుపడితే ఋష్యశృంగుడు కూడా అమాంతం..." అంతవరకు అని ఇందిర ముఖంలోకి చిలిపిగా చూశాడు.

ఇందిరకు కోపం వచ్చింది. దొంగ దొరికినప్పుడు ఆ దొంగకు కలిగే కోపంలాంటి కోపమే కలిగింది ఇందిరకు. రవిమీద కాదు. తనమీద తనకే.

తను మగవాళ్ళతో మాట్లాడేప్పుడు చాలా నిర్వికారంగా మాట్లాడేది. ఎలాంటి జంకూ వుండేది కాదు. ప్రతి మగవాడి దగ్గిరా మెలికలు తిరిగిపోయే ఆడపిల్లల్ని చూస్తే తనకు తన్నాలనిపిస్తుంది. సిగ్గులో అంత ఆకర్షణ వుందికాబోలు. అందుకే మగవాళ్ళను ఆకర్షించటానికి చీటికీమాటికీ కొందరు ఆడవాళ్ళు సిగ్గుపడుతూవుంటారు. సిగ్గు మానసిక దౌర్బల్యానికి బాహ్యరూపం అని ఎవరో అంటే తను కాదని వాదించింది. కాని ఇప్పుడు అది నిజమేనేమోననిపిస్తుంది. లేకపోతే ఎవరిముందూ సిగ్గుపడని తనకు ఈ యువకుణ్ణి చూస్తుంటే ఎందుకు సిగ్గు కలుగుతోంది? అంటే తన మనస్సు అతని వైపుకు మొగ్గుతున్న దన్నమాట! 'ప్రేమ ప్రథమచూపులో' అని ఎవరన్నా అంటే తను ఎగతాళి చేసేది.

"లాయర్‌గారు ఏదో కేసుగురించి ఆలోచిస్తున్నట్టున్నారు. స్వంతంగా ఏదైనా కేసులో ఇరుక్కోబోవటం లేదుకదా?" చిరునవ్వుతో అన్నాడు.

'అసాధ్యుడిలా వున్నాడు. ఆవలించకుండానే పేగులు లెక్కపెట్టే రకం.' అనుకుంది ఇందిర.

"మీరేం చేసున్నారు?" సంభాషణను మరోమలుపు తిప్పించే ఉద్దేశంతో అడిగింది.

"మీరు వంటరిగా ప్రయాణం చేస్తున్నారనుకోండి!''

"అనుకోండి ఏమిటి? చేస్తున్నానుగా?''

"అప్పుడు మీ పర్సు పోతుంది. అందులో బంగారు గొలుసుకూడా వుంటుంది."

ఇందిర తన పర్సుకోసం వెతుక్కుంది. కన్పించలేదు. "బాబోయ్? నిజంగానే నా పర్సు కన్పించడంలేదు. అందులో నగలు కూడా వున్నాయ్! అంటే మీరు గజదొంగ అన్నమాట?" అన్నది ఇందిర టీజింగ్‌గా.

"మరోసారి మీరు ఒంటరిగా వుండటం చూసి గూండాలు పట్టుకుంటాను. మీ శీలం హరించడానికి ప్రయత్నిస్తారు. అప్పుడు నేనువచ్చి రక్షిస్తాను."

"చచ్చాం! తెలుగు సినిమాల్లో హీరోవేషాలు వేస్తున్నారా ఏమిటి కొంపదీసి?"

''మీమీద ఒక యువకుడికి ఇష్టం వుంటుంది. మీరు ఛీ పొమ్మంటారు. వాడు మిమ్మల్ని చంపుతానని బెదిరిస్తూ తిరుగుతాడు. మీరు భయపడిపోయి నా దగ్గరకు వచ్చి కంప్లైంట్ ఇస్తారు."

"అంటే! మీరు పోలీసుఆఫీసరు అన్నమాట."

"అన్నమాటేమిటి? ఉన్నమాటే!"

ఇద్దరూ పకపక నవ్వారు.

రవి, ఇందిర, జోక్స్ కట్‌చేసుకుంటూ కబుర్లలో పడిపోయారు.

రైలు గట్టిగా కూతవేసి స్టేషన్‌లో ఆగింది.

"ఇక్కడ ఎంతసేపు ఆగుతుందో?" అడిగింది ఇందిర.

"అర్ధగంట ఆగుతుంది. ఏం? ఏమయినా కావాలా?''

"కాఫీ కావాలి. ఇలస్ట్రేటెడ్ వీక్లీ కూడా కావాలి. మీకు అభ్యంతరం లేకపోతే..." అంటూ సందేహించింది ఇందిర.

"ఎంతమాట! అందమైన ఆడపిల్లలకు సేవచేసే అదృష్టం ఎంతమందికి లభిస్తుంది." నవ్వుతూ అన్నాడు రవి ఇందిర చేతిలోని ఫ్లాస్కు అందుకుంటూ.

రెస్టారెంట్‌కేసి ప్లాట్‌ఫారంమీద నడుస్తున్న రవిని కన్నార్పకుండా చూస్తూ కూర్చుంది ఇందిర.

అతని రూపమేకాదు, అతని నడకకూడా ఠీవిగా అందంగా వుంది అనుకొంది ఇందిర.

కాఫీకీ, పత్రికకూ పర్సుతెరిచి డబ్బులు ఇవ్వబోయింది.

"ఉంచండి! తొందరేం? వడ్డీతోసహా వసూలుచేసుకుంటాను," అన్నాడు అదోలా ముఖంలోకి చూస్తూ.

వద్దనుకుంటూనే సిగ్గు పడింది ఇందిర.

రాత్రి పది గంటలయింది. ఇందిరకు నిద్రవస్తోంది.

"నాకు పైబెర్త్ ఇచ్చారు. మీరు పైకి వెళ్తే నేను క్రింది బెర్త్ మీద పడుకుంటాను." అన్నది ఇందిర.

"పాపం! ఎంత లాయర్ అయినా ఆడవారే కదా? ఏం చేస్తాను! పైకే వెళ్తాను.'' అన్నాడు ఏడిపిస్తూ రవి.

ఇందిరకు రోషం వచ్చింది. చస్తేతను క్రింది బెర్త్ మీద పడుకోనన్నది. పైకి ఎక్కబోయి కొంచెం జారింది. వెంటనే రవి చెయ్యి అందించాడు. చెయ్యి పట్టుకొని రవి కళ్ళలోకి చూసింది. కళ్ళు కలిసాయి. మనసులు మాటలకు అందని భావాలను వ్యక్తం చేశాయి. ఏవేవో ఊహల్లో తేలిపోతూ ఇద్దరూ కలత నిద్రే పోయారు.

ఉదయం ఏడుగంటలకు ఇందిర దిగవలసిన స్టేషన్ వచ్చింది. రవి సామాన్లు అందించడానికి సిద్ధంగావున్నాడు. ఇద్దరి మనసులూ దిగులుగా వున్నాయి. ఏం మాట్లాడాలో ఎవరికీ తోచడం లేదు.

"మీకు బొత్తిగా మర్యాద తెలియదు." అన్నది ఇందిర విసుగ్గా.

రవి తెల్లబోయిచూశాడు.

"కనీసం మీ అడ్రసు అయినా ఇచ్చారా?" అన్నది చిరు కోపంతో.

"ఓ అదా? ఎప్పుడో ఇచ్చానుగా?" అన్నాడు రవి.

"ఇచ్చారా? ఎప్పుడిచ్చారు?ఎక్కడిచ్చారు? ఏమిచ్చారు?"

"అప్పుడే. కలుసుకున్నా మరుక్షణంలోనే, ఇక్కడే ఈ రైలు పెట్టెలోనే, ఉన్న ఒక్క మనస్సునూ ఇచ్చేశాను. ఇంకా ఇవ్వడానికి ఏం మిగిలింది?"

ఇందిర కళ్ళు ఒక్కసారిగా వెలిగాయి. ఆ వెలుగు రవి హృదయాన్ని చల్లగా తాకింది.

"నేను నాగపూర్‌లో ప్రైవేట్ ఫరమ్‌లో పనిచేస్తున్నాను. ఇది నా అడ్రసు." అంటూ విజిటింగు కార్డు అందించింది ఇందిర.

రవి తన అడ్రసు రాసి ఇచ్చాడు.

ఇందిర ప్లాట్‌ఫారమ్ మీద సామాను పక్కగా నిల్చుని వుంది. ఆమె పక్కగా రవి నిల్చుని వున్నాడు. ఇద్దరికీ ఎన్నెన్నో చెప్పాలనివుంది. మౌనమే మధ్యవర్తిత్వం చేస్తూ ఒకరి భావాలను ఒకరి అందిస్తూవుంది. రైలు కూతవేసింది. రవి ఇందిర చేతిని తన చేతిలోకి తీసుకుని మృదువుగా నొక్కి వదిలేసి వెళ్ళి కంపార్టుమెంటు ఎక్కి, డోర్ దగ్గర నిలబడ్డాడు.

"ఉత్తరం రాస్తే జవాబిస్తారా?" అడిగాడు రవి.

"నిజంగా రాస్తారా?" అన్నది ఇందిర.

రైలు వాళ్ళగొడవ తనకేమీ పట్టనట్టు వేగంగా ముందుకు జరిగింది.

ఇందిర కన్పించి నంత వరకూ చెయ్యి వూపుతూ రవి డోర్‌దగ్గరే నిలబడ్డాడు.

## 11

"ఓస్, అదేనా నీ సందేహం ఈ రోజుల్లో విధవా వివాహాలు ఒక ఫ్యాషన్ అయిపోయింది. వీరేశలింగంగారి రోజుల్లో అయితే కష్టాలు పడాల్సి వచ్చేది. వీరేశలింగంగారి కృషి కారణం. ఇప్పాళ విధవా వివాహాలు మామూలు అయిపోయాయి. నిన్ను చేసుకోవడానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. మనంవెంటనే రిజిష్టర్ మారేజ్ చేసేసుకుందాం" అన్నాడు హిప్పీరావు హేమతో.

"నేను విధంతువును కాదు."

"మరి?"

"నాకు భర్తవున్నాడు."

"చచ్చాం పో! మరి చెప్పావు కాదేం?"

"నువ్వు చెప్ప నిస్తేనా? ఏమిటి ఆలోచనలో పడ్డావు?" హేమ సందేహంగా అడిగింది.

"నేను ఎవర్ని? హిప్పీరావును. నాకు అలాంటి సందేహాలు ఏమీ వుండటానికి వీల్లేదు. కాని భర్త బతికుండగా రెండో పెళ్ళికి 'లా' ఒప్పుకోదు.''

"మనకిష్టమయితే మధ్యలో అదెవరు ఒప్పుకోక పోవడానికి?"

హిప్పీరావు పకపక నవ్వాడు.

"'లా' అంటే...''ఏమీతోచక'' అదే 'లా' ఒప్పుకోదు. అంటే రూల్సు ఒప్పుకోవన్నమాట. అతను కేసు పెడితే మనిద్దర్ని జైల్లోకి తోసేస్తారు." అన్నాడు హిప్పీరావు.

హేమ భయంతో బిగుసుకు పోయింది. కొంచెం సేపు ఆలోచించి "ఇప్పుడు మీ ఆయన ఎక్కడ వున్నాడు?" అని అడిగాడు హిప్పీరావు.

"తెలవదు, ఎప్పుడూ తాగొచ్చి చావదన్నేవాడు మా ఇంటి ఎదురుగా వున్న అమ్మాయిని లేవదీసుకు పారిపోయాడు."

"అయితే భయంలేదు. అటువంటివాడు మళ్ళీ నిన్ను వెతుక్కుంటూ తిరిగి రాడులే!" అన్నాడు హిప్పీరావు.

"కాని నాకు ఒక కూతురు వుంది." సంకోచిస్తూ తల వంచుకుని చిన్నగా చెప్పింది.

హిప్పీరావు ఉలిక్కి పడ్డాడు. "ఆఁ ఏమన్నావ్? నీకు కూతురువుందా? మరి ఇంతకాలం చెప్పలేదేం?"

"ముందే చెబితే నువ్వు పారిపోతావేమోనని భయ పడ్డాను."

హిప్పీరావు తల పట్టుకుని కూర్చున్నాడు.

"రావ్! నువ్వులేకుండా నేను బతకలేను. నన్ను మోసం చెయ్యకు." అంటూ కాళ్ళమీదపడింది హేమ.

"ఛ! ఛ! ఇదేమిటి సినిమాల్లోని పతివ్రతలాగ కాళ్ళ మీద పడతావ్? లే! మా అమ్మగదూ!" అంటూ లేవదీసి గుండెలకు హత్తుకున్నాడు.

"నీ గతం గురించి నాకు అక్కర్లేదు. నువ్వు నాకు కావాలి. పద ఎక్కడికైనా పారిపోదాం!" అన్నాడు హిప్పీరావు.

"మరి పాప?"

"పాపనుకూడా తీసుకెళ్దాం."

"ఎక్కడికెళ్దాం. మానాన్నకు చిక్కితే ప్రాణాలతో వదల్డు"

"హైదరాబాద్‌లో మా దూరపు బంధువు ఒకామె వుంది. ఆమె చాలా మంచిది. నేనంటే ఆమెకు చాలా ఇష్టం. అక్కడకు వెళ్దాం. ఆమే మనకు పెళ్ళికూడా చేస్తుంది." అన్నాడు హిప్పీరావు.

హేమ ముఖం ఆనందంతో వెల్లి విరిసింది.

## 12

రజని పుట్టినరోజు పండుగకు ఘనంగా ఏర్పాట్లు చేశాడు మూర్తి. ఇల్లంతా సందడిగా వుంది.

రజని స్నేహితులూ, స్నేహితురాండ్రూ రకరకాల దుస్తుల్లో హడావిడి చేస్తున్నారు. ఆడుతున్నారు, పాడుతున్నారు, జోక్స్ విసురు కుంటున్నారు. గొల్లున ఇంటికప్పు ఎగిరి పోయేలా నవ్వుతున్నారు. ప్రకాశ్ చాలా ట్రిమ్‌గా తయారై వచ్చి రజని పక్కపక్కగా తిరుగుతున్నాడు.

రకరకాలబహుమతులప్యాకెట్లతో టేబులు నిండిపోయింది. స్నేహితులు రజని పాట పాడాలన్నారు. చివరకు ప్రకాశ్ మాట కాదనలేక పాట పాడింది. పాట ముగించగానే కరతాళ ధ్వనులతో ఇల్లు ప్రతిధ్వనించింది.

జగన్నాథాన్ని మూర్తి ఎదురువెళ్ళి ఆహ్వానించాడు—జగన్నాథం ముందుకొచ్చి రజనిని దీవించాడు, రజని జగన్నాథం పాదాలకు నమస్కరించింది. జగన్నాథం ఒక అట్ట పెట్టెను రజని చేతికి అందించాడు.

"మనలో మనకు ఫార్మాలిటీస్ ఏమిటోయ్?" అన్నాడు మూర్తి. జవాబుగా జగన్నాథం చిరునవ్వు నవ్వాడు.

పెట్టె తెరిచిన రజని ఆశ్చర్యపోయింది, అందులోని వజ్రాల నెక్‌లెస్‌ను చూసి. మూర్తి కూడా విస్మయం చెందాడు. స్నేహితు రాళ్లందరూ చేతులు మారుస్తూ నెక్‌లెస్‌ను పరిశీలించి ప్రశ్నిస్తున్నారు.

రజని తండ్రికేసి చూసింది. "పెట్టుకో తల్లీ! ఆ నెక్‌లెస్ పెట్టుకుంటే నిన్ను చూడాలని వుంది.'' అన్నాడు జగన్నాథం.

రజని సందేహించింది. రజని స్నేహితురాలు కమల ఆ నెక్‌లెస్ రజని మెడలో అలంకరించింది. అందరూ చాలా బాగుందని ప్రశంసించారు. ప్రకాశ్ మాత్రం మూతి ముడుచుకుని దూరంగా నిల్చున్నాడు. అది గమనించిన రజని నెక్‌లెస్ తియ్యాలనుకుంది. కాని అంతపని చెయ్యలేకపోయింది. జగన్నాథాన్ని అవమానించినట్టు అవుతుందని భయపడింది.

అతిథులంతా ఒక్కొక్కరే వెళ్ళిపోయారు. ప్రకాశ్ కూడా రజనికి చెప్పకుండా బయటికి నడిచాడు. రజని గబగబా వెళ్ళి గేటులో ప్రకాశ్‌ను కలుసుకుంది.

"ఏమిటి ప్రకాశ్, అలా చెప్పాపెట్టకుండా వెళ్ళిపోతున్నావ్? ఇవ్వాళ నన్ను సినిమాకు తీసుకెళ్ళతానన్నావ్?" ప్రకాశ్‌ను గేటులో ఆపి అడిగింది.

"అంతంత బహుమతులు ఇచ్చే స్నేహితులు వుండగా నాలాంటి వాళ్ళు కనిపిస్తారా అనే సందేహం కలిగింది నాకు."

"జగన్నాథంగారు నాకు తండ్రిలాంటివారు. ఆయన నన్ను చిన్నతనంనుంచీ ఎంతో ఆప్యాయంగా చూసేవారు," అన్నది రజని సంజాయిషీ ఇచ్చుకుంటున్నట్టుగా.

"తండ్రిలాంటి వారా, మామలాంటి వారా?" కోపంగా అన్నాడు ప్రకాశ్.

"బహుశా నిన్ను కోడల్ని చేసుకోవాలని ఆయన అభిప్రాయం అయివుంటుంది. మీ నాన్నగారు కూడా అంగీకరించి వుంటారు. లేకపోతే పరాయివాళ్ళ దగ్గర అంత ఖరీదైన బహుమతిని మీ నాన్నగారు తీసుకుంటారా?" మళ్ళీ ప్రకాశ్ అన్నాడు.

''రవి నాకు అన్నలాంటివాడు. నేనెప్పుడూ అతన్ని మరోదృష్టితో చూడలేదు. ఇద్దరం కలిసి పెరిగాం.

"నువ్వు చూడకపోవచ్చు. రవికి మరోదృష్టి వుండి వుండొచ్చుగా? ఐ. పి. యస్. ఆఫీసరు అల్లుడుగా వస్తుంటే కాదని మీ నాన్న నాకు నిన్ను ఇవ్వడానికి ఇష్టపడతాడని నేను అనుకోను. మన స్నేహానికి ఇక్కడే ఫుల్‌స్టాప్ పెట్టటం మంచిది," అన్నాడు ప్రకాశ్ ఆవేశంగా.

రజని ప్రకాశ్ చెయ్యి పట్టుకుంది. ప్రకాశ్ విదిలించి చెయ్యి లాగేసుకున్నాడు.

"రవి సంగతి నాకుతెలియదు. నేనుమాత్రం నీ దాన్నే.

నాన్నగారు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా మనం వివాహం జరిగి తీరుతుంది.'' ఖంగున మ్రోగింది రజని కంఠం.

ప్రకాశ్ ఆమె ముఖంలోకి ఓ క్షణం చూసి సంతృప్తిగా నవ్వాడు.

"అయితే సినిమాకు వెళ్దాం పద !!" అన్నాడు.

"వుండు ఇప్పుడే వస్తాను." అంటూ లోపలకు వెళ్ళి ఐదు నిముషాల్లో తిరిగివచ్చింది రజని.

జగన్నాథం. మూర్తి, చెస్‌బోర్డుముందు కూర్చున్నారు.

"అదేమిటి జగన్నాథం ? అంత ఖరీదైన నెక్‌లెస్ కొనుక్కొచ్చావేం ?" నొచ్చుకుంటున్నట్టు అడిగాడు మూర్తి.

"కొనలేదు. అది మా అమ్మనగ. నా భార్యకు ఇచ్చింది. ఇప్పుడు దాన్ని నేను రజనికి ఇచ్చాను." అన్నాడు శకటంతో గుర్రాన్ని కొట్టేస్తూ.

''అంటే ? మూర్తి జగన్నాథం ముఖంలోకి కుతూహలంగా చూశాడు.

''అంటే" ఏముంది. ఇప్పుడు ఆ నగ చేరవలసిన వాళ్లకు చేరింది. ఈ రోజుకంటే మంచిరోజు మరొకటి ఏముంటుందని ఇవ్వాళే ఇచ్చాను. రజనిని మా ఇంటి కోడలుగా చేసుకోవాలని నా అభిలాష," అన్నాడు జగన్నాథం చెస్‌బోర్డు మీదనుంచి కళ్ళు ఎత్తకుండానే.

మూర్తి ఒక్కసారిగా కుర్చీలోంచి లేచి జగన్నాథాన్ని కౌగలించుకున్నాడు. ఏదో అనబోయి, మాటలు దొరక్క— "జగన్నాథం" అనిమాత్రమే అనగలిగాడు.

"రజని నా ఇంటి కోడలుగా రావడం నా అదృష్టం. రజని, రవీ ఒకటిగా పెరిగారు. నీకు అభ్యంతరం వుండదనే ఉద్దేశ్యంతోనే, నీ అనుమతి లేకుండానే, నేను ఈ నిర్ణయం తీసుకున్నాను."

"అభ్యంతరమా ? రవిలాంటి అల్లుడు దొరకడం కంటే నాకు కావల్సిందేముంది ? ఇరవైఅయిదు సంవత్సరాల సర్వీసు చేసి, డిప్యూటీ సూపరెంటు నయ్యాను నా అల్లుడు ఐ. పి యస్ తో మళ్ళీ ఒకసారి వెలుగుతాను చూస్తుండు. రిటైర్ అయాక ఒక్క వెధవా నన్ను లక్ష్యపెట్టడం లేదు. మళ్ళీ వాళ్ళందరూ నా ఇంటిచుట్టూ కుక్కల్లా తిరుగుతారు. అప్పుడు చూపిస్తా నా తడాకా !" ఉత్సాహంగా మూర్తి అన్నాడు.

జగన్నాథం చిరునవ్వు నవ్వి ఏనుగును ముందుకు జరిపాడు.

## 13

"మీకోసం ఎవరో వచ్చారమ్మా !"

ఇందిర తలెత్తి బంట్రోతు ముఖంలోకి చూసింది.

"ఎవరో అయ్యా వచ్చారు. విజిటర్స్‌రూంలో కూరున్నారు," అని చెప్పాడు బంట్రోతు.

ఇందిర చూస్తున్న ఫైల్‌మూసి లేచింది. ఎవరు వచ్చి వుంటారా అని ఆలోచిస్తూ వచ్చిన ఇందిరకు రవి కన్పించగానే మనసు మల్లెపందిరి అయింది. గుండెలు దడదడలాడాయి.

"ఏమిటలా ఎవరో వెనకనుంచి తరుముతున్నట్టు వచ్చారు ? నేనే వచ్చాననుకున్నారా ?'' కొంటెగా చూస్తూ అన్నాడు.

"అల్లరివాడు !" మనసులోనే ముద్దుగా అనుకుంది.

"ఎప్పుడు వచ్చారు ?'' ఏదో అనాలిగనక అనేసింది.

"అబ్బే డైలాగు చాలా చప్పగా వుంది. ఇటువంటి సన్నివేశంలో కథల్లోని హీరోయిన్ చెప్పే డైలాగ్స్ చెప్పాలి. మీరు తెలుగు నవల్స్ ఎక్కువగా చదవరనుకుంటాను," అన్నాడు రవి నవ్వుతూ.

ఇందిర చెంపలు ఎరుపెక్కాయి. కళ్ళు వింతశోభతో వెలిగిపోతున్నాయ్. ముఖంలో సంతోషం దాగటం లేదు.

"ఉత్తరం రాస్తానని రాయలేదేం ? నన్ను పూర్తిగా మర్చిపోయివుంటారనుకొంటూ వున్నాను."

"అందుకే పాపం చిక్కిపోయావ్ !"

"నేనేం చిక్కలేదు. నువ్వే చిక్కిపోయావ్," అన్నది ఇందిర వ్యంగ్యం ధ్వనించేలాగ.

"నాట్ బాడ్. చక్కగానే మాట్లాడతారు. లాయరుగారు కదూ ?" అంటూ నవ్వాడు రవి.

ఇందిర అర్ధరోజు సెలవు తీసుకొని బయటికి వచ్చేసింది. రవి వున్న ఆ రెండురోజులూ రెండు నిముషాల్లా గడిచిపోయింది ఇందిరకు. ఎక్కడెక్కడో తిరిగారు. ఎన్నెన్ని కబుర్లో చెప్పుకున్నారు.

ప్లాట్‌ఫారమ్ మీద దిగాలుపడి నిల్చునివున్న ఇందిర చేతిని తన చేతిలోకి తీసుకొన్నాడు రవి.

"మళ్ళీ ఎప్పుడు వస్తావు ?" ఇందిర అడిగింది. కంఠం బరువుగా వుంది

"చెప్పనా ?" అంటూ సైగతోనే మంగళసూత్రం కట్టేప్పుడు అన్నట్టు చూపించాడు.

"ఛీ ! పో! ఎప్పుడూ అల్లరిమాటలే. ఎప్పుడు సీరియస్‌గా వుండాలో, ఎప్పుడు అల్లరిచెయ్యాలో కూడా తెలియదు." అంది ఇందిర. బుంగమూతి పెట్టింది.

"కోపంలో చాలా అందంగా వున్నావు ఇందిరా ! ఎప్పుడూ కోపంగానే వుండకూడదూ ?" అన్నాడు రవి చిలిపిగా చూస్తూ.

"బలేవాడివే!" అంటూ ఇందిర గలగల నవ్వేసింది.

రవి ఒక్కసారిగా వంగి ఏదో వెతకడం ప్రారంభించాడు.

"ఏమిటి వెతుకుతున్నావ్? ఏమైనా కన్పించడం లేదా?" తను చూడా వంగి చూస్తూ అడిగింది ఇందిర.

"అవును! కన్పించడంలేదు. నువ్వు నవ్వినప్పుడు రాలిన చిరుగంటలు ఎక్కడ పడ్డాయోనని వెతుకుతున్నాను." అన్నాడు రవి లేచి నిల్చుని.

ఇందిర చెంపలు చెవులదాకా ఎర్రబడ్డాయి.

రైలు కూతవేసింది. రవి ముఖంలో చిలిపితనం గాంభీర్యంగా మారింది. "మళ్ళీ రావడానికి వీలుండదు. ట్రైనింగు పూర్తికాగానే డ్యూటీలో చేరాలి. హైదరాబాద్ వెళ్ళగానే ఉత్తరం రాస్తాను. మీ అమ్మగారిని కలుసుకోమంటావా?" ఇందిర చేతిని అందుకుంటూ అన్నాడు రవి.

"నువ్వుహైదరాబాద్ వెళ్లగానే నాకు ఉత్తరంరాయి. నేను సెలవు పెట్టి వచ్చేస్తాను. నేను వచ్చాకనే మా అమ్మగారికి నిన్ను పరిచయం చేస్తాను," అన్నది ఇందిర.

"ఓ, కే," అంటూ ఇందిర చెయ్యి నొక్కి వదిలేసి, గబగబా వెళ్ళి కదులుతున్న రైలు ఎక్కాడు రవి.

## 13

రవి ఇంటిముందు కాలుపెడుతూనే, అక్కడ జరుగుతున్న హంగామా చూసి విస్మయం చెందాడు. ఇంటికి సున్నాలు కొడుతున్నారు. రంగులు వేస్తున్నారు.జగన్నాథం స్వయంగా నిల్చొని పనులు పురమాయిస్తున్నాడు. చాలా ఉత్సాహంగా కన్పిస్తున్నాడు. "ప్రయాణం బాగాజరిగిందా?" కొడుక్కు ఎదురొచ్చి అడిగాడు.

"ఏమిటి నాన్నా! ఈ హడావిడంతా?"

"నువ్వొస్తున్నావనే! ఒరేయ్...అదిగో ఆమూల కలవలేదు. మరో రెండు కుంచెలు వెయ్యండి." అంటూ జగన్నాథం సున్నం కొడుతున్న వాడి దగ్గరకు వెళ్ళాడు

పిచ్చి నాన్న! తనుట్రైనింగు అయి వస్తుంటె పెళ్ళికి చేసినంత హడావిడి చేస్తున్నాడు. నవ్వుకుంటూ సూట్‌కేసు తీసుకొని లోపలకు వెళ్ళాడు రవి.

స్నానంచేసి, భోజనం ముందు కూర్చున్న రవికి, బజారునుంచి ఏవేవో సామానులు తెచ్చి లోపల సర్దుతున్న అప్పన్న కన్పించాడు.

"అప్పన్నా! ఎందుకింత హంగామా చేస్తున్నారు?" అన్నాడు రవి.

అప్పన్న ఆప్యాయంగా రవి ముఖంలోకి చూస్తూ సన్నగా నవ్వుకున్నాడు.

"అదేంది బాబూ! అట్టా అంటారు. తవరి పెళ్ళికి ఈ మాత్రం అంగామా వుండొద్దూ?"

"పెళ్ళా? ఎవరికి? నాకా?" ఆశ్చర్యంగా ప్రశ్నించాడు రవి.

"ఏంది బాబూ ఆ ప్రశ్న? మీకు కాక మరి పెద్దయ్యగారి కనుకున్నారా?" నవ్వుకుంటూ సామాను గదికేసి నడిచాడు అప్పన్న.

రవి అన్నం ముందునుంచి గబుక్కున లేచాడు, చెయ్యి కడుక్కొని వాకిట్లోకి వచ్చాడు. షామియానా వేసేవాళ్ళు వచ్చారు. జగన్నాథం వాళ్లతో ఏదో మాట్లాడుతున్నాడు.

"నాన్నా!" కారిడార్‌లో నిల్చొని గట్టిగానే పిల్చాడు రవి.

"ఏమిటి బాబూ?" అంటూ జగన్నాథం కొడుకు దగ్గిరకు వచ్చాడు.

"ఏమిటిదంతా?" విసుగు రవి ముఖంలో కొట్టొచ్చినట్టు కన్పించింది.

"ఈ నెల కాకపోతే మళ్ళీ రెండు నెలలదాకా ముహూర్తాలులేవు. అందుకే ఈ హడావిడి." అన్నాడు జగన్నాథం తన ధోరణిలో.

"నన్ను అడక్కుండానే నా వివాహానికి ముహూర్తం పెట్టించారా?" రవి కంఠంలోని తీవ్రతకు జగన్నాథం చివ్వున తలెత్తి కొడుకు ముఖంలోకి చూశాడు.

"నిన్ను అడిగి ముహూర్తం నిర్ణయించవలసిన అవసరం వుంటుందని నేను వూహించలేక పోయాను." దెబ్బతిన్నవాడిలా అన్నాడు జగన్నాథం

"అదికాదు నాన్నా! నా ఇష్టానిష్టాలు కనుక్కోకుండా నాకు పెళ్ళేమిటి అని. నేను ఎవర్ని చేసుకోబోతున్నానో కూడా నాకు తెలియ నక్కరలేదా?" అన్నాడు రవి బాధగా.

"అంత నీమనసు తెలుసుకోలేని వాణ్ణను కున్నావా రవీ? నీకు ఇష్టంలేని పిల్లతో నీ పెళ్ళి నిర్ణయిస్తానని ఎలా అనుకున్నావ్‌రా," అన్నాడు జగన్నాథం.

"ఏమిటినాన్నా నువ్వనేది? నాకిష్టమైనపిల్లా? ఎవరామె?" విస్మయంగా అడిగాడు.

"ఇంకెవరు? మనరజని!"

రవి పిచ్చివాడిలా తండ్రి ముఖంలోకి చూశాడు.

"రజనీ నువ్వూ ఒకర్నొకరు ఎంత అభిమానించుకుంటారో నాకు తెలియదా?" తన ధోరణిలో చెప్పుకుపోతున్నాడు జగన్నాథం.

"నాన్నా! ఏమిటి నువ్వు అంటున్నది? రజనితో నాకు పెళ్ళా?" షాక్‌నుంచి పూర్తిగా కోలుకొని రవి అడిగాడు.

జగన్నాథం రవి ముఖంలోకి చూస్తూ వుండి పోయాడు. రవి ధోరణి అతనికి అర్థం కావడంలేదు. రవి, రజనిని ప్రేమిస్తున్నాడనే ఇంతకాలం అనుకుంటూ వున్నాడు.

''రజనీ...నేనూ కలిసి పెరిగాం. అన్నా చెల్లెళ్లలా అభిమానించుకున్నాం...''

"రవీ!" దాదాపు అరచి నట్టే అన్నాడు జగన్నాథం.

"అవును నాన్నా! రజని నాకు చెల్లెలు. అంతకంటే ఆమెను మరో దృష్టితో ఏనాడూ చూడలేదు. ఈ పెళ్ళి జరగటానికి వీల్లేదు, నేను మరొక అమ్మాయిని ప్రేమిస్తున్నాను. పెళ్ళి చేసుకుంటానని మాటకూడా ఇచ్చాను."

జగన్నాథం పిచ్చి చూపులు చూస్తూ వుండి పోయాడు.

"తల్లీ, తండ్రీ నువ్వే అయి నన్ను పెంచావు. నీరుణం జన్మజన్మలకూ తీర్చుకో లేనిది. ఎట్టి పరిస్థితుల్లోనూ నీకు కష్టం కలిగించేపని చెయ్యకూడదు అనుకున్నాను. కాని ఈ విషయంలో నిన్ను బాధపెట్టక తప్పడం లేదు. నన్ను క్షమించు నాన్నా!" ఉద్రేకంగా రెండు చేతులూ జోడించాడు రవి.

జగన్నాథం కుప్పలా కుర్చీలో కూలబడ్డాడు. ఇద్దరి మధ్యా చాలా సేపటి వరకు మౌనం రాజ్యం చేసింది.

"బాబూ! నీమీదే అన్ని ఆశలూ పెట్టుకొని పెంచాను. నీకోసమే నేను ఇంతకాలం బ్రతికి వున్నాను. రజనిని నువ్వు ప్రేమిస్తున్నావని భ్రమపడ్డాను. మూర్తికూడా అదే అభిప్రాయంలో వున్నాడు. మూర్తి నా ప్రాణ స్నేహితుడు. కష్ట సుఖాల్లో నాపక్కన నిలబడ్డ మనిషి. అతనికి మాట ఇచ్చాను. శుభలేఖలు కూడా ప్రెస్‌లో ఇచ్చాం. తెలిసిన వాళ్ళందరకూ, బంధువులకి ఈ వివాహం గురించి తెలిసింది. ఇంతవరకు వచ్చాక ఈ పెళ్ళి జరగదు-అని- నేను మూర్తితో ఎలా చెప్పేది? రజని జీవితం ఏమవుతుంది?" తనలో తనే అనుకుంటున్నట్టు చిన్నగా బరువైన కంఠంతో అన్నాడు జగన్నాథం.

రవి కర్తవ్యం తోచనివాడిలా నిల్చుండిపోయాడు.

"నీకు ఏది భావ్యమని తోస్తే అదే చెయ్యి బాబూ! నువ్వు తెలివైనవాడివి. ఈ సమస్యను పరిష్కరించే బాధ్యత నీకే వదిలేస్తున్నాను." అంటూ ఓపికలేనివాడిలా కళ్ళుమూసుకొని కుర్చీలో వెనక్కువాలాడు.

రవి తండ్రికేసి చూస్తూ నిల్చున్నాడు. ఏదో నిర్ణయానికి వచ్చినవాడిలా గబగబా బయటికి నడిచివెళ్ళిపోయాడు. పనిపాటలు చేస్తున్నవాళ్ల గుసగుసలు ప్రారంభించారు.

## 14

''నేను ఈ పెళ్ళి చేసుకోను. ఇంతకంటే నాకు విషం ఇచ్చి చంపండి." అంటూ రజని ముందున్న పట్టుచీరెల పెట్టెల్ని తోసేసింది.

"నోర్ముయ్! అంతా నీ ఇష్టమే!" ఏనాడూ పల్లెత్తుమాట అనని మూర్తి కూతుర్ని గద్దించాడు.

రజని కళ్లలో గిర్రున నీళ్లు తిరిగాయి.

"రవికంటే మంచివాడు ఏడేడు పుటాలు వేసినా దొరకడు. నీమంచి చెడ్డలు ఆలోచించడానికి ఇంకా నేను బతికే వున్నాను.'' అన్నాడు మూర్తి కోపంగా.

"నాకు తగిన భర్త ఎవరో నిర్ణయించకోవాల్సింది నేను." మొండికెత్తినదానిలా అన్నది రజని.

"ఏమిటే ఆ వాగుడు? మరీ బరితెగించిపోయావ్!" తల్లి మందలించింది.

"నిన్ను అంత గారాబంగా పెంచడం నేను చేసిన పెద్ద తప్పు. నీ స్వేచ్ఛకు అడ్డురాకుండా సర్వస్వతంత్రంగా ఇంతకాలం నిన్ను వదిలెయ్యడం మరో తప్పు." మూర్తి కంఠం బరువుగా వుంది.

రజని కళ్ళు తుడుచుకుంటూ కూర్చుంది.

"శుభలేఖలు కూడా ప్రింటయి సాయంకాలం వస్తున్నాయ్. ఈ పెళ్లి జరిగితీరుతుంది. జగన్నాథానికి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాను '' అంటూ విసురుగా వరండాలోకి వచ్చిన మూర్తి,కి గేటు తెరుచుకొని లోపలకు వస్తున్న రవి కన్పించాడు.

"హల్లో! రవీ! రా రా! ఊరినుంచి ఎప్పుడొచ్చావ్?" ముఖంలోని చిరాకు స్థానంలో ఉత్సాహాన్ని తెచ్చిపెట్టుకుంటూ రవిని పలకరించాడు.

"పొద్దుట వచ్చానండీ!'' అంటూ రవి లోపలకు వచ్చాడు.

రవిని డ్రాయింగ్ రూంలో కూర్చోబెట్టి కుశల ప్రశ్నలు వేశాడు మూర్తి.

రవి యదాలాపంగా జవాబులు చెప్పాడు.

"రజని లేదా?" అడిగాడు రవి.

"ఉన్నది. పిలుస్తాను." అంటూ మూర్తి లోపలకెళ్ళాడు. రజని గదిలో మంచంమీద పడుకొని వుంది.

"రవి వచ్చాడు. నిన్ను పిలుస్తున్నాడు. జాగ్రత్త. నువ్వు ఏమాత్రం అతని దగ్గర ఈ వివాహం ఇష్టంలేనట్టు బయటపడకూడదు." హెచ్చరించి బయటకు వచ్చాడు మూర్తి.

రజని లేచి ముఖం కడుక్కొని, ముస్తాబై బయటకు

వచ్చింది. ముఖంలో ఎలాంటి విచారం కన్పించకుండా ''వుండటానికి చిరునవ్వుతో ఎప్పుడు వచ్చావు రవీ?" అని పలకరించింది.

"నీతో మాట్లాడాలి. బయటకు వెళ్దాం వస్తావా?" అడిగాడు రవి.

ఆ అవకాశంకోసమే ఎదురుచూస్తున్న రజని వెంటనే అంగీకరించింది. ఇద్దరూ కార్లో కూర్చున్నారు. రవి కారు నడుపుతున్నాడు. ఎవరూ మాట్లాడటంలేదు. ఇద్దరూ ఒకే విషయాన్ని గురించి ఆలోచిస్తున్నారు.

తన నిర్ణయం విని రవి బాధపడతాడు. ఉత్సాహంగా వున్న రవితో ఈ విషయం ఎలా ప్రారంభించాలి? రవి తన నిర్ణయాన్ని గౌరవిస్తాడా? పరి పరి విధాల ఆలోచిస్తూంది రజని.

రవి కూడా ఆమెకు తన నిర్ణయాన్ని ఎలా తెలియ చెప్పటమా అని ఆలోచిస్తున్నాడు.

రవి ఆలోచిస్తూ కారు వేగంగా నడుపుతున్నాడు. రజని ఆలోచిస్తూ అద్దంలోనుంచి బయటకు చూస్తూ కూర్చుంది. ఊరు బయట కొలను దగ్గరకు రాగానే "కారు ఆపు రవీ! ఇక్కడ కొంచెంసేపు కూర్చుందాం" అన్నది రజని.

రవి కారు ఆపాడు. ఇద్దరూ కారుదిగి సరస్సు ఒడ్డుకు వచ్చారు. అక్కడ ఆగివున్న బోటు దగ్గరకు వెళ్ళింది రజని. రవి ఆమెను అనుసరించాడు. ఇద్దరూ బోటులో ఎక్కారు. రజని తెడ్డు చేతిలోకి తీసుకొని నీళ్ళు తోస్తూంది. రవి రజనిని చూస్తూ కూర్చున్నాడు. సంభాషణ ఎలా ప్రారంభించాలో ఆలోచిస్తున్నాడు.

సంధ్య వెలుగురేఖలతో కొలను నీరు వింతగా మెరుస్తోంది. రవిగానీ, రజనిగానీ ఆ సౌందర్యాన్ని చూసి ఆనందించే స్థితిలో లేరు. ఇద్దరి గుండెలూ మండుతున్నాయి. ఇద్దరికీ ఒకే విషయం చెప్పాలని వుంది. కాని ఎవరికి వారే రెండోవాళ్ళను గాయపరుస్తామనే భయం, మాట్లాడలేక పోతున్నారు. సూర్యుడు చెట్లకొమ్మల్లో, కొండ శిఖరాల్లో ఇరుక్కున్న ఆఖరు కిరణాలను పోగుచేసుకొనివెళ్ళిపోయాడు. చీకట్లు ముసురుతున్నాయి. లేక్ ఒడ్డున కూర్చున్నవారు ఒక్కొక్కరే వెళ్ళిపోతున్నారు. చివరకు రజని ధైర్యం చేసింది.

"రవీ! నాకు ఒక ప్రామిస్ చెయ్యాలి. నిజంగా నామీద నీకు ఆదరణ వుంటే ఆ మాత్రం త్యాగం చెయ్యగలవనే అనుకుంటున్నాను." ఉపోద్ఘాతంగా అన్నది రజని.

రవి తను చెప్పదల్చుకున్నది, చెప్పగలిగే అవకాశం కలిగించిన రజనికి మనస్సులోనే కృతజ్ఞతలు చెప్పుకున్నాడు. ఓ క్షణం రజని కళ్ళలోకి శ్రద్ధగా చూశాడు.

"నేను ప్రామిస్ చేస్తున్నాను. నా చెల్లెలి సుఖంకోసం ఎలాంటి త్యాగమైనా చెయ్యడానికి సిద్ధంగా వున్నాను. చెప్పు చెల్లీ. నన్నేం చెయ్యమంటావో చెప్పు." శరీరంలోని శక్తినంతా కూడదీసుకొని అన్నాడు రవి.

ఆ మాటలు రజనికి వజ్రపాతంలా తగులుతాయనుకొని భయపడుతూ ఆమె ముఖంలోకి చూశాడు. కాని రజని కళ్ళలో మెరుపు, ముఖంలో పట్టరాని సంతోషం చూసి రవి విస్మయంచెందాడు.

"చెల్లెలా! రవీ! ఆ మాట మరోసారి అను." తను విన్నది పొరపాటు కాదని నమ్మటానికి అడిగింది రజని,

"చెల్లీ'' అన్నాడు రవి ఉద్వేగంతో.

"నేను వింటున్నది నిజమా లేక కల ఏమైనా వచ్చిందా?" నమ్మలేనట్టు చూస్తూ అన్నది రజని.

''ఇది నిజం చెల్లీ! చిన్నతనంనుండీ ఇద్దరం ఒకే కుటుంబంలోని పిల్లల్లా పెరిగాం. అన్నా చెల్లెలు పెరిగినట్టే ఆడుతూ పాడుతూ పెరిగాం. నువ్వంటే నాకు ఏనాడూ మరోభావం కలగలేదు." అన్నాడు రవి.

రజని సంతోషంతో ఉక్కిరి బిక్కిరి అవుతోంది. ఒక్కసారిగా 'అన్నయ్యా' అంటూ పాదాలమీదకు వంగి నమస్కరించింది. రవి ఆమెను లేవదీసి ఆప్యాయంగా తల నిమిరాడు. ఎంతోసేపు పట్టింది ఇద్దరూ ఉద్వేగంనుంచి బయటపడటానికి.

"అది సరే చెల్లీ! ఇక్కడకెందుకు తీసుకొచ్చావ్?" అడిగాడు రవి.

"నేను నిన్ను మరోవిధంగా ఊహించుకున్నాను. ఈ వివాహం నీ ఇష్టంతోనే జరుగుతూందనుకున్నాను. నా ప్రార్థన నువ్వు పెడచెవిని పెడితే ఇందులోకి దూకి ఆత్మహత్య చేసుకుందామనుకున్నాను." అంటూ నవ్వింది రజని.

రవి కూడా రిలీఫ్‌గా నవ్వు కలిపాడు.

రజని ఒడ్డు చూపిస్తూ "కెవ్వు" మని కేకవేసింది.

రవి రజని వేలు చూపించిన వైపు చూశాడు. ఒక ఐదేళ్లపిల్ల బంతివెంట పరుగెత్తుతూ ఒడ్డు చివర కన్పించింది. మరుక్షణంలో బాలు నీళ్ళలో తేలుతుంటే ఆ పిల్ల పరుగెత్తిపడి మునిగిపోయింది. రవి వెంటనే ఒక్క ఊపుతో నీళ్లలోకి దూకాడు. ఆ ఊపుకు బోటు అటూ ఇటూ ఊగింది. అది గమనించని రవి ఈదుకుంటూ పిల్ల మునిగిన వైపుకు వెళ్ళాడు. ఆ పిల్ల మొదటిసారి తేలగానే గబుక్కున పట్టుకొని ఒడ్డుకు చేరాడు. ఒడ్డున ఒక యువతీ, యువకుడు, గుండెలు బాదుకుంటూ అరుస్తున్నారు. రవి చేతి

లోనుంచి స్పృహలేని పిల్లను, ఏడుస్తూ ఆ యువతి అందుకుంది. అక్కడే స్థాణువులా నిలబడివున్న ఓ నడివయస్సు స్త్రీ "నూరేళ్ళు బతుకునాయనా! బిడ్డను రక్షించావు." అన్నది.

రవి పిల్ల విషయం పట్టించుకోకుండా కబుర్లలో పడిపోయినందుకు అందర్నీ గట్టిగా మందలించాడు.

తర్వాత "డాక్టరు దగ్గరకు తీసుకెళ్ళండి." అని చెప్పి రవి వెనక్కు తిరిగి "రజనీ!" అంటూ వెర్రికేక పెట్టాడు. అప్పటికే బోటు బోర్లాపడి నీళ్ళమీద తేలుతూ వుంది. రజని చీర నీళ్ళమీద తేలుతూ కొంచెం కనిపిస్తూంది. నీళ్ళలోకి మళ్ళీ దూకాడు. అప్పటికే కారు బయలుదేరి వెళ్ళిపోయింది.

## 14

ఉదయం కాఫీ తాగి రాధాదేవి న్యూస్ పేపర్ తెరిచింది. మొదటి పేజీలో హెడ్‌లైన్స్‌లో వున్న న్యూస్ చూసి అదిరిపడింది.

"కాదు...కాదు...అది హత్యకాదు." పైకనేసింది. అది యాక్సిడెంట్ మాత్రమే. రవి నిర్దోషి అని మళ్ళీ మళ్ళీ మనసులో వల్లించుకుంది.

ఇంటికి తాళం వేసి పోలీసు స్టేషన్‌కు బయలుదేరింది.

"రాక్షసుడా! నేను ఇరవై ఏళ్లు పడిన శ్రమంతా బూడి

* * * *

దలో పోశావు. నిన్ను అహింసామూర్తిగా తీర్చిదిద్దాలని కలలు కన్నాను. ఆ కలలు నిజం అవుతాయని ఆశించాను.

''నువ్వు హంతకుడివి. క్రూరుడివి. దుర్మార్గుడివి. నీకుఆ పిల్లను చేసుకోవడానికి ఇష్టంలేకపోతే చంపేస్తావంటరా? అన్యంపున్యం ఎరగనిదాన్ని పొట్టను పెట్టుకున్నావు. దుర్మార్గుడా! అవును! నువ్వు చంపుతావురా! నీరక్తంలోనే ఆ విషం వుంది. హంతకుడి కొడుకు హంతకుడే అవుతాడ నిరూపించావు నా వారసత్వం..." జగన్నాథం కసిగా రెండు చేతులతో తల బాదుకున్నాడు.

"నాన్నా! నేను రజనిని చంపానని నువ్వుకూడా నమ్ముతున్నావా?" అతి దీనంగా వుంది రవి కంఠం.

"నువ్వు హంతకుడివేరా? ఇంకా అబద్ధాలుకూడా ఎందుకు చెబుతావు. నీకు ఉరిశిక్షపడాలిరా! నేను ఎక్కని ఉరి కంబం నువ్వు ఎక్కాలిరా. అప్పటికికాని మనం పాపం నుంచి విముక్తులం కాలేం!" పిచ్చివాడిలా అరుస్తున్నాడు జగన్నాథం.

"నా మాట నమ్మ నాన్నా! నువ్వు ఇచ్చిన శిక్షణ వృధా కాదు. నేను హత్య చెయ్యలేదు. చెయ్యలేదు." గట్టిగా అరుస్తూ అన్నాడు రవి.

జగన్నాథం రవి ముఖంలోకి చూశాడు. కళ్ళలోకి తీవ్రంగా చూశాడు. ఆ ముఖం, ఆ కళ్ళు, హంతకుడి ముఖం, హంతకుడి కళ్లూ కావు అనిపించింది.

'అవును వాడు హంతకుడు కాదు. వాడి కళ్ళు ఎంత నిర్మలంగా వున్నాయి? వాడి ముఖం ఎంత అమాయకంగా వుంది? నా బిడ్డ హంతకుడు కాడు. కాలేడు. నేను పడిన శ్రమ వృధా కావడానికి వీల్లేదు.' అనుకున్నాడు జగన్నాథం.

"బాబూ! నిజమే చెబుతున్నావా?" చేతులు పట్టుకొని అర్థిస్తున్నట్లు అడిగాడు జగన్నాథం.

"నా మాట నమ్ము నాన్నా! నేను రజనిని చంపలేదు." అన్నాడు రవి.

"నమ్మతానురా! నిజం చెప్పు. అసలు ఏం జరిగిందో చెప్పు!" అడిగాడు ఆత్రంగా జగన్నాథం.

రవి జరిగిందంతా చెప్పాడు.

జగన్నాథం ఒక్క పరుగున పోలీసు ఇన్‌స్పెక్టరు దగ్గరకు వచ్చాడు.

"ఇన్‌స్పెక్టరు గారూ! మా రవి హత్యచెయ్యలేదు. వాడు అబద్ధం ఆడడు. నా మాట నమ్మండి." అంటూ రవి చెప్పిన ఉదంతం వినిపించాడు.

అంతా విన్న ఇన్‌స్పెక్టర్ వ్యంగ్యంగా నవ్వాడు. "హంతకుడు హత్య చేశానని ఒప్పుకుంటాడా! కాల్-బేబీ-కథ ఎంత హాస్యాస్పదంగా వుందో మీకు బిడ్డమీద ప్రేమతో తెలియడంలేదు." అన్నాడు ఇన్‌స్పెక్టర్.

"అది అబద్ధం కాదండి! నామాట నమ్మండి!" ప్రాధేయపూర్వకంగా అన్నాడు జగన్నాథం.

''ఈ కథలన్నీ నాకు చెప్పి ప్రయోజనంలేదు. కోర్టులో చెప్పి జడ్జిని నమ్మించండి. అయినా సాక్షులు ఎక్కడ వున్నారో వెతకండి.'' అన్నాడు ఇన్‌స్పెక్టర్.

పోలీసు స్టేషన్‌కు వచ్చిన రాధ, జగన్నాథాన్ని చూసి వాకిట్లోనే ఆగిపోయింది. పక్కగా జరిగి వారి సంభాషణ వినసాగింది.

"ఇరవై సంవత్సరాల జీవితాన్ని ధారపోసి నా కొడుకుని అహింసామూర్తిగా, ఆదర్శ వ్యక్తిగా తీర్చిదిద్దాను ఇన్‌స్పెక్టర్. వాడు హంతకుడు కాడు. వాడు ఏ ప్రాణికీ హాని కలిగించలేడు. అలాంటివాడు రజనిని ఎలా చంపుతాడు? చంపలేడు." తనకు తానే చెప్పుకుంటున్నట్టు భారమైన కంఠంతో అన్నాడు జగన్నాథం.

అయితే రవి జగన్నాథం కొడుకన్న మాట! రాధాదేవి గిర్రున వెనక్కు తిరిగి పరుగులాంటి నడకతో బయటికి వచ్చేంది. పిచ్చిదానిలా ఇల్లుచేరిన రాధాదేవి భర్త ఫొటో

ముందు నిల్చుంది. అంతవరకు కుమిలి కుమిలి రాజుతున్న పగ, ద్వేషం, ఒక్కసారిగా కోరలు చాచి విజృంభించింది. ప్రతీకారజ్వాల అణువణువునా దహించసాగింది.

ఆమె కళ్లకు ఆనాటి దృశ్యం స్పష్టంగా కన్పించింది. భర్త ఆర్తనాదం, తన దీనాలాపన, జగన్నాథం అట్టహాసం చెవుల్లో గింగురుమన్నది. కాలనాగులా విషం కక్కుతూ జగన్నాథం రూపం ఎదురు నిల్చింది.

భర్త ఫొటోకేసి చూసింది. భర్త రూపం ప్రతీకారం కోరుతున్నట్టు అనిపించింది.

"నీ ఆత్మకు శాంతి లభించేరోజు...నా గుండెల్లో మండుతున్న అగ్ని చల్లారే రోజు దగ్గర్లోనే వుంది. కన్నకొడుకు ఉరికంబం ఎక్కుతున్నప్పుడు జగన్నాథం అనుభవించే దారుణవేదన చూసే రోజు దగ్గర్లోనే వుంది." అంటున్న రాధాదేవికి ఏదో జ్ఞాపకం వచ్చి ఒక్క ఉదుటున బయటికి వచ్చింది.

హిప్పీరావూ, హేమా వున్న తలుపులు దబదబా బాదింది. తలుపులు తెరుచుకున్నాయి. రాధాదేవి రూపం చూసి హిప్పీరావూ, హేమా చేష్టలుడిగి నిల్చుండిపోయారు.

"మీరు వెంటనే ఇక్కడ్నుంచి వెళ్ళిపోవాలి."

హిప్పీరావూ, హేమా కళ్ళప్పగించి చూస్తూ నిల్చున్నారు.

"ఏమిటలా చూస్తున్నారు. వెంటనే సామాను సర్దుకోండి." అంటూ లోపలకు వెళ్ళి వెయ్యి రూపాయలు తెచ్చి పూర్తిగా షాక్‌నుంచి కోలుకోని హిప్పీరావు చేతిలో విసురుగా పెట్టింది.

"మీ మంచికే చెబుతున్నాను. మీరు ఒక్క క్షణం ఇక్కడ వుండకూడదు, హేమ తండ్రి ఆమె కోసం వెతుకుతున్నాడు. మీరు పెళ్ళి పెటాకులు లేకుండా నా ఆశ్రయంలో వుండటం నాకు ఇష్టంలేదు. దూరంగా, ఎక్కడికైనావెళ్ళి రిజిష్టరు వివాహం చేసుకోండి. కొంతకాలం సరదాగా తిరిగి రండి. నేను రమ్మని రాసేంతవరకూ మీరు రాకూడదు." గబగబా గుక్క తిప్పుకోకుండా చెప్పింది రాధాదేవి.

"మరి బేబీ?" అడిగింది హేమ.

ఓ క్షణం ఆలోచించి "బేబీ నాదగ్గరే వుంటుంది. మీరు వెళ్ళండి." అన్నది రాధాదేవి.

హిప్పీరావూ, హేమా వెళ్ళిపోయారు. అన్నం పెట్టి బేబీని తీసుకొని కాన్వెంటుకు వెళ్ళి, హాస్టల్లో చేర్పించి ఇంటికి చేరుకుంది. శరీరంలో నరాలన్నీ తెగటానికి సిద్ధంగా వున్నట్టు అనిపించింది. మంచానికి అడ్డంగాపడి కళ్ళు మూసుకుంది.

## 15

రజని మృత్యువు, మూర్తినీ, అతని భార్యనూ బాగా కృంగదీసింది. రజని తల్లి ఏడ్చి ఏడ్చి, చివరికి ఏడవటానికి కూడా ఓపిక లేక మంచానికి బల్లిలా అతుక్కుపోయింది. మూర్తి ఒక్కసారిగా పది సంవత్సరాలు పెద్దవాడైపోయినట్టు కన్పిస్తున్నాడు.

"వాడు చిన్నప్పటినుంచీ దుర్మార్గుడే. ఇంట్లోపెట్టి నిప్పు ముట్టించిన నాడే అనుకున్నాను... వాడు నా బిడ్డ ప్రాణం ఎప్పుడో ఒకప్పుడు తీస్తాడని. ఆయన కానకపోయారు. వాళ్లను నమ్మి సర్వనాశనం చేసుకున్నారు." మంచంలో పడుకొని రజని తల్లి రోజుకు పదిసార్లు అంటూ వుంటుంది.

మూర్తిమాత్రం పెదవి కదపలేదు. లోపల లోపల కుమిలిపోతున్నాడు.

ప్రకాశ్ మధ్యమధ్య వచ్చి, మూర్తి దగ్గర జగన్నాథాన్నీ రవినీ నిందిస్తూవుండేవాడు. వాళ్ళ దుర్మార్గాల గురించి కథలు అల్లి చెప్పేవాడు. విని విని విసుగుపుట్టింది మూర్తికి.

"ప్రకాశ్ ! నీకు పుణ్యం వుంటుంది. వాళ్ళపేర్లు నా దగ్గర ఇంకెప్పుడూ ఎత్తకు. నేను నడుం విరిగిన పామును. దాన్ని రెచ్చగొట్టి ప్రయోజనం వుండదయ్యా'. అన్నాడు ఒకరోజు మూర్తి.

అదేసమయంలో, జగన్నాథం, అపరాధిలా తల వంచుకొని లోపల అడుగుపెట్టాడు.

జగన్నాథాన్ని చూసిన మూర్తి, భయంకరమైన విషనాగును చూసినట్టు ఒక్కసారిగా లేచి నిల్చున్నాడు.

"ఎందుకొచ్చావ్ ? నన్ను చంపటానికేనా ? ఇంకా నా దగ్గర ఏముంది. ఈ వున్న ప్రాణాలు తీసుకెళ్ళు. మీ తండ్రీ కొడుకుల రక్తదాహం అప్పటికన్నా తీరుతుందేమో !" అన్నాడు మూర్తి. మూర్తి కళ్ళలో ఏవగింపు, ముఖంలో అసహ్యం కొట్టవచ్చినట్టు కన్పిస్తున్నాయి.

"మూర్తీ !" అంటూ మూర్తి రెండు చేతులూ పట్టుకొని జగన్నాథం బావురుమన్నాడు.

"ఎందుకు ఏడుస్తావ్ ? ఇంకా నీ కొడుకు ఉరికంబం ఎక్కలేదుగా ?" కసిగా అన్నాడు మూర్తి చేతులు విడిపించుకొని.

"మూర్తీ ! అంత దారుణంగా మాట్లాడకు. నా గుండెలో కోతను అర్థంచేసుకో. అమ్మా, నాన్నా, భార్య చచ్చిపోయినప్పుడుబాధపడ్డాను. కాని అది అసలైన బాధకాదని ఇప్పుడు అర్థం జేసుకున్నాను. నా వేదన నీకెలా చెబితే తెలుస్తుంది?"

— "ఎందుకో అంతబాధ ? నీ కొడుకు ఉరికంబం ఎక్కుతాడనేగా? కేసు ఉపసంహరించుకోమని అడగటానికి వచ్చావా?"

కొనే ప్రయత్నంలో సతమతమౌతున్నది.

''ఏమిటమ్మా! అలా వున్నావ్?'' విస్మయంగా చూస్తూ అడిగింది ఇందిర.

రాధాదేవి అతి ప్రయత్నంమీద ఉద్రేకాన్ని అదుపులో పెట్టుకుంది. "కేసుచాలా క్లిష్టంగా వుంది. ఇది నీ మొదటి కేసు. ఇదిపోతే నీ భవిష్యత్తుకేదెబ్బ! అందుకే ఆలోచిస్తు న్నాను.'' అన్నది రాధాదేవి సడలి పోతున్న నరాలను కూడదీసుకుంటూ.

"నేను ఈ కేసు తప్పక గెలుస్తాను. గెలవాలి. గెల్చి తీరాలి.'' దృఢ నిశ్చయంతో అన్నది ఇందిర.

రాధాదేవి ఓ క్షణం కూతురి కళ్ళలోకి చూసింది.మనస్సు కలుక్కు మన్నది. తను ఊహించేది నిజం కాకూడదు. అలా ఎన్నటికీ జరగటానికి వీల్లేదు. ఇందిరకూ అతనికీ ఎలాంటి అనుబంధమూ లేదు. రాధాదేవి తన మనస్సును తానే నిద్రపుచ్చుకోటానికి ప్రయత్నిస్తున్నది.

"అంత క్లిష్టమైన కేసుఎందుకుతీసుకున్నావ్? అనవసరంగా చెడుపేరు తెచ్చుకోకు మొదటికేసు పోగొట్టుకొని'' విసుగ్గా అంది రాధాదేవి.

"ఈ కేసు నేను తప్పక చేసి తీరాలి." అన్నది ఇందిర.

రాధాదేవి గబగబాలేచి తన గదిలోకి వెళ్ళిపోయింది. భర్త ఫోటోముందు నిల్చుంది. భర్త ఫోటోకేసి చూసింది. ఆ కళ్ళలో కసి కన్పించింది. ప్రతీకారం చేసి నా ఆత్మకు శాంతి కలిగించమని భార్యను వేడుకుంటున్నట్టనిపించింది.

"కాదు...నేను ఊహించేది నిజంకాదు. ఇందిర ఈకేసు కేవలం కేసు కోసమే చేస్తోంది. ప్రతీకారం తీసుకొనితీర్తాను. నీ ఆత్మకు శాంతిని కలిగిస్తాను." పిచ్చి దానిలా గొణిగింది రాధాదేవి.

ఇందిర టేబుల్ ముందు కూర్చుని 'లా' పుస్తకాలు దీక్షగా తిరగేస్తోంది. రాధాదేవి గాలి దుమారంలా గదిలోకి వచ్చింది. ఇందిర ముందువున్న పుస్తకాలను లాగి నేలమీద పడేసింది.

ఇందిర చివ్వున తలెత్తి చూసింది విస్మయంగా! తన తల్లికి ఏమయింది? ఎప్పుడూ ప్రశాంతంగా కన్పించే ఆ ముఖంలో ఈ అలజడి దేనికి? ఏదో ఉద్రేకం ఆమెను పిచ్చి దాన్నిగా చేస్తోంది!

"ఇదుగో! మీ ఫరమ్‌నుంచి ఉత్తరం వచ్చింది. మీకంపెనీ వాళ్లు వెంటనే వచ్చి డ్యూటీలో చేరమని రాశారు. లేకపోతే ఉద్యోగంలోనుంచి తొలగిస్తారట!" అన్నది రాధాదేవి ఉత్తరం ఇందిరకు అందిస్తూ.

ఇందిర ఉత్తరం చదివి నిర్లక్ష్యంగా పెదవి విరిచింది.

"నేనే రాజీనామా పంపించేస్తాను.''

"వీల్లేదు. వెళ్ళి డ్యూటీలో చేరు."

రాధాదేవి గొంతులో తీవ్రత ఇందిరకు విస్మయాన్ని కలిగించింది. ఆ ఉద్యోగం ఒప్పుకోవద్దని గోలపెట్టిన తల్లేనా ఈమె? అంతదూరం పంపించనని నానా హంగామా చేసింది. రాజీనామా ఇస్తానంటే సంతోషిస్తుందని తను ఊహించింది. అమ్మకు ఏమయింది?

"వెళ్తావా?" రాధాదేవి రెట్టించింది.

"వెళ్ళను!"ఆలోచనలనుంచి పూర్తిగాబయటపడకుండానే ఖచ్చితంగా చెప్పింది ఇందిర.

"నువ్వెళ్ళి తీరాలి. ఈ కేసు చెయ్యడానికి వీల్లేదు." అంతకంటే ఖచ్చితంగా వత్తి పలికింది రాధాదేవి.

తల్లి కళ్ళలోకి వింతగా చూసింది ఇందిర. ఆ చూపుల నుంచి తన చూపుల్ని మరల్చుకొని, గిర్రున తిరిగి, విసురుగా గది బయటకెళ్లి పోయింది రాధాదేవి.

తల్లి వెళ్లిన వైపే చేష్టలుడిగి చూస్తూ కూర్చుండి పోయింది ఇందిర.

## 17

చేతిలో న్యూస్ పేపరూ, పెద్ద బాల్ పట్టుకొని ఈల పాట పాడుతూ అంజిబాబు ఇంటికి వచ్చాడు. మూసివున్న తలుపుల్ని దబదబ బాదసాగాడు. తలుపులు విసురుగా తెరుచుకున్నాయి. భర్తనుచూసి రమ ముందు తెల్లబోయి అంతలోనే ముఖం చిట్లించుకున్నది. కొరకొరా చూసింది. అంజి నిర్లక్ష్యంగా ఆమెను తోసేసి లోపలకు వస్తుంటే మతి పోయిన దానిలా భర్తను చూస్తూ వుండిపోయింది.

ఆమె కాపరానికి వచ్చిన ఈ ఆరు సంవత్సరాల్లో అంజి బాబు ఇలా ఎప్పుడూ ప్రవర్తించలేదు. భార్యఅంటే భయం. ఆమె అడుగులకు మడుగులు వత్తుతూ వుంటాడు. రమ కలిగిన ఇంటి బిడ్డ. బాగా కట్నం తెచ్చింది. పైగా అంజికి ఉద్యోగంలేదు. వేరే మరే సంపాదనాలేదు. భార్య సొమ్ము తింటూ కూర్చునే మగవాళ్లందరిలాగే అంజికూడా తనకో వ్యక్తిత్వం ఉన్నదనే విషయం మర్చిపోయి చాలా కాలం అయింది. అటువంటి అంజి భార్యముందు అంత నిర్లక్ష్యంగా ప్రవర్తించడం ఆమెకు చాలా ఆశ్చర్యాన్ని కలిగించింది. వాకిట్లో కట్టేసి వుండే సాధుజంతువు ఒక్క సారిగా మనిషి భాషలో తిట్టడం ప్రారంభిస్తే యజమానికి కలిగే లాంటి భయమూ, విస్మయమూ కలిగాయి రమకు.

"కూరగాయలు తెమ్మని పంపిస్తే ఆ బంతి తెచ్చావేమిటి?" షాక్‌నుంచి కోలుకుంటూ అన్నది రమ.

అంజి బంతిని రమ ముఖం మీదకు విసిరాడు. రమ

ఒక్కసారిగా దాన్ని ముఖానికి తగలకుండా అంజివైపుకు కొట్టింది, మళ్ళీ అంజి రమ వైపుకు, రమ అంజివైపుకు... ఇలా కొంతసేపు జరిగాక బంతి కిందపడి దొర్లిపోయింది.

రమ భర్తకేసి బుసలు కొడుతూ చూసింది. అంజి అదేమీ పట్టించుకోకుండా న్యూస్ పేపరు-ఆమె ముఖం మీదకు విసిరాడు. ఈసారి రమకు భయం వేసింది, భర్తకు మతి చలించిందేమోనని అనుమానం కలిగింది. భయంతో బయటికి పరిగెత్తబోయింది అంజి ఆమె చేతిని గట్టిగా పట్టుకున్నాడు. రమ వళ్ళు భయంతో చల్లబడి పోయింది. అరవడానికి నోరు పెగలడం లేదు. పిచ్చిచూపులు చూస్తూ నిలబడి పోయింది.

"ఎందుకట్లా యభపడతావ్? నాకేం పిచ్చి ఎత్తలేదులే! పదివేలు...పదివేలు సంపాదించబోతున్నాను. బంతి...బేబీ...నువ్వూనేనూ...బంతి దొరికింది...ఇకపిల్ల దొరకాలి." ఉత్సాహంగా అన్నాడు అంజి.

రమకు అంజి మాటలు బోధపడలేదు భయం మరీ ఎక్కువయింది. నిజంగానే భర్తకు మతి చలించిందను కొన్నది.

''ఉండు! ఉండు! అలా బిగుసుకుపోకు. ఏదీ నిటారుగా నిలబడు. ఆ అట్లా!'' అంటూ ఆమెను సరిగా నిలబెట్టి జేబులోని టేపుతీసి కొలవ సాగాడు ఆమె స్థాణువులా ఊపిరి బిగపట్టి నిల్చుండిపోయింది.

"కరెక్ట్! కొలతలు సరిగానే వున్నాయ్. నువ్వూచామనచాయే! నేను పచ్చటి రంగు. గుడ్, పదివేలు వచ్చినట్టే. ఇక ఒక్కటే తక్కువ. బేబీ కావాలి. బంతి వుంది, రేపీపాటికీ ఖంగు...ఖంగుమంటూ లక్ష్మీదేవి మనింట్లో ప్రవేశిస్తుంది'' అంజి ఉత్సాహంగా గెంతుతూ చెబుతున్నాడు.

భార్యను గిర్రున తిప్పసాగాడు. తిప్పితిప్పి వదిలేశాడు. పడబోయి గోడపట్టుకొని నిల్చుండి పోయింది.

"బాబోయ్! నిజంగానే పిచ్చెక్కింది'' వెర్రికేక పెట్టి విరుచుకు పడిపోయింది.

మళ్ళీ కళ్ళు తెరిచేటప్పటికి అంజి వళ్లో తలపెట్టుకొని పడుకొనివుంది. మళ్ళీ కేకపెట్టి లేవబోయింది. అంజి పట్టుకున్నాడు. భార్య భయానికి కారణం అర్థం చేసుకున్నాడు.

"నాకు పిచ్చెక్కలేదు. చెబుతాను విను'' అంటూ న్యూస్‌పేపరు న్యూస్ గురించి చెప్పాడు.

అంతా విన్నాక రమ తేలిగ్గా నిట్టూర్చింది. ముందే చెప్పకుండా ఇంతసేపూ తనప్రాణం తీసినందుకు భర్తను మందలించింది.

బేబీని ఎలా సంపాదించాలా అనే ఆలోచనలో పడారు ఇద్దరూ.

## 18

పేపర్లో ప్రకటన వచ్చి పదిరోజులైంది. జగన్నాథం వరండాలో కుర్చీ వేసుకొని కూర్చుని ఆత్రంగా ప్రతి నిముషం వార్తకోసం ఎదురుచూస్తున్నాడు. దూరంగా పోస్టుమేన్ కనిపిస్తే లేచి గేటులోకి పరుగెత్తేవాడు. పోస్టుమాన్ తన వాకిలిముందు ఆగకుండా వెళ్ళిపోగానే, నీళ్ళు కారిపోయి తిరిగొచ్చి కుర్చీకిజారబడిపోతున్నాడు. రోడ్డుమీద యువజంటను చూసినప్పుడల్లా గంపెడు ఆశతో వీధివాకిట్లోకి పరిగెత్తి, వాళ్ళు దాటి వెళ్ళిపోగానే నవనాడులూ కుంగిపోతున్నట్టు, వాకిట్లోనే కూలబడిపోతున్నాడు. నిముషనిముషం ఆ తండ్రి హృదయం తల్లడిల్లిపోతూ వుంది. రోజులు గడుస్తుంటే కాలగమనం ఎంత క్రూరమైందో అర్థమౌతూంది జగన్నాథానికి. తిరిగి తిరిగి రాత్రికి దిగాలుపడి ఇల్లు చేరుకున్న కొడుకుముఖంలోకి చూసే ధైర్యం వుండటంలేదు. రవికూడా తల వంచుకొని తన గదిలోకి వెళ్ళిపోతున్నాడు. తను సాక్షుల గురించిన కబురు తెస్తాడని పగలంతా కళ్లల్లో వత్తులు వేసుకొని ఎదురుచూస్తూ కూర్చున్న తండ్రి మొహంలోకి చూసే ధైర్యం రవికికూడా వుండటంలేదు.

ఆరోజు సెప్టెంబరు 15 వ తారీఖు. ఇంకా పదిహేను రోజుల గడువుమాత్రమే వుంది. జగన్నాథం, రవీ, ఇందిరా మౌనంగా కూర్చునివున్నారు. అందరిముఖాల్లో విషాదం స్పష్టంగా కనిపిస్తోంది.

"రేడియో అనౌన్స్‌మెంటు ఇస్తే?" అన్నది ఇందిర మౌనభంగం చేస్తూ.

రవి విననట్టే ఊరుకున్నాడు. జగన్నాథం కళ్ళలో క్షణకాలంపాటు వెలుగురేఖ కదిలి లీనం అయింది.

"నాకు ఆలోచించే శక్తి లేదు తల్లీ. నీకు ఎలాతోస్తే అలాగే చెయ్యి.'' అన్నాడు జగన్నాథం.

ఇందిర రేడియో అనౌన్స్‌మెంటు రాసింది. చదివి వినిపించింది. ఒక్కసారిగా నిండుకుండ బద్దలైనట్టు భోరుమంది. జగన్నాథం దీనంగా, అసహాయంగా చూడసాగాడు. రవి లేచి ఇందిర దగ్గరకు వచ్చి నిలబడ్డాడు. ముఖంమీద కప్పుకున్న ఆమె రెండుచేతుల్నీ తొలగించాడు.

"ఛ! ఏమిటి ఇందూ! నువ్వు ఇంత బేలపనుకోలేదు. నువ్వూ అందరి ఆడపిల్లల్లాంటి దానివేనన్నమాట. పరిస్థితులను ఎదుర్కొనేధైర్యం నీకు వుందనుకున్నాను" అన్నాడు రవి ఆర్ద్రకంఠంతో. ఇందిర వెక్కిళ్ళు ఆగలేదు.

"ఇంకా పదిహేనురోజుల గడువుంది. ఈలోపల మనకు

''కాదు మూర్తీ! కేవలం నా కొడుకు నిరపరాధి అని చెప్పటానికి వచ్చాను. అది నువ్వు నమ్మితే చాలు. నా కొడుక్కు ఉరిశిక్షపడ్డా అప్పుడు నేను ఇంతగా బాధ పడ..." అన్నాడు జగన్నాథం దీనంగా.

''నేనూ మొదట వాడు హత్య చేశాడనే నమ్మాను. స్వయంగా సాక్ష్యం ఇచ్చి నేను వాణ్ణి ఉరికంబం ఎక్కించా లనుకున్నాను. కాని వాడు హంతకుడు కాడు. వాడు రజనిని చంపలేదు.''

"అబద్ధం! వాడే నా కూతుర్ని చంపాడు. నీ రక్తమే వాడిలో ప్రవహిస్తున్నది. నువ్వూ హంతకుడివే. 'లా' నిన్ను శిక్షించలేకపోయింది. కాని నీ కొడుకు తప్పించుకోలేడు." అరుస్తూ అన్నాడు మూర్తి.

"కసి, ద్వేషం, క్రౌర్యం మీ రక్తంలోనే వుంది. నేనే నమ్మి మోసపోయాను. మరోమాట మాట్లాడకుండా ముందు బయటికి నడు." మళ్ళీ మూర్తి అన్నాడు.

"మూర్తీ నామాట విను. వాడికి రజనిని హత్యచేస్తే ఏం వస్తుంది?''

"రజని పెళ్ళికి అంగీకరించలేదు. రవిని చేసుకోనన్నది. నేనే బలవంతంగా రవితో రజనిని బయటకు పంపించాను. ఆమాటే రవితో అనివుంటుంది. అందుకే వాడు నా బిడ్డను పొట్టన పెట్టుకున్నాడు. వాడు నీ కొడుకేగా? ప్రేమించిన స్త్రీమీద పగ సాధించడం మీ వంశంలోనే వుంది"

"నువ్వు పొరపాటుపడుతున్నావ్. రవి స్వయంగా తనకు ఈ పెళ్ళి ఇష్టంలేదని చెప్పటానికే ఆ రోజు మీ ఇంటికి వచ్చాడు. రజని తనకు చెల్లెలులాంటిదనీ, తను ఈ పెళ్ళి చస్తే చేసుకోననీ నాతో వాదించి మీ ఇంటికి వచ్చాడు."

జగన్నాథం మాటలకు మూర్తి పిచ్చి కోపంతో వూగిపోయాడు.

'...లు ... మాట్లాడకు. ముందు బయటికి నడు. ...నో నాకే తెలియదు. ఊఁ ముందు కేకలు పెట్టాడు మూర్తి.

బ...వుగా అడుగులు వేసుకుంటూ

...గింది. రవి బాక్సులో కుతూహలంగా రవిని

...ర్ థాట్ అనీ పబ్లిక్ ...ంచాడ... ...మైతే ఆ పిల్ల తల్లి చెప్పటానికి ...దుకు రాకపోవడానికి ...గ ప్రశ్నించాడు. ఆ స... ఘటన జరిగినప్పుడు మరోవ్యక్తి కూడా వుంటే ఆమె అయినా ఎందుకు ముందుకు రావడంలేదని వాదించాడు.

డిఫెన్స్‌లాయర్ ముసలివాడు. సమాధానం చెప్పలేక గొణుక్కుంటూ కూర్చున్నాడు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదన వింటూ రవి, దగ్గర్లో బెంచీమీద కూర్చునివున్న తండ్రి ముఖంలోకి చూశాడు. జగన్నాథం నిస్సహాయంగా చూస్తూ కూర్చుని వున్నాడు.

జనం 'బాల్-బేబీ-కథ' గురించి మాట్లాడుకుంటూ నవ్వుకుంటున్నారు

జడ్జి ఏదో రాసుకుంటున్నాడు.

జనం మధ్యనుంచి ఇందిర లేచి జడ్జీ దగ్గరకు వచ్చింది. తన సర్టిఫికెట్స్ చూపించి ముద్దాయి తరఫున వాదించడానికి అనుమతి ఇవ్వమని కోరింది. జడ్జి అందుకు అంగీకరించాడు.

ఇందిర వాదించడానికి నిలబడింది. రవికళ్ళు ఇందిర కళ్ళతో కలుసుకున్నాయి. రవికి, ట్రెయిన్‌లో, ఇందిరతో మొదటిసారిగా జరిగిన సంభాషణ గుర్తువచ్చింది. పెదవుల మీద లీలగా హాసరేఖ కదిలింది.

''మిలార్డ్! బాల్-బేబీ-కథ కల్పితకథ అని కోర్టువారు నిర్ణయించబోయేముందు, ముద్దాయికి సాక్షుల్ని తెచ్చుకొనే అవకాశం కలిగించటం కోర్టుధర్మం కాదా? సాక్షుల్ని ముద్దాయిమాత్రమే గుర్తించగలడు. వాళ్ళను వెదికి, ఎక్కడ వున్నారో తెలుసుకొనే అవకాశం కలిగించడం న్యాయం కాదా?" ప్రశ్నించింది ఇందిర.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ లేచి "మిలార్డ్! ముద్దాయిని 402 క్రింద బుక్ చెయ్యడం జరిగింది. ముద్దాయికి బెయిలు ఇవ్వడానికి వీల్లేదు,'' అన్నాడు.

"మిలార్డ్! సాక్ష్యాల ఆధారం మీదనే న్యాయ, అన్యాయాలను కోర్టు నిర్ణయిస్తుంది. అలాంటప్పుడు, ముద్దాయికి సాక్షుల్ని తెచ్చుకునే అవకాశం కలిగించడం న్యాయం కాదా? ఆ అవకాశాన్ని కలిగించక పోవడం-కోర్టే నిందితుడిని ముద్దాయిగా నిరూపించే అవకాశాన్ని ఎదురు పార్టీవాళ్ళకు కల్పించి నట్టు కాదా?"

ఇందిర వాదిస్తుంటే రవి మంత్ర ముగ్ధుడిలా వింటున్నాడు. జగన్నాథం కళ్లలోకి జీవం వచ్చింది.

"మిలార్డ్! ముద్దాయిని 30 రోజులు బైలుమీద వదిలి పెట్టే అవకాశం ఇప్పించండి. గడువులోపల ముద్దాయితగిన సాక్ష్యాలను ప్రొడ్యూస్ చెయ్యలేకపోతే, కోర్టు ఫర్‌దర్‌గా ప్రొసీడ్ కావచ్చును." ఇందిర వాదన అందరికీ సమంజసంగానే అనిపించింది.

జనంలో మళ్ళీ గుసగుసలు ప్రారంభంఅయాయి. అందరూ

ఇందిర గురించి కుతూహలంతో ఒకర్నొకరు అడగటం ప్రారంభించారు. ఆమె ఎవరో ఎవరికీ తెలియదు. ముద్దాయికీ, ఆ యువతికీ వున్న సంబంధం ఏమిటో తెలుసుకోవాలనే ఉబలాటం కొందరికి కలగకపోలేదు.

జడ్జి ముద్దాయిని బైలుమీద రిలీజ్ చెయ్యడానికి అంగీకరించాడు.

జగన్నాథం ఇందిర దగ్గరకువచ్చి కృతజ్ఞతలు చెప్పుకున్నాడు. ఇద్దరూ రవికోసం ఎదురుచూస్తూ కూర్చున్నారు. రవి దగ్గరకు రాగానే ఇందిర పేలవంగా నవ్వింది. జగన్నాథానికి రవి ప్రేమించిన అమ్మాయి ఇందిరేనని తెలుసుకోవడానికి ఎంతోసేపుపట్టలేదు. అంతబాధలోనూ ఇందిరను చూస్తుంటే అతనికి గర్వంగా అనిపించింది.

సాయంత్రం కన్పిస్తానని చెప్పి ఇందిర ఇంటికివచ్చింది. అనుకోకుండా వచ్చిన కూతుర్ని చూసి, రాధాదేవి ఆనందాశ్చర్యాలలో మునిగిపోయింది.

ఇందిర పరిగెత్తికెళ్ళి తల్లిని కౌగలించుకుంది. తల్లి ఇందిర తలమీద నిమురుతూ "ఏమిటమ్మా! ఉత్తరం ముక్కయినా రాయకుండా వచ్చేశావ్?" అడిగింది.

"నేను ఒక కేసు తీసుకున్నాను. ఇది నా మొదటికేసు. నన్ను దీవించమ్మా!" అన్నది ఇందిర.

కంపెనీ తరవున ఏదో కేసు చెయ్యడానికి వచ్చినట్టు ఊహించుకున్న తల్లి "విజయం నీదేతల్లీ ఈ కేసు తప్పక గెలుస్తావు." అన్నది.

ఇందిర పట్టలేని ఆనందంతో తల్లిని గిరగిరా తిప్ప సాగింది.

"ఆఁ వద్దులు! ముసలిదాన్ని నేను నీతో ఎక్కడ తిరగ్గలను." అంది రాధాదేవి కూతురి చేతులనుంచి విడిపించుకుంటూ.

ఇందిర పకపక నవ్వుతూ తన గదిలోకి వెళ్ళిపోయింది. "పిచ్చి పిల్ల" అనుకుంటూ కాఫీ కలపడానికి వంటింట్లోకి వెళ్ళింది రాధాదేవి.

## 17

జగన్నాథం రవీ, ఎదురెదురుగా కూర్చున్నారే గాని ఎవరూ మాట్లాడటంలేదు. వాతావరణం వురిపెట్టినట్లు వుంది ఇద్దరి ముఖాలు గంభీరంగా వున్నాయి. ఇందిర ప్రవేశించగానే ఇద్దరికీ రిలీఫ్‌గా అనిపించింది. రవి సంతోషంగా లేచి ఎదురెళ్ళి ఆహ్వానించాడు.

"రామ్మా, రా," ఆప్యాయంగా పిలిచాడు జగన్నాథం.

"ఏమిటండీ ఇద్దరూ చాలా సీరియస్‌గా ఆలోచిస్తూ కూర్చున్నారు?" వాళ్ళు దేని గురించి ఆలోచిస్తున్నారో ఇందిరకు తెలుసు. అయినా గంభీరంగా వున్న వాతావరణాన్ని తేలిక పరిచే ఉద్దేశంతో అన్నది.

"అదేనమ్మా! బాల్-బేబీ-కథను అందరూ కట్టుకథ అంటున్నారు. సాక్షుల్ని ఎలా వెదకి పట్టుకోవాలో అర్థం కావడం లేదు." అన్నాడు జగన్నాథం.

రవి మౌనంగా ఇందిర ముఖంలోకి చూస్తూ కూర్చున్నాడు.

ఎంత చిలిపివాడు ఎంతగంభీరంగా మారిపోయాడు!' అనుకొని లోలోపల బాధపడింది ఇందిర.

''ఇవ్వాళ ఐదో తారీఖు. ఇంకా 25రోజుల గడువు వుంది.'' నిట్టూర్చాడు జగన్నాథం.

జగన్నాథం కళ్ళు చెమ్మగిల్లాయి. కంఠం దుఃఖంతో బరువుగా వుంది.

కన్నతండ్రి గుండె కోతను అర్థం చేసుకోగల ఇందిర జాలిగా చూసింది. రవికేసి కళ్ళు మరల్చింది. రవి ముఖం చిన్నపుచ్చుకొని వున్నాడు. అతని బాధ తనను గురించి కాదు. తనకు శిక్షపడితే తండ్రి ఏమయి పోతాడోననేబాధ. ఎన్నో ఆశలు పెంచుకున్న ఇందిర గురించిన బాధ.

"నాకో ఆలోచన తట్టింది!"

''ఏమిటది?'' ఆత్రంగా అడిగాడు జగన్నాథం.

''మనం పత్రికలకు ఒక ప్రకటన ఇద్దాం. ఆ సాక్షులు ఎక్కడవున్నా వచ్చి తమబిడ్డ ప్రాణాలను కాపాడిన ఒక నర్దోషిని రక్షించమని వేడుకుందాం. వారికి ఆమాత్రం కృతజ్ఞత వుండకపోదు. కనీసం రవిని దీవించిన స్త్రీ అయినా తప్పక వస్తుంది." అన్నది ఇందిర.

రవి జవాబు ఇవ్వలేదు. జగన్నాథం ఈ సలహా బాగుందని సంతోషించాడు.

ఇందిర వెంటనే కాగితం తీసుకుని ప్రకటన తయారు చేసింది. ఆ దంపతుల పోలికలు కొంతవరకు రాసి, వాళ్ల ఆచూకీ తెలియజేసిన వాళ్ళకు పదివేల రూపాయల బహుమతి కూడా చేర్చబడింది ఆ ప్రకటనలో.

అప్పటికప్పుడే అన్ని పేపర్లకు పోస్టుచేశారు. రాత్రి ఇంటికి వచ్చిన ఇందిర తల్లిని కూర్చోబెట్టి ప్రకటన చదివి వినిపించింది.

''రవి నిరపరాధి. ఇది నా మొదటికేసు. ఒక నిరపరాధిని ఉరికంబం ఎక్కకుండా కాపాడగలిగితే నాజీవితం ధన్యం అయినట్లే!" ఇందిర ఉత్సాహంగా చెప్పుకు పోతూ తల్లి ముఖంచూసి తక్కున ఆగిపోయింది.

రాధాదేవి ప్రకటనవిని కొయ్యబారి పోయింది. ఆమె కణతలమీద నరాలు ఉబ్బివున్నాయి. ఉద్రేకాన్ని అణచు

సాక్షులు దొరక్కపోరు. నాన్నగారికి ధైర్యం ఎలాచెప్పాలో తెలియక బాధపడుతున్నాను. నువ్వుకూడా ఇలాఐతే నేనేం కావాలి ఇందిరా ?" అన్నాడు ఇందిర చేతిని తన చేతిలోకి తీసుకుంటూ.

ఇందిర కళ్లు తుడుచుకొని, రవిముఖంలోకి చూచి నవ్వటానికి ప్రయత్నించింది. కళ్ళనుంచి నీటిబిందువులు టపటప రాలాయి.

రాత్రి పదిగంటలు. ఇందిర రేడియో వాల్యూం పెద్దది చేసింది. శ్రద్ధగా వింటూ కూర్చుంది. రేడియో అనౌన్స్‌మెంటు మధ్యలో ఒక్కసారిగా ఆగిపోయింది. ఇందిరకు ఎవరో పీక నొక్కేసినట్టు అయింది. రేడియోదగ్గర తల్లి నిల్చొని వుంది. ఇందిరకు పట్టరాని కోపం వచ్చింది.

''ఎందుకు రేడియో ఆపావ్ ?" దాదాపు అరచినట్టే అడిగింది ఇందిర.

"పది దాటిపోయింది. పడుకోకుండా ఇంకా రేడియో వింటూ కూర్చున్నావ్. ఆరోగ్యంపాడయిపోతుంది. పడుకో!"

ఇందిరకు వళ్ళు మండిపోయింది. "పొద్దుటినుంచి ఈ అనౌన్స్‌మెంటుకోసం నిముషం ఒక యుగంగా ఎదురు చూశాను. చివరకు నువ్వు వినకుండా చేశావ్ ?" ఏడుపు గొంతుతో అన్నది.

''ఏమిటే నీపిచ్చి ? పదివేలకోసమేనా ఈ ఆరాటంఅంతా? వెధవకేసు ఒకటి సంపాదించావ్ ఎట్టాఅయితేనేం ? ఆ కేసూ వద్దూ, పాడూవద్దూ. నువ్వెళ్ళి డ్యూటీలో చేరు.'' అంది రాధాదేవి అతి తేలిగ్గా కొట్టిపారేస్తున్నట్టు.

ఇందిర రెచ్చిపోయింది. "నువ్వు అనవసరంగా ఈ విషయంలో కల్పించుకోవద్దు. నేను ఈ కేసు చేస్తాను. చేసి తీర్తాను. పదివేలకోసం కాదు..."

''మరి ఎందుకోసం ? ఎవరికోసం ఇంత శ్రమపడుతున్నావ్ ?" కొంచెం వాల్యూం పెంచి అడిగింది రాధాదేవి.

"ఎవరికోసమో కాదు...నాకోసమే... నా సుఖంకోసం. నా నూరేళ్ళ జీవితంకోసం..." అన్నది ఇందిర ఆవేశంగా.

రాధాదేవి తన భావాలు ముఖంలో కన్పించకుండా వుండేందుకు ప్రయత్నిస్తూ" ఏమిటే నీ వాగుడు ? ఈ బోడి కేసు చెయ్యకపోతే నీ జీవితానికి వచ్చేనష్టం ఏమీ లేదులే," అన్నది. ఆ మాటలు అంటున్నప్పుడు ఆమె కంఠంలో దుఃఖం, ఆవేశం ముప్పిరిగొన్నాయి.

"అవునమ్మా ! ఈ కేసుతో నాజీవితం...నా సర్వస్వం ముడిపడి వుంది." ఇందిర సన్నగా తనకు తానే చెప్పుకుంటు న్నట్టు అన్నది.

రాధాదేవి గుండెల్ని ఏదో అదృశ్యహస్తం పిండేస్తున్నది. ముఖం బాధతో ముడతలు పడుతోంది. తను ఊహించింది నిజం. అక్షరాలా, సత్యం. ఇందిర రవిని ప్రేమిస్తోంది. భగవాన్ ! నేనేం పాపం చేశాను ? ఎందుకు నాకీ దారుణశిక్ష?

"అమ్మా నేను ఈ కేసు గెలిచితీరాలమ్మా ; నన్ను దీవించమ్మా !" అన్నది ఇందిర దుఃఖంతో పూడుకుపోయిన గొంతు అతి కష్టంమీద పెగుల్చుకుంటూ.

ఇందిర తలమీద రా ధా దే వి వణుకుతున్న చేతితో దువ్వింది. "పడుకో !" అనగలిగింది అతి కష్టంమీద.

"అమ్మా ! ఇవాళ నాకేం బాగాలేదమ్మా ! చిన్నప్పుడు నన్ను నిద్రపుచ్చటానికి పాడేదానివి. ఆ పాట పాడవూ ?" అన్నది ఇందిర పడుకొని కళ్లు మూసుకుంటూ.

రాధాదేవి కళ్ళలో నీరుతిరిగింది. గుండె చెరువు అయింది. కూతురి తలదగ్గర కూర్చుంది. పాట వింటూ ఇందిర నిద్రపోయింది.

రాధాదేవి ఒక్క ఉదుటున తన గదిలోకి పరిగెత్తింది. భర్త ఫొటోముందు నిల్చుని వెక్కి వెక్కి ఏడుస్తూంది.

"నా బిడ్డ జీవితం నాచేతిలో వుంది. ఇన్నేళ్ళూ పెంచి దాని గొంతు నా చేతుల్తో నేనే నొక్కేస్తున్నాను. నా బిడ్డ జీవితం నాశనం కాకూడదు. నేను వెళ్తాను. వెళ్ళి సాక్ష్యం ఇస్తాను. ఈ ఎదకోతను నేను ఇక భరించలేను." వెక్కి వెక్కి ఏడుస్తూ కలలో పలవరించినట్టు అన్నది.

కళ్ళు తుడుచుకొని భర్త ఫొటోవంక చూసింది. అతను కోపంగా, తిరస్కారంగాచూస్తున్నట్టు తోచింది. చెవుల్లోభర్త పెట్టిన గావుకేక... తన ఆర్తనాదం... జ గ న్నా థం అట్టహాసం ఒక్కసారిగా గింగురుమన్నాయి. గుండె మహారణ్యంలా తగలపడసాగింది. సాధుజంతువుల్లాంటి సున్నిత భావాలు కాలి మసి అయిపోతున్నాయి. క్రూర జంతువులు అరుస్తూ మంటలతో పోరాడుతున్నాయి.

" ప్రతీకారం...తప్పదు... కోరలు చాచి మండుతున్న ఈ అగ్నిని ఆర్పటానికి సప్త సముద్రాల నీరు చాలదు. రక్తం కావాలి...రక్తానికి రక్తం...'' అంటూ పిచ్చిదానిలా అరుస్తూ విరుచుకుపడిపోయింది రాధాదేవి.

## 19

"అమ్మా ఆకలేస్తోందే !"

"అమ్మా పరికిణీ చిరిగిపోయింది."

''ఓణీలు లేకుండా నేను బయటికి పోను. అందరూ నన్ను ఎగతాళిచేస్తున్నారు.''

"న్నా నా స్కూలుఫీజు !"

"నాన్నా ! నా నిక్కరు చిరిగిపోయింది."

పిల్లలు కుటుంబయ్య చుట్టూ, ఆయన భార్యచుట్టూ

మూగారు. కుటుంబయ్య భార్య రామసుబ్బమ్మ అతని ముఖంలోకి అసహాయంగా చూసి నిట్టూర్పు విడిచింది.

కుటుంబయ్యకు తొమ్మిదిమంది సంతానం – నారుపోసినవాడే నీరు పోస్తాడనే సిద్ధాంతంలో నమ్మకంగలవాడు. కుటుంబనియంత్రణమీదా, దాని ప్రచారకులమీదా, బొత్తిగా గౌరవం లేనివాడు. ఉన్నరోజు తిని లేనిరోజు మూడంకెవేసి పడుకోగలవాడు మిన్ను విరిగి మీదపడ్డా తొణకనివాడు.

కుటుంబయ్య భార్య అచ్చం భారతస్త్రీ. భర్తమాటకు ఎదురుచెబితే రౌరవాది నరకాలు తప్పవని నమ్మగల ఆడది. తెలుగు సినిమాలలోని పతివ్రతలను మించిన పతివ్రత. కళ్ళలో జీవం చచ్చిపోయి గాజుకళ్ళలావున్నాయి శరీరంలో కండలూ, ఎముకల్లో మూలిగ కరిగిపోయిన ఆమె ఉదరంలో మరో ప్రాణి జీవంపోసుకుంటున్నది. పిల్లలు చుట్టూచేరి వేధిస్తుంటే ఏమీ అనలేక నీరులేని కళ్ళు వత్తుకుంది.

కుటుంబయ్య తలా ఒకటి వడ్డించి దూరంగా వెళ్ళమని కసురుకుంటున్నాడు. చిన్నపిల్లలంతా గోలగా ఏడుపు ప్రారంభించారు.

అదేసమయంలో అంజిబాబూ, రమాదేవి పళ్ళబుట్టల్తో, బిస్కెట్ ప్యాకెట్లతో ప్ర వే శిం చా రు. వాళ్ల చేతుల్లోని పదార్థాలు చూసి పిల్లలు ఏడుపుమాని వాళ్ళచుట్టూ చేరారు బుట్టెడు అరటిపళ్లూ, నాలుగు బిస్కెట్ ప్యాకెట్లూ క్షణంలో ఎగిరిపోతుంటే అంజిబాబు కళ్ళుపెద్దవిచేసి చూస్తూ నిల్చుండిపోయాడు.

కుటుంబయ్యా, రామసుబ్బమ్మా ఆగంతుకుల్ని విస్మయంగా చూస్తూ నిలబడ్డారు.

“నేను మామయ్యా! అంజిని. ఊరుబోయిన వెంకయ్య కొడుకని!” అన్నాడు అంజిబాబు.

‘‘ఓరి నువ్వంటరా? ఎంత పెద్దవాడివయ్యావు? ఇంతుండేవాడివి, లాగూ చొక్కా లేకుండా’’ అంటూ చేతుల్తో ఎంత వుండేవాడో చూపించాడు కుటుంబయ్య.

“నీకు తెలవదులే. నాకు వేలువిడిచిన మేనమామకు మనవడి వరస అవుతాడు,” అన్నాడుకుటుంబయ్య భార్యతో.

“నిలబెట్టే మాట్లాడుతున్నారేమండీ! రామ్మా! కూర్చో!” అంటూ చింకిచాప పరిచింది రామసుబ్బమ్మ.

అందరూ చాపమీద కూర్చున్నారు.

“ఏమిటి బాబూ! ఇలా దారితప్పి వచ్చావ్?”

“దారితప్పి రాలేదు... దారి వెతుక్కుంటూ వచ్చాం!” అన్నాడు అంజిబాబు. తన జోక్‌కు తనే పగలబడి నవ్వుకున్నాడు.

“ఏమిటి బాబూ! పనిమీద వచ్చినట్టున్నావ్?’’


*With best compliments from*

**SRI METAL INDUSTRIES**

**Manufacturers of : Precision Press Parts, Sheet Metal Products for Electronic Industries.**

**Fabricators of : Medium, Heavy Engineering and Chemical Equipment and Erectors of Cranes.**

***Works:***
**7-1-215/8**, Ameerpet,
Hyderabad-500016.
Phone : 38112 PP

***Office :***
8-3-1027, Srinagar Colony,
Hyderabad-500038.
Phone : 35559

"అవునండీ! మాకు పిల్లలు పుట్టరని డాక్టరు చెప్పేశాడు. నా భార్య ఎవర్నయినా పెంచుకుందాం అని ఒకటే గోల పెడుతోంది. పెంచుకుంటే ఎవరిపిల్లల్నో ఎందుకు పెంచుకోవాలి, మా కుటుంబయ్య బాబాయి పిల్లల్నే పెంచుకుందాం అనిచెప్పి తీసుకొచ్చాను." అని భార్యముఖంలోకి ఎలా వుంది నా ప్లాను అన్నట్టు చూశాడు.

కుటుంబయ్య సంతోషంతో ఉక్కిరి బిక్కిరి అవుతూ భార్యకేసి చూచాడు. అమె ముఖంలో ఎలాంటి భావం కన్పించలేదు. "మొద్దుముఖం!" మనసులోనే భార్యను తిట్టుకున్నాడు.

"ఎంతమంది పిల్లలు కావాలి బాబూ!" అడిగాడు కుటుంబయ్య ఉత్సాహంగా.

రామసుబ్బమ్మ కొంచెం బాధపడినట్టు కన్పించింది.

"తల్లికి పిల్ల భారమా... తరువుకు కాయభారమా!" అన్న సినిమాపాట జ్ఞాపకంవచ్చింది రమకు, రామసుబ్బమ్మ ముఖం చూస్తుంటే. "భారం ఎందుకు కాదు? మొయ్యలేని బరువు ఎవరికైనా భారమే. ఆ బరువు దింపుతామని చెయ్యి చాచినవాళ్ళను తిరస్కరించే శక్తి బరువు మోసేవాడికి వుంటుందా?" అని మళ్ళీ అనుకుంది రమ.

"చూశావంటే? నారుపోసినవాడే నీరుపోస్తాడని నేను అంటూవుంటాను గదూ! ఇప్పుడు చూడు. భగవంతుడే స్వయంగా అంజిని మనదగ్గిరకు పంపించాడు!" అన్నాడు భార్యముఖంలోకిఉత్సాహంగా చూస్తూ కుటుంబయ్య.

రామసుబ్బమ్మ ముఖం ముడుచుకుంది.

"నిశ్రార్ధం? అంజిని పంపించింది భగవంతుడు కాదు పదివేల రూపాయలు," అనాలనిపించింది రమకు.

"నీకు కావాల్సిన పిల్లల్ని తీసుకెళ్ళు బాబూ! మొహమాటం పడకు. నేను పరాయివాణ్ణి కాదు." దొడ్లో పండిన సొరకాయలు ఇస్తున్నట్టు అన్నాడు కుటుంబయ్య.

"నాకెంతమందో ఎందుకు. ఒకపిల్ల చాలు. ఆడపిల్ల కావాలి," అన్నాడు అంజి

"ఆడపిల్లను పెంచుకుంటావా?" ఆశ్చర్యంగా అడిగాడు కుటుంబయ్య.

"అవునండీ! ముందుముందు ఆడపిల్లలకే మంచి భవిష్యత్తు వుంది కనీసం ఛీఫ్ మినిష్టరైనా అవుతుంది ఆడపిల్లయితే," అన్నాడు అంజి

కుటుంబయ్య పిల్లలందర్నీ పిలిపించి పెరేడుచేయించాడు. ఐదేళ్ళ పిల్లను ఎంచుకున్నాడు అంజి.

బేరం కుదిరింది. ఐదువందలిచ్చి పిల్లనుతీసుకు బయలుదేరిన అంజి పదివేలకు అప్పుడే ఐదువందల కోత పడింది. అనుకున్నాడు.


*With the best compliments from :*

NOTA BENE ENTERPRISES,
III-S-30, Lal Bahadur Stadium,
HYDERABAD-500001.
Tel : 37409

REPUTED ELECTRICAL DEALERS

**Products handled :-**

1. Loadster Miniature Circuit Breakers
2. Larsen & Toubro Switch Fuses
3. Crompton Products
4. Eutectic Welding Alloys
5. Essen Deinki Control Components
6. Tenby Products

ఆ పిల్ల జంకుగొంకూ లేకుండా రమ చెయ్యి పట్టుకొని బయలుదేరింది.

"అన్ని బిస్కెట్లూ నేనే తింటాను" గడపదాటగానే. రమకు మొట్టికాయ వెయ్యాలనిపించింది.

రోడ్డుమీద నడుస్తూ నానా అల్లరిచేస్తూంది ఆ పిల్ల. పిల్లకు అంజి 'పదివేలు' అని పేరుపెట్టాడు.

దార్లో కనిపించిన ప్రతివస్తువూ కొనమని మారాం చెయ్య సాగింది పదివేలు విసుక్కుంటే వెళ్ళిపోతానని బెదిరించ సాగింది. అంజిబాబుకూ, రమకూ, నాలుగు తగిలించి తరిమెయ్యాలనిపిస్తుంది. కాని పదివేలు? కోపాన్నీ, విసుగునూ దిగమింగుకుంటూ ప్రేమగా మాట్లాడుతున్నారు.

"ఆ లేస్తుంది!" అన్నది హోటలుదగ్గరకు రాగానే.

హోటల్లో ఆ పిల్ల అడిగిన ప్రతిదీ ఆర్డరు ఇచ్చాడు అంజి అది తింటూవుంటే బాల్-బంతి-బేబీ కథ వినిపించాడు. శ్రద్ధగా విన్నది. బయటకు వచ్చాక ఆ పిల్లకు నేర్పించిన మాటల్ని తిరిగి చెప్పమని అడిగాడు అంజి.

"మరి నాకు కీ యిస్తే చప్పట్లుకొట్టే బొమ్మకోతిని కొనిపెడతారా?" అడిగింది. అంజికి వళ్ళు మండిపోయింది. మొట్టికాయ వెయ్యబోయి ఆగిపోయాడు. "బొమ్మాలేదు గిమ్మాలేదు నడు" కసురుకున్నాడు.

ఆ పిల్ల తిరిగి వెళ్ళిపోతానని పరిగెత్తసాగింది. అంజి పరిగెట్టుకెళ్ళి పట్టుకున్నాడు.

"నేను ఎప్పుడూ నీళ్ళలో పడలేదు. చెరువు కూడా చూళ్ళేదు నువ్వు చెప్పినదంతా అబద్ధం!" అన్నది.

టాయ్ ఎంపోరియమ్‌కు తీసుకెళ్ళి చప్పట్లుకొట్టే బొమ్మ కొని ఇచ్చాడు. బయటకువస్తూ "ఆ కీ రైలుకూడా కావాలి. కొనిపెట్టవా అంజీ!" అని అడిగింది.

"తప్పు? అంజి అనకూడదు. మమ్మల్ని అమ్మా, నాన్నా అని పిలవాలి" రమ మందలించింది.

"ఆ కీరైలు కొనిస్తే పిలుస్తాను," అన్నది పిల్ల మొండిగా.

అంజి నెత్తి బాదుకుంటూ లోపలకు వెళ్ళాడు. రైలు తెచ్చి ఇచ్చాడు

మరోవంద తగ్గింది పదివేలకు అనుకున్నాడు అంజి

అంజీ, రమ, ప్రాక్టికల్‌గా చేసి చూడటానికి బేబీని చెరువుగట్టుకు తీసుకెళ్ళారు.

అంజి పదివేలును నీళ్ళలో ముంచటానికి ప్రయత్నిస్తుంటే ఆ పిల్ల ఎదురుతిరిగి అంజిని నీళ్ళలోకి తోసేసింది. అంజి నీళ్ళలోపడి ఉక్కిరిబిక్కిరి, కొద్దిగా నీరుతాగి ఒడ్డు చేరుకుంటుంటే, ఆ పిల్ల ఒడ్డున నిల్చుని గెంతుతూ, చప్పట్లు కొట్టి పకపక నవ్వింది.


*Opening Shortly*

**GAUTAM HOTEL (P) LTD.**

**(Two Star Hotel)**

**TIRUPATI (A.P.)**

అంజి ఒక్కసారిగా ఆ పిల్లను ఎత్తి నీళ్ళలోకి విసర బోయి భుజాలమీద ఎక్కించుకున్నాడు.

## 20

టేబుల్ క్యాలెండర్‌లో అక్టోబర్ 20 తారీఖు కన్పిస్తూ వుంది. రవి కూర్చుని ఏదో పుస్తకం చదువుకుంటున్నాడు. జగన్నాథం, పది అంతస్థుల మేడ పిట్టగోడమీద నిల్చున్న వాడిలా, కుర్చీలో కూర్చుని వున్నాడు. టెలిఫోన్ మ్రోగుతూంది. అప్పుడే లోపలకు వచ్చిన ఇందిర ఒక్క ఉదుటన వెళ్ళి ఫోన్ అందుకుంది.

"రాంగ్ నంబర్ ! సారీ ?" అని రిసీవరు విసురుగా పెట్టేసి ఉసూరుమంటూ వచ్చి కుర్చీలో కూలబడింది.

బెల్ మోగింది. జగన్నాథం ఒక్కసారిగా వెళ్ళి తలుపు తెరిచాడు. ఒక వృద్ధుడు నిల్చునివున్నాడు.

"లాయర్ రామనాథంగారి ఇల్లెక్కడండీ !" అని అడిగాడు. "తెలియదు," అని తలుపేసి నీరసంగా వచ్చి కూర్చున్నాడు జగన్నాథం ఇంత జరుగుతున్నా తనకేమీ పట్టనట్టు కూర్చుని పుస్తకం చదువుకుంటున్నాడు రవి. రవికి సాక్షులు దొరుకుతారనే ఆశ పూర్తిగాపోయింది.

ఐదునిముషాల తర్వాత మళ్ళీ బెల్ మోగింది. జగన్నాథం ఇందిర ముఖంలోకి చూశాడు. ఇందిర బెల్ విననట్టే కూర్చుండిపోయింది. బెల్ మళ్ళీమళ్ళీ మోగుతోంది. చివరకు ఇందిర విసుగ్గా వెళ్ళి తలుపులు తెరిచింది.

"వచ్చేశారు " వాళ్ళు వచ్చేశారు." ఇందిర అణచుకోలేని ఆనందంతో కేకలుపెట్టింది. జగన్నాథంలేచి ఒక్కపరుగులో గుమ్మం చేరుకున్నాడు ఎదురుగా నిల్చునివున్న యువ దంపతులనూ, బేబీ...బేబీ చేతిలో బంతీ-చూసి జగన్నాథం ముఖం వెలిగిపోయింది సంతోషంతో.

"రండి! రండి!" అతిమర్యాదగా వాళ్ళను ఆహ్వానించాడు.

వాళ్ళంతా వచ్చికూర్చున్నారు. బేబీబంతితో ఆడుకొంటూ వుంది. రవి పుస్తకంమీద నుంచి కళ్ళుఎత్తి ముగ్గుర్నీ మార్చి మార్చి చూస్తున్నాడు. అంజి కొంచెం ఇబ్బందిగా కదిలి "గుర్తుపట్టారా? మీ కేసుగురించి నిన్ననే తెలిసింది. ఈమధ్య మేము ఊళ్లో లేం !" అంటూ అంజి చెప్పుకుపోతున్నాడు.

"మామయ్యకు నమస్కారం పెట్టు తల్లీ ! ఆరోజు నిన్ను నీళ్ళలోనుంచి బయటకుతెచ్చి బతికించింది ఈ మామయ్యే!" అన్నది రమ బేబీని ఉద్దేశించి.

రవి బేబీకేసీ, రమకేసీ మార్చిచూశాడు. ఆ యువకుడు లాగే వున్నాడు ఇతను. కాని ఈ పిల్ల ఆ పిల్లకాదు. ఈ తల్లి ఆ తల్లి కాదు. అనుకున్నాడు రవి. ఇందిరా,


To draw all your requirements of
PAPER, BOARDS, PRINTING INKS, WEDDING INVITATIONS
under one Roof
CONTACT

**BATCHU LINGIAH & SONS**

6, General Bazar, Secunderabad-(A.P.) Phone: 72997 Grams: Newsprint

*Branch at :*

B-12-1062, Jawaharlal Nehru Road, Hyderabad. Phone: 41429

DISTRIBUTORS OF

1. The Arvind Boards & Paper Products Ltd, Bilimora.
   (Mfg. of Quality Kraft Paper, Straw Paper & Straw Boards)
2. Paper & Pulp Conversions Ltd., Poona.
   (Mfg. of 'PAPCO' brand Deluxe Duplex Boards & File Boards)
3. Kesoram Rayon, Calcutta.
   (Mfg. of White & Colour Kesophane Transparent Cellophane Papers)
4. Shree Vindhya Paper Mills Ltd,. Bombay.
   (Mfg. of 'DIAMOND COTE' Art Paper, Chromo Paper, Art Card and Black Centred Art Card)
5. Tribeni Tissues Limited, Bangalore.
   (Mfg. of 'GATEWAY' brand range papers)
6. Coates of India Limited, Madras.
   (Mfg. of Printing Inks)

*Stockists of:*

The Ballarpur Paper & Straw Board Mills Ltd., Ballarshah.

జగన్నాథం సంతోషంగా అంజిని ఏవేవో ప్రశ్నలు వేస్తున్నారు.

రవి లేచి లోపలకు వెళ్ళాడు.

"రవిగారు మమ్మల్ని గుర్తుపట్టినట్లులేదు," అన్నాడు అంజి కొంచెం డీలా పడిపోతూ.

ఇందిరకు రవి ప్రవర్తన అర్థంకాలేదు జగన్నాథానికి రవి మీద కోపంకూడా వచ్చింది.

"దేవుడిలా సమయానికి వచ్చి మమ్మల్ని ఆదుకున్నారు. మీ రుణం జన్మ జన్మలకూ తీరదు." జగన్నాథం అంజి చేతులు పట్టుకున్నాడు.

రవి విసురుగా ప్రవేశించి, రూపాయలకట్టలు అంజి ముందున్న బల్లమీద పడేశాడు. అందరూ తెల్లబోయిచూశారు.

"తీసుకోండి. ఈ డబ్బుకోసమేగా మీరు దొంగసాక్ష్యం చెప్పటానికి వచ్చారు." అన్నాడు రవి ఉద్రేకంగా.

ఒడ్డు కనుచూపుమేరలో చూస్తున్న జగన్నాథానికి, అకస్మాత్తుగా మళ్ళీ నడిసముద్రంలో చిక్కుకున్నట్టనిపించింది.

ఇందిర పిచ్చిదానిలా చూస్తూ వుండిపోయింది.

అంజి కొంచెం గాబరాపడి "మీరు మమ్మల్ని గుర్తుపట్టినట్టు లేదు. మీరు మా బిడ్డప్రాణాలు కాపాడారు, ఆ కృతజ్ఞత మమ్మల్ని మీ దగ్గరకు లాక్కొచ్చింది. మమ్మల్ని మీరు అపార్థంచేసుకున్నారు," అన్నాడు అంజి నొచ్చుకుంటున్నట్టు.

రవి ఒక్కసారిగా బేబీ రెక్క పుచ్చుకుని దగ్గిరకు లాక్కున్నాడు. "చూడమ్మా పాపా! నీకు బోలెడన్ని బిస్కెట్లూ, బొమ్మలూ, మంచిమంచి బట్టలూ కొనిపెడతాను. నిజంచెప్పు. నువ్వు ఎప్పుడైనా చెరువులోమునిగిపోయావా?" అడిగాడు. రవి పిల్లను ఆప్యాయంగా ఒళ్ళో కూర్చోబెట్టుకున్నాడు.

బేబీకళ్ళు మిలమిల మెరిసిపోయాయి. ఆ డబ్బులన్నీ నాకిస్తావా? మరేమో చాలా చాలా బిస్కెట్లూ, బొమ్మలూ కొనుక్కుంటాను." ఆశగా అడిగింది

అంజిబాబుకూ, రమకూ అరిచేతుల్లో చెమట్లుపట్టసాగాయి.

"ఆ డబ్బులన్నీ నీకే నిజంచెప్పు!"

రవిధోరణి చూస్తుంటే ఇందిరకు. చిరాకూ, కోపంవస్తోంది.

"నిజం చెప్పనా? మరేమో నేను - అసలు - ఎప్పుడూ మునగలేదు. అసలు వాళ్ళు అమ్మా నాన్నాకాదు. అంజీ అంజి పెళ్ళాం! వాళ్ళను అమ్మా నాన్నా అని పిలవమని నాకేమో...మరేమో...బోలెడన్ని బొమ్మలూ, బిస్కెట్లూ కొనిచ్చారు," అనేసింది బేబీ.


*Interested in your security through savings* .... ....

**ANDHRA BANK**

**Pays you handsome Interest with Tax Benefits**

Savings Bank, Recurring Deposits; Kiddy Bank Scheme;

Andhra Bank has so many attractive Saving Schemes .... ...

Whatever your Age or Vocation

To make your future safer, and earnings handsome .... ....

With Tax Benefits.

Save for the future, make your money grow with .... ....

**THE ANDHRA BANK LTD.**

Central Office : Sultan Bazar, Hyderabad.

M. V. Subba Rao,
GENERAL MANAGER.

A NON-NATIONALISED BANK IN THE NATION'S SERVICE

అంజి చివుక్కున లేచినిల్చున్నాడు. "క్షమించండి. బుద్ధి గడ్డితిన్నది. ఈరోజుల్లోకూడా మీలాంటి నిజాయితీపరులు వుంటారనుకోలేదు.'' అన్నాడు అంజి సిగ్గుపడుతూ. రమ సిగ్గుతో కుంచించుకుపోతూంది.

ఇందిరా, జగన్నాథం, బల్లుల్లా నీరసంగా కుర్చీలకు అంటుకుపోయారు.

అంజి రవిని ప్రశంసించాడు. సాక్షుల్ని సంపాదించటానికి తనుకూడా ప్రయత్నిస్తానని చెప్పి బయటికి వచ్చాడు. రమ అంజిని బాగా మందలించింది. అనవసరంగా పేరాశకుపోయి చేతిలోవున్న డబ్బు ఖర్చుపెట్టుకున్నందుకు అనవలసిన నాలుగు మాటలూ అన్నది. అంజి అన్నింటికీ మౌనంగా వుండిపోయాడు.

"నాన్నా ! నాకు ఐస్‌క్రీం కావాలి." బేబీ అడిగింది.

అసలే వళ్ళు మండిపోతున్న అంజికి ఆ పిల్లను నాలుగు ఉతకాలనిపించింది.

"ఎవరే నీకు నాన్న ? ఐస్‌క్రీంలేదు, ఏమీలేదు. నోరు మూసుకు పడివుండు." గద్దించాడు అంజి. రమ ఒక మొట్టికాయ కూడా వేసింది, రవిదగ్గర తమ పరువు తీసినందుకు.

అంజి, రమ పిల్లను తీసుకొని సరాసరి కుటుంబయ్య ఇంటికి వచ్చారు.

''ఇదిగో. ఈ తద్దినం మాకు అక్కర్లేదు. నువ్వే వుంచుకో !'' అన్నాడు అంజి

కుటుంబయ్య వెర్రిచూపులు చూశాడు. అతని భార్య పిల్లను దగ్గరకు తీసుకుని వళ్ళంతా నిమరసాగింది, అప్పుడే ఈనిన ఆవు దూడను నాకుతున్నట్టు.

''మా ఐదువందలు మాకుఇచ్చెయ్యండి!" అన్నాడు అంజి.

"ఇంకెక్కడున్నాయ్ ? ఎప్పుడో ఖర్చయిపోయినై," అన్నాడు కుటుంబయ్య.

ఇద్దరూ చాలాసేపు ఘర్షణపడ్డారు. అంజికి, ఈవిషయంలో కుటుంబయ్య దగ్గర తన పప్పులేమీ ఉడకవని అర్థంఅయింది. చేసేదిలేక బయటికి నడిచారు అంజీ, రమ.

ఎలాగయినా నిజమైన సాక్షుల్ని వెదికి పట్టుకొని రవి ప్రాణాలను రక్షించాలని నిర్ణయించుకున్నాడు అంజి. తన నిర్ణయాన్ని భార్యకు చెప్పి, ఎలాగయితేనేం రమను కూడా ఒప్పించాడు.

ఐదేళ్ళ ఆడపిల్లతో యువజంట కనిపిస్తే చాలు, వాళ్ళ దగ్గరకు వెళ్లడం, వాళ్ళపిల్లకు ఎప్పుడైనా నీళ్లగండం తప్పిందేమోనని అడగడం మొదలుపెట్టాడు. కొందరుఅంజిని పిచ్చివాణ్ణి చూసినట్టు చూసి వెళ్ళిపోయారు కొందరు అశుభం

Phone : 662119

Grams : 'RANGARAJ'
Bombay, Andheri.

*With the best compliments from*

## ORGANIC COATINGS PRIVATE LIMITED

**91, Amrut Nagar, Kurla Road, Chakala,**
**Andheri (East), BOMBAY-69 AS**

Manufacturers of
PRINTING INKS, ARTISTS' COLOURS & ALLIED PRODUCTS

పలికినందుకు తిట్టిపోశారు. కొందరు కొట్టటానికి సిద్ధపడ్డారు.

బజార్లో వెతుకుతూ తిరుగుతున్న అంజిని ఒకరోజు ఒక పెద్దమనిషి చొక్కా కాలర్ పట్టుకొని నిలవేశాడు.

"ఏరా ? నా కూతుర్ని ఏం జేశావ్ ? ఇది ఎవర్తె ?" గద్దించాడు పెద్దమనిషి.

అంజి వెర్రిచూపులు చూశాడు.

"ఏయ్ ! మాటలు జాగ్రత్తగా రానియ్ ! ఎవర్తె, గివర్తె అంటే పళ్లు రాలగలవు జాగ్రత్త !" రమ ఎర్రబడిన ముఖంతో చురుగ్గా అన్నది.

"ఏమిటమ్మోయ్ ! మహా పతివ్రతలా ఎగురుతున్నావ్ ? వీడు ముందు నా కూతుర్ని, వితంతువుని, పిల్లతో సహా లేవదీసుకుపోయాడు. వాళ్లను ఏంచేశాడో తెలియదు. ఇప్పుడు నిన్ను పట్టుకున్నాడు."

అంజికి నిజంగానే మతిపోయినంత పనయింది.

"ఏయ్ మర్యాదగా మాట్లాడు. అతను నా భర్త. మాకు పెళ్లయి ఆరు సంవత్సరాలైంది." అంది రమ కళ్ళెర్రజేస్తూ.

"ఏమిటీ ? నీ భర్తా ! నేనంత పిచ్చివాణ్ణేమీ కాదు నువ్వు చెప్పగానే నమ్మటానికి ? గడ్డాలూ మీసాలూ తీసినంత మాత్రంచేత మనిషినే గుర్తుపట్టలేనా ఏమిటి ?" అన్నాడు ఆ పెద్దమనిషి తన ధోరణిలో.

అంజి బుర్రలో ఒక ఆలోచన మెరుపులా తళుక్కుమన్నది. అంజిముఖం విప్పారింది.

"ఏయ్ ! అట్టే వాగకు. నాపేరు అంజిబాబు. ఈమె నా భార్య. రమ. బహుశా నాలాంటివాడే మరొకడు మీ అమ్మాయిని లేవదీసుకుపోయివుంటాడు. మేమూ వాళ్లకొరకే వెతుకుతున్నాం. కనిపిస్తే నీకు అడ్రసు ఇస్తాంలే ! పద రమా !" అంటూ రమచెయ్యిపట్టుకొని ముందుకు నడిచివెళ్ళిపోయాడు.

ఆ పెద్దమనిషి వెళ్లిపోతున్న అంజినే రెప్పార్పకుండా చూస్తూ వుండిపోయాడు. తన కూతుర్ని లేవదీసుకెళ్లింది ఇతను కాదేమోననే అనుమానం వచ్చింది.

## 21

అక్టోబర్ 22వ తేదీ, వెలుగుతున్న దీపంమీద బుట్ట బోర్లించినట్టు ఆకాశంలో మసక వెలుగు మాత్రం మిగిలివుంది. సంధ్య చీకట్లు కమ్ముకుంటున్నాయి.

రవి, ఇందిరా, దుర్ఘటన జరిగిననది ఒడ్డున కూర్చునివున్నారు. రవి ముఖం గంభీరంగావుంది. శరీరంలోని నరాలన్నీ బిగతీసిన వీణతీగల్లా వున్నాయి. ముందు వున్న కంకర రాళ్ళను ఏరి నీళ్ళలోకి విసురుతూ, సుడులు తిరుగుతున్న నీళ్ళకేసి దీర్ఘంగా చూస్తున్నాడు.

"అవును. రవీ! నువ్వు పాపను ఒడ్డుకు చేర్చావు. ఆ


*Deepavali Greetings*
*to all our Valued Customers & Well Wishers*

GOLDEN PRESS

Gowliguda, Hyderabad. Phone : 44338

*Specialists in*

**Carton Printing, Box Making, Varnishing**
**Quality Competitive Promptness**

సమయంలో ఒడ్డున ముగ్గురు వ్యక్తులు కూర్చుని వున్నారు. అందులో ఏ ఒక్కరూ బోటు బోల్తాపడ్డప్పుడు చూడక పోవడం ఆశ్చర్యంగానే వుంది. రజని కేకలు పెట్టలేదా? పెట్టినా ఎవరికీ విన్పించలేదా?" ఇందిర రవిని మాటల్లో దింపే ఉద్దేశంతో అడిగింది.

రవి కంకరరాయి విసర బోతున్న చెయ్యి ఆగిపోయింది. చివ్వున తలెత్తి ఇందిర ముఖంలోకి చూశాడు. అతని కళ్ళు ఆమె కళ్ళలో దేన్నో వెతుకుతున్నాయి.

"పోనియ్! ఒక్క విషయం చెప్పు. రజనికి నిన్ను వివాహం చేసుకోవడం నిజంగా ఇష్టంలేదా? నువ్వు 'చెల్లీ' అని పిలిచి నప్పుడు కొంచెం కూడా బాధపడలేదా? తనకు ఇష్టంలేని పెళ్ళి ముందు ఎందుకు అంగీకరించింది. నీ వంటే ఊళ్లో లేవు గనక తెలియదు. ఆమె ఇన్విటేషన్స్ వేసేంత వరకూ మౌనంగా వుండటానికి కారణం?"

రవి ఓ క్షణం ఆమె ముఖంలోకి తీక్షణంగా చూశాడు. చివుక్కున లేచి నిల్చున్నాడు, "నువ్వుకూడా నన్ను అన్న అనుమానిస్తున్నా వన్నమాట?" అంటూ విసురుగా వెళ్ళ బోయాడు.

ఇందిర అతనిచెయ్యి పట్టుకుంది. "నేను నిన్ను అనుమానిస్తున్నానని ఎలా అనుకుంటున్నావ్ రవీ? నేను లాయర్ని. కోర్టులో వాదించాలి. కనక కొన్ని ప్రశ్నలు వేశాను. నిజంగా నీ మీద నాకు అనుమానమే వుంటే ఈ సమయంలో ఇక్కడ నీ పక్కన వుండేదాన్ని కాదు. ఈ కేసు తీసుకొనేదాన్ని కాదు." అంది ఇందిర బాధపడుతూ.

"నిజంగా నేమ హంతకుణ్ణి. హత్యచేశాను." అన్నాడు విసురుగా చెయ్యి విడిపించు కుంటూ.

"అబద్ధం. నన్నెందుకిలా బాధపెడతావ్?" అంటూ భోరున ఏడ్చింది.

రవి గాబరాగా ఇందిరను దగ్గరకు తీసుకున్నాడు.

ఇందిర ఇంటికి చేరేప్పటికి బాగా ప్రొద్దు పోయింది. రాధాదేవి కాలుకాలిన పిల్లిలా బయటకూ లోపలకూ తిరుగుతోంది. ఇందిర కన్పించగానే ఆమె ఆదుర్దా కోపంగా మారింది.

"ఇంత పొద్దు పోయిందాకా ఎక్కడున్నావ్?"

తల్లి ప్రశ్నకు జవాబివ్వకుండానే త్వరగా లోపలకు వెళ్ళిపోయింది. రాధాదేవి ఇందిర వెనకే లోపలకు వెళ్ళింది.

"సమాధానం చెప్పవేం?"

"ఏం సమాధానం చెప్పాలి?" అన్నట్టు తల్లి ముఖంలోకి విసుగ్గా చూసింది ఇందిర.

"నీ కోసం ఎదురుచూస్తూ బాధపడే తల్లి ఇంట్లోవుందనే

*With best compliments from :*

**KWALITY ICE CREAM**

( Unit Telangana Chemical Industries )

**Now under new management**

**A DREAM WITH CREAM**

***For all Trade enquiries contact :***

**FACTORY :**
**B-3, Co-operative Industrial Estate**
**Balanagar,**
**HYDERABAD-500039.**
Phone : 39111
**Sales Office : 36 L.B. Stadium**
Phone: 38081

**OFFICE :**
**Sri K. Nagabhushana Rao,**
**37-L. B. Stadium,**
**HYDERABAD-500001.**
Phone : 32327

జ్ఞానం నీకు వుందా?" రెట్టించింది తల్లి.

ఇందిర జవాబు చెప్పలేదు.

"నువ్వు ఈ కేస్ వదిలేయ్. అనవసరంగా నువ్వు బాధపడి నన్ను బాధ పెట్టకు."

"నేను ఈ కేసు చేస్తాను చేసి తీర్తానని ఇప్పటికి వంద సార్లు చెప్పాను. మళ్ళీమళ్ళీ ఎందుకు నన్ను వేధిస్తావ్?" అంది ఇందిర చిరాగ్గా.

"ఈ కేసు గెలుస్తాననే అనుకుంటున్నావా?"

"గెలుస్తాను, గెల్చి తీర్తాను."

"ఎలా గెలుస్తావ్? బాల్-బేబీ-కథ నిజమనే అనుకుంటున్నావా,"

"అనుకోవడం ఏమిటి? అది సత్యం. అక్షరాలానిజం!"

"నిజమే అయితే సాక్షులు ముందుకు రావటం లేదేం? రేడియో అనౌన్స్‌మెంటుకూడా ఇచ్చారుగా?"

"అదే అర్థం కావడంలేదు. ఆ సమయంలో మరో స్త్రీ కూడా వున్నదట. ఆమె రవిని నూరేళ్లు చల్లగా బ్రతకమని దీవించింది కూడానట."

రాధాదేవి ముఖకవళికలు మారిపోయాయి. తనలో రేగుతున్న సంచలనాన్ని అణచుకుంటూ "మరి ఆ స్త్రీ ఎందుకు సాక్ష్యం చెప్పటానికి ముందుకు రావడంలేదు." అన్నది.

"అంతా అబద్ధం. కట్టుకథ. నువ్వు అనవసరంగా ఆశలు పెంచుకుంటున్నావ్." మళ్ళీ రాధాదేవి అన్నది ఆవేశంగా.

"ఆమె తప్పక వస్తుందని నాకు నమ్మకం వుంది. రోజూ రేడియో అనౌన్స్‌మెంటు ఇస్తున్నాం. ఒక్క రోజయినా ఆమె వినకపోదు." నూతిలోకి జారిపోతున్నవాడు జారుడు మెట్టు పట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నట్టు అన్నది ఇందిర.

"రాదు, ఆవిడరాదు." అంటూ పరుగులాంటి నడకతో వెళ్లిపోతున్న తల్లిని కళ్లు పెద్దవి చేసుకొని చూసింది ఇందిర.

గదిలోకి వెళ్లి 'లా' పుస్తకాలు ముందువేసుకొని కూర్చుంది. బుర్రకు ఎక్కడంలేదు. తల్లి మాటలే గుర్తొస్తున్నాయి. నిజమే? ఆవిడ రాదేమో? తనకెందుకు వచ్చిన గొడవ అనుకొని మౌనంగా వుండిపోయిందేమో? ఒక వేళ ఆమె కూడా రాకపోతే? రవి, వారం తర్వాత—రవి. ఆ పైకి ఆలోచించలేక తల పట్టుకొని కూర్చుండి పోయింది.

రాధాదేవి మనస్సులో ఘోరమైన పోరాటం జరుగుతోంది. ప్రతీకారం...వాత్సల్యం మధ్య, తను ఇంతకాలం ఎవరి కోసం బ్రతికివుంది, ఎవరి చుట్టూ తన జీవితలతని అల్లి రక్షించటానికి ప్రయత్నించింది. ఎవరిమీద ఎన్నో ఆశలు పెంచుకొని వైధవ్యాన్ని భరించింది? ఇందిరకోసం. తనరక్త

*With the best compliments from :*

# SRI RAMA & CO.,

**4-6-546, Esamiah Bazar,**
**HYDERABAD-500027.**
**Phone : 51828**

**PRINTERS' PROVIDERS & DISTRIBUTORS FOR J. B. A. PRINTING INKS PVT. LTD., MADRAS — DEALERS IN PRINTING MACHINES, CUTTING MACHINES, WIRE STITCHING MACHINES AND COMPLETE ACCESSORIES OF LEAD, LEAD RULES, SPACING MATERIALS ETC.**

మాంసాలను పంచుకొని పుట్టిన ఏకైక సంతానం కోసం! తను తల్లికాదా? తల్లి మనసు తనకు లేదా! బిడ్డ జీవితాన్ని స్వయంగా తనచేతులతో నలిపేసే క్రూరత్వం తనలో వుందా? తన బిడ్డ జీవితం తనచేతిలో వుంది.

భర్తఫోటో ముందుకువెళ్లి నిలబడి దీనంగా చూసింది. మళ్లీ అదే దృశ్యం...అదే గావుకేక...ఆర్తనాదం... అట్టహాసం...చెవుల్ని బద్దలు కొడుతున్నాయి.

ప్రేమకంటే ద్వేషం బలమైంది. ప్రతీకార జ్వాల వాత్సల్యాన్ని కాల్చివేసింది. ఆమె కళ్ళు కణకణ లాడుతున్నాయి. ఆ కళ్ళలో చెమ్మ లేదు. పొగలు చిమ్ముతున్నాయి. కళ్ళలో అగ్ని, గుండెలో అగ్ని, శరీరంలోని అణువణువులో అగ్ని. నిలువెల్లా దహించుకుపోతూంది. భరించరాని ఈ దారుణ బాధనుంచి విముక్తి కావాలి రక్తం కావాలి. రక్తం రగిల్చిన ఈ మంట రక్తంతోగాని చల్లారదు.

బెల్ మ్రోగింది. రాధాదేవి ఈ లోకంలోకి వచ్చింది. వెళ్ళి తలుపులు తీసింది. హిప్పీరావూ, హేమా, రాధాదేవి రూపం చూసి భయపడిపోయారు.

"ఎందుకొచ్చారు?" దాదాపు అరిచినట్టే అంది.

హిప్పీరావూ, హేమా మాట్లాడబోయి పెదవులు కదలక చూస్తూ వుండిపోయారు.

''వెళ్ళిపోండి, వెంటనే వెళ్ళిపోండి." అన్నది రాధాదేవి.

''మేము రిజిష్టరు మారేజ్ చేసుకున్నాం. డబ్బు అయిపోయింది." ఎలాగో అనగలిగాడు హిప్పీరావు.

''ఇక్కడే నిల్చోండి. అంటూ లోపలకెళ్ళి రూపాయలు కట్టలు పట్టుకొని బయటకు వచ్చింది రాధాదేవి.

''డబ్బు తీసుకోండి. నాలుగువేలు. కాశ్మీరు వెళ్ళండి. బాగా తిరిగి ప్రదేశాలు చూసిరండి." అంటూ వాళ్ళ సమాధానం కోసం ఎదురు చూడకుండానే డబ్బు హిప్పీరావు చేతిలో పెట్టింది.

అంత డబ్బు ఒక్కసారి చూసిన హిప్పీరావు సంతోషంతో ఏదో అనబోతుంటే, వినిపించుకోకుండా రాధాదేవి తలుపులు మూసింది.

బయట ఏదో గొడవ జరుగుతున్నట్టనిపించి, గదినుంచి బయటికి వచ్చిన ఇందిరకు రాధాదేవి హాల్లో ఎదురైంది. తల్లి రూపం ఇందిరకు కూడా ఆశ్చర్యాన్ని కలిగించింది. తనకోసమే ఆమె చాలా బాధ పడుతున్నదని భావించింది.

"ఎవరమ్మా వచ్చింది?" అడిగింది ఇందిర.

"ఎవరోలే! నీకు తెలియదు." అంటూ గదిలోకి వెళ్ళి దభాల్న తలుపులు వేసుకుంది.

*With best compliments from*

**BIOLOGICAL EVANS LIMITED**

AGRA — BOMBAY – CALCUTTA — HYDERABAD — LUCKNOW — PATNA

ఇందిర మూసిన తలుపులకేసి ఓ క్షణం చూసి నిట్టూర్పు విడిచింది.

## 22

"నిజం చెప్పు, ఆ ముసలాయన కూతుర్ని లేవదీసుకొని వచ్చింది నువ్వేనా?'' రమ అంజిబాబుని నిలదీసి అడిగింది.

ఆతను తెల్లముఖం వేశాడు.

''మాట్లాడవేం?" గద్దించింది.

''నాకేం తెలియదు "

"అబద్ధం. నువ్వే చేసి వుంటావు ఆ పని. అన్నీ దొంగ వేషాలే," అన్నది రమ అంజి ముఖంలోకి అనుమానంగా చూస్తూ.

"పెళ్ళాన్నే పోషించలేని నాకు మరో ముండ కూడా ఎందుకు?" అన్నాడు.

రమ మూతి సున్నా చుట్టింది. అంజిబాబు తన నిర్దోషిత్వాన్ని రుజువుచేసుకోవడానికి అనేకవిధాల ప్రయత్నించి చివరకు రమను ఒప్పించాడు. అంజిబాబూ, రమా, ఏమయినా సరే రవిని రక్షించాలని నిశ్చయించుకున్నారు. సాక్షులకోసం గాలించటం మొదలుపెట్టారు.

అంజిబాబు జ్యోతిష్కుని వేషం వేసుకొని ఊరిబయట చెట్టు కింద కూర్చున్నాడు. భార్య పక్కనే కూర్చుంది. స్త్రీలు, ముఖ్యంగా, ప్రకటనలో ఇచ్చిన వయస్సు. శరీర సౌష్టవం గల స్త్రీలు చేతులు చూపించుకోవడానికి వచ్చినప్పుడల్లా, వాళ్ళ అమ్మాయికి నీళ్ళ గండం తప్పిందని చెప్పసాగాడు. కొందరు తిట్టారు. కొందరు తమకు పిల్లలే లేరని చెప్పారు. కొందరు ఆడపిల్లలు లేరన్నారు. ఒకామె మాత్రం తనకు పిల్లలు లేరనీ, తన చెల్లెలి పిల్లకు నీళ్ళ గండం తప్పిందనీ చెబుతూ బాల్-బేబీ-కథ చెప్పింది.

అంజి సంతోషంతో ఉక్కిరి బిక్కిరై పోయాడు. "మీ అక్కా చెల్లెళ్ళ రేఖలు మారిపోయాయి. మీ చెల్లెలి చెయ్యి చూస్తేగాని, మీ భవిష్యత్తు గురించి చెప్పలేను" అన్నాడు అంజి.

"మా చెల్లెలు ఎక్కడ వుందో తెలియదు. పిల్లతో సహా ఎవడ్నో తీసుకొని లేచిపోయింది." అన్నది ఆ స్త్రీ.

అంజి ఉత్సాహం అంతా నీటిలో వేసిన ఉప్పుగడ్డలా కరిగిపోయింది.

జ్యోతిష్యానికి సంబంధించిన పుస్తకాలు విసిరికొట్టి అంజి లేచి నిలబడ్డాడు.


# సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రజలకీ, ప్రదేశాలకీ సమీపంగా వుండే బ్యాంక్

**1100 శాఖలకు పైగా భారతదేశంలో వున్నవి**

వివిధ రకాలైన బ్యాంకింగ్ వ్యవహారాలను అందజేస్తున్నది

**జంటనగరాలలోని శాఖలు**

| | | | |
|---|---|---|---|
| 1. | హైదరాబాద్ * | 6. | మోండా |
| 2 | బేగం బజార్ * | 7. | ముషీరాబాద్ * |
| 3. | చార్ మినార్ | 8. | నాంపల్లి * |
| 4. | ఫతేమైదాన్ * | 9. | సికిందరాబాద్ * |
| 5. | ఖైరతాబాద్ | 10. | సీతాఫల్ మండీ |

* సేఫ్ డిపాజిట్ లాకర్లు లభిస్తున్నవి.

## సర్వదా సెంట్రల్ బ్యాంక్‌నే సమీపించండి

**ఎన్. రామప్రియన్**
ఏడిషనల్ డివిజనల్ మేనేజర్
హైదరాబాద్ డివిజన్

**వి. ఎమ్. గోపాలస్వామి**
జోనల్ మేనేజర్
సదరన్ జోన్

## 23

రవీ, ఇందిరా పార్కు బెంచీమీద కూర్చుని వున్నారు. గడువు ఇంకా మూడు రోజులు మాత్రమే వుంది. రవి చాలా విచారంగా వున్నాడు. మనిషి బొత్తిగా కృంగిపోయాడు.

శిక్షపడుతుందని కాదు అతని బాధ. లోకం తనను అపరాధిగానే గుర్తిస్తుందని అతని బాధ. స్త్రీ హత్యా అపరాధాన్ని నెత్తికి ఎత్తుకొని కళ్ళు మూయాల్సి వస్తుందని ఆవేదన.

ఇందిర అతన్ని మాటల్లో దించటానికి వ్యర్థప్రయత్నం చేస్తోంది.

"ఒక పాట పాడనా రవీ?" అడిగింది ఇందిర.

రవి ఆమె ముఖంలోకి చూస్తూ విరిగిన పాలలాంటి నవ్వు నవ్వాడు.

ఇందిర పాట ముగించి ఒక్కసారిగా వెక్కి వెక్కి ఏడ్వ సాగింది చేతులతో ముఖం కప్పుకొని.

"ఏమిటి ఇందూ ఇది? ధైర్యంగా వుండాలి. ఇలాంటి పరిస్థితుల్లోనే మనిషి అసలు రూపం బయటపడుతుంది. రెండురోజుల్నుంచి నువ్వు ఇంటికి కూడా వెళ్ళలేదు. మీ అమ్మగారు ఎంత బాధపడుతున్నారో!'' అన్నాడు రవి ఇందిరను ఆవేశంగా హృదయానికి హత్తుకొని.

"ఇంకా మూడురోజుల గడువుంది. నా మాటవిని నువ్వు ఇంటికి వెళ్ళిపో. నన్ను ఈ మూడు రోజులూ వంటరిగా వదలేయ్. నన్ను మర్చిపోవడానికి ప్రయత్నించు." అన్నాడు రవి ఆర్ద్ర కంఠంతో.

శరీరంలోంచి ఎవరో బలవంతంగా శక్తిని లాగేస్తున్నట్టు బాధపడుతున్నది ఇందిర శరీరంలోని నరాల్ని ఎవరో పురిపెడుతున్నట్టు విలవిల లాడిపోతున్నది.

"ఇందిరా! ఏమిటి అలా అయిపోతున్నావ్? ఇటుచూడు. నా ముఖంలోకి చూడు. ఈ మూడు రోజులూ, నువ్వు సంతోషంగా కన్పించి, నన్ను సంతృప్తిగా బ్రతకనివ్వు." అన్నాడు రవి.

"లే! చూడు! ఎవరో వస్తున్నారు! పార్కులో కూర్చొని ఇలా వెక్కి వెక్కి ఏడిస్తే బాగుండదు."

"ఈ మూడురోజులైనా నీతో వుండనియ్ రవీ!" దీనంగా అడిగింది ఇందిర.

రవి నవ్వాడు...అదే విరిగిన పాలలాంటి నవ్వు... పెదవులమీద కన్పించి ఇట్టే విలీనం అయిపోయింది.

"సినిమాకు వెళ్దామా?" అన్నాడు రవి ఇందిర చేతిని అందుకుంటూ.

సినిమానుంచి బయటికి వస్తూ రవి ఓ యువజంటను చూశాడు. పోల్చుకున్నాడు. గబగబా ముందుకు జనాన్ని


కేశవర్ధిని

పొడవైన, కాంతివంతమైన ...
మరియు పట్టువలె మెత్తని జుత్తుకి



కేశవర్ధిని షాంపూ

సువాసనలు విరజిమ్మే మృదువైన జుత్తుకి







కేశవర్ధిని ప్రొడక్ట్సు
ఆర్కాట్ రోడ్
మద్రాసు - 600087

తప్పించుకుంటూ నడిచాడు. "ఇందూ! వాళ్ళే మనకు కావాల్సిన వాళ్ళు" అన్నాడు ఉద్వేగంతో.

రవీ, ఇందిరా, జనాన్ని తప్పించుకొని రోడ్డుమీదకు వచ్చేప్పటికి వాళ్ళిద్దరూ టాక్సీ ఎక్కుతూ కన్పించారు టాక్సీ బయలుదేరింది. రవి టాక్సీ నంబరు నోట్ చేసుకున్నాడు. పక్కగా వెళ్తున్న టాక్సీ ఆపి, ఆ యువజంట ఎక్కిన టాక్సీని వెంబడించసాగారు. ఫర్లాంగు దూరంలోనే ప్రకాశ్ కారు రెండు టాక్సీలకూ మధ్య వుంది. దూరంనుంచి ఇదంతా చూస్తున్న ప్రకాశం కార్లో బయలుదేరాడు.

చౌరాస్తాలో టాక్సీ దాటిపోయింది. కారు కూడా దాటిపోయింది. రవి కూర్చున్న టాక్సీ రెడ్‌లైట్ చూసి ఆగిపోయింది.

తర్వాత ఎంత వెదికినా ఆటాక్సీ ఎటు పోయిందో తెలియలేదు. టాక్సీ నంబరు వుంది కనుక తెల్లవారి టాక్సీ డ్రైవర్ ద్వారా వాళ్ల ఆచూకీ తెలుసుకోవచ్చుననే ఆశతో ఇద్దరూ తేలికపడ్డారు.

బేగంపేట స్టేషన్ దరిదాపుల్లో ఆ టాక్సీ తిరిగివస్తూ కన్పించింది. రవి తన టాక్సీ ఆపించి దిగి, ఎదురువస్తున్న టాక్సీని ఆపాడు. ఆ జంట ఎక్కడ దిగారని వాకబు చేశాడు. ఎయిర్‌పోర్టులో దిగారని చెప్పాడు టాక్సీ డ్రైవరు.

రవి టాక్సీని ఎయిర్‌పోర్టుకు పోనివ్వమన్నాడు. ఇందిరా, రవీ ఆత్రంగా దిగి లోపలకు వెళ్ళారు. పది హేను నిముషాల ముందే విమానం వెళ్ళిపోయిందని తెలిసి రవి స్థాణువులా నిలబడిపోయాడు.

ఇందిరకు ఒక ఉపాయం తట్టింది. విమానంలోకి అనౌన్స్‌మెంటు ఇప్పించి వాళ్ళిద్దర్నీ తిరిగివచ్చే ఫ్లయిట్‌లో రమ్మని కోరుకుందాం అన్నది. రవి మాట్లాడలేదు. ఇందిర ఎయిర్‌పోర్టు అధికారులతో మాట్లాడుతూవుండగా మైక్‌లో "పది హేను నిముషాల క్రితం బయలుదేరిన విమానం కూలిపోయింది. ప్రయాణీకులు ఎవరూ బ్రతికే అవకాశంలేదు," అని వినిపించింది.

ఇందిరా, రవీ పిచ్చివాళ్లలా ఒకరి ముఖంలో ఒకరు చూసుకుంటూ నిలబడిపోయారు. అలా ఎంతసేపు నిలబడ్డారో వారికే తెలియదు.

ఇద్దరూ టాక్సీలో కూర్చున్నారు. ఎవరికీ మరొకరితో మాట్లాడే ధైర్యంలేదు. నిండుకుండల్లా కూర్చున్నారు. ఏ క్షణంలోనైనా బద్దలుకావచ్చు అన్నట్టు వున్నారు.

టాక్సీ ఇందిర ఇంటిముందు ఆగింది. "రవీ! ఒక్కసారి దిగు, మా అమ్మను పరిచయం చేస్తాను." అన్నది ఇందిర దుఃఖంతో పూడుకుపోయిన కంఠాన్ని బలవంతంగా పెగుల్చుకుంటూ.

*Hearty Diwali Greetings from*

**VENKATESH PAPER MART**

WHOLESALE DEALERS IN PAPER & BOARDS
IN ALL VARIETIES ON MOST COMPETITIVE RATES

**4-6-546, Esamiah Bazar, Hyderabad-500027**
Phone : 5 1 8 2 8

రాధాదేవి ఇందిర కోసం ఎదురుచూస్తూ వాకిట్లోనే నిలబడివుంది. రవి కారు దిగడంచూసి రాధాదేవి ఒక్క ఉదుటన లోపలకు పరిగెత్తుకెళ్ళి గది తలుపులు వేసుకుంది. అది చూసి ఇందిర విస్మయంచెందింది. రవిని డ్రాయింగ్ రూంలో కూర్చోబెట్టి తలుపులు కొట్టింది. జవాబులేదు. కొంచెంసేపటికి వెక్కిళ్ళు విన్పించాయి. తన తల్లి నిద్రపోతుందనీ, ఆరోగ్యం బాగాలేదనీ, అందుకే లేపలేదనీ చెప్పింది రవితో క్షమాపణ వేడుకుంటూ. రవి లేచి వెళ్ళిపోయాడు. ఇందిర గదిలో బట్టలు మార్చుకుంటూ వుండగా, రాధాదేవి సుడిగాలిలా ప్రవేశించింది. ఇందిరకు తలెత్తి చూడాలనిపించలేదు .

"ఏమిటి నీ ఉద్దేశం? నేను బతకాలనా చావాలనా? రెండు రోజుల్నుంచీ ఇంటికి రాకపోతే నేనేమయిపోతాననుకున్నావు? నువ్వు కడుపులో పడినప్పటినుంచీ ఎన్నికష్టాలు అనుభవించానో, ఇంతవరకూ ఎందుకు బతికివున్నానో ఎప్పుడైనా ఆలోచించావా? అది నీకోసమే...కానినువ్వు..." ఆపైకి మాటలు పెగల్లేదు.

ఇందిర తల్లి ముఖంలోకి చూసింది. కళ్ళు పీక్కుపోయి కొత్త వ్యక్తిలా కన్పించింది. జాలివేసింది.

"క్షమించమ్మా !" అనిమాత్రం అనగలిగింది.

తల్లి ఇద్దరికీ అన్నం వడ్డించింది. ఇందిర ముందు నోట్లో ముద్దపెట్టుకుంటేగాని తాను ముద్దకలపను అన్నది రాధాదేవి ఇందిర ముద్ద నోట్లో పెట్టుకోబోయింది భోరున ఏడ్చింది. చేతిలో ముద్ద పళ్ళెంలో పడిపోయింది.

"ఎలా తినమంటావమ్మా ? మరి రెండు రోజుల్లో నా జీవితానికి అంత్యక్రియలు జరగబోతుంటేను ?" అంది ఏడుస్తూ ఇందిర.

రాధాదేవికి వెన్నెముకలో ఏదో జరజర పాకినట్టయింది.

"ఏమిటే ఆ మాటలు !" అన్నది తల్లి.

"మేము వెదుకుతున్న సాక్షులు విమాన ప్రమాదంలో చచ్చిపోయారు." అంది ఇందిర వెక్కిళ్ళ మధ్యలో.

ఆ మాట వినగానే రాధాదేవి ముఖం నల్లగా మారిపోయింది. చచ్చిపోయారా ? వారి చావుకు తనే కారణం. తను ఇద్దరి నిండుప్రాణాలు తీసింది. అకస్మాత్తుగా చలి జ్వరం వచ్చినట్టు శరీరం వణకసాగింది. లేచి పడబోయి నిలదొక్కుకుని గదిలోకివెళ్ళి తలుపులు బిగించుకున్నది.

"భగవాన్ ! ఎందుకు నన్ను ఇన్ని విధాల శిక్షిస్తావ్ ? నేనేం తీరని పాపం చేశాను ? చివరకు హంతకురాల్ని కూడా చేశావా ? ఒకవైపు కడుపుకోత ... మరోవైపు భర్తకు జరిగిన అన్యాయానికి ప్రతీకారం ... ఏదీ తేల్చుకో


# GAUTAM ROLLING MILLS

Industrial Estate,
Moula Ali, SECUNDERABAD

లేక సతమతమౌతున్న నా నెత్తిమీద మరో దారుణ అపరాధాన్ని మోపావా ? ఇంత దారుణ వేదన నేను భరించ లేను. ఆశ్రయంకొరకు వచ్చిన వాళ్ళను ఇంటినుంచి తరిమేశాను. నేను పాపిని. రెండు ప్రాణాలు తీసిన ఘాతకిని క్షమించు భగవాన్." అంటూ వెక్కి వెక్కి ఏడుస్తూంది.

తల్లివెనకే వచ్చి మూసిన తలుపుల దగ్గిర నిలబడి పోయిన ఇందిరకు తను నిల్చున్న భూమి దగాచేస్తున్నట్టని పించింది. తనలో శక్తిని భూదేవి లాగేస్తున్నట్టు, తలుపులకు జారబడిపోయింది.

వారిద్దరి చావుకూ తన తల్లే కారణమా ? ఆమె వాళ్ళను ఇంటికి రాకుండా తరిమేసిందా ? అంటే మొన్నటిరాత్రి ఇక్కడకు వచ్చిన వాళ్ళు, వాళ్ళే నన్నమాట ! దానికి కారణం వాళ్ళని దూరంగా వుంచే ప్రయత్నం అన్నమాటే. అంటే వాళ్ళు తన తల్లికి తెలుసు. తను వెయ్యికళ్ళతో ఎదురుచూస్తున్న సాక్షులు వాళ్ళేనని కూడా తెలుసు. తన జీవితం, తన భవిష్యత్తు తన సర్వస్వం వాళ్ళ చేతుల్లోనే వుందని తెలుసు. అయితే ఆ మూడో మనిషి ఎవరై వుంటారు ? ఎవరై వుంటారో తట్టగానే ఇందిర బుర్ర పని చెయ్యడం మానేసింది కొద్ది క్షణాలపాటు.

"ఓ భగవాన్ ! ఏమిటీ దారుణం ? నా తల్లి హృదయం ఇంత పాషాణమా ? తన బిడ్డ జీవితాన్నే తన చేతుల్తో నలిపివేసే రాక్షసా ?" మాటలు పైకిరాలేదు. మనస్సులోనే అనుకుంది.

అవును ! రవిని దీవించిన వ్యక్తి తన తల్లే ! సందేహం లేదు. అందుకే రవిని చూసి లోపలకు పరుగెత్తుకెళ్ళింది. రవిని నూరేళ్ళు బతకమని దీవించిన ఆమెలో ఇంత క్రూరత్వం ఎలా ప్రవేశించింది ? ప్రతీకారం కావాలా ? అంటే తన తల్లి రవిమీద పగపటిందా ? అంటే...అంటే... తన తండ్రిహత్యకూ రవికీ సంబంధం వుందా ? అదెలా సంభవం ? నిండాపాతికేళ్ళులేని రవి ఇరవై ఏళ్ళనాడు తన తండ్రిని ఎలా చంపుతాడు ? జగన్నాథం ... అసంభవం ... జగన్నాథం మనస్సున్న మనిషి. అతను హత్యచెయ్యడం ఏమిటి ? తల బద్దలైపోతుంది. తలలో నరాలు చిట్లటానికి సిద్ధంగా వున్నాయ్. లేచేశక్తి లేదు. ఏదో మత్తు కమ్మేస్తోంది.

అకస్మాత్తుగా తెలివి వచ్చింది ఇందిరకు. గోడ గడియారం ఐదు కొట్టింది.

స్నానంచేసి బట్టలు వేసుకొని బయలుదేరింది.

"ఇంత పొద్దుటే ఎక్కడికే ?" రాధాదేవి ఎదురుగావచ్చి అడిగింది.


**Phone : 74386**
**Resi : 74383**

**Grams : 'FANCY PAPER'**
**Secunderabad**

***With best Compliments from :***

*

# GOLI ESWARAIAH

**Dealers : Paper, Boards and Printing Materials.**
**General Bazar, SECUNDERABAD- A. P.**

ఇందిరకు అమె మానవరూపంలో వున్న పిశాచిలా కన్పించింది. ఏవగింపుగా ముఖం తిప్పుకుంది. జవాబివ్వకుండా బయటికి నడిచింది.

ఉదయం జగన్నాథం లేచి వరండాలోకి వచ్చాడు. వరండాలో ఈజీ ఛైర్‌లో రవి కళ్ళుమూసుకొని పడుకొని వున్నాడు. రాత్రి బట్టలు మార్చలేదు. బూట్లుకూడా విప్పలేదు. రాత్రంతా అలా ఆ వరండాలోనే కూర్చుని వున్నాడని తెలుసుకున్న ఆ తండ్రి హృదయం తల్లడిల్లిపోయింది దగ్గరకువెళ్ళి రవి భుజంమీద చెయ్యివేశాడు. రవి బద్ధకంగా, పెద్ద జబ్బులో వున్న వాడిలా కళ్ళు తెరిచాడు. తండ్రీ కొడుకుల కళ్ళు కలుసుకన్నాయి. జగన్నాథం కళ్ళలో నీరు గిర్రున తిరిగింది. రవి కళ్ళలో ఎలాంటి భావంలేదు. ఖాళీగా గాజు కళ్ళలా వున్నాయి.

అప్పన్న కాఫీ తెచ్చి ఇచ్చాడు. ఇద్దరూ మౌనంగా కాఫీ త్రాగారు.

"ఏమైనా తెలిసిందా ?" అడిగాడు జగన్నాథం.

తెలిసింది అన్నట్టు తల ఊపాడు రవి. జగన్నాథం ముఖం వికసించింది. ప్రశ్నలమీద ప్రశ్నలు కురిపించాడు.

రాత్రి జరిగింది వినిపించాడు రవి. జగన్నాథం కళ్ళలో ఏదో అనుమానం ... ముఖంలో కోపం ... చూసి రవి తల దించుకున్నాడు.

బాల్ - బేబీ - కథ వట్టి కట్టుకథ. పైగా సాక్షులు దొరకడం, విమాన ప్రమాదంలో చనిపోవడం హాస్యాస్పదంగా వుంది. కోర్టులో ఈ విషయం చెప్పి ఇంకా నవ్వులపాలు కావాల్సిందే ! ఇంతకాలం అబద్ధం చెప్పి తన కొడుకు తనను మోసగించాడు. వాడే రజనిని చంపి వుంటాడు !

జగన్నాథం ఒక్కసారిగా లేచి లోపలకు వెళ్ళాడు. చేత్తో రైఫిల్ పట్టుకొనివచ్చిన తండ్రికేసి రవి విస్మయంగా చూశాడు రవి. జగన్నాథం కళ్ళు కర్రగా వున్నాయి.

"నిజం చెప్పు ! నువ్వు హత్యచేశావా లేదా ? చేశాననే చెప్పు. నీ కట్టుకథలు ఇక నేను నమ్మను. నేను నా చేత్తోనే నిన్ను శిక్షిస్తాను. కోర్టులో మన గురించి హాస్యకథలు చెప్పుకోవడానికి అవకాశం ఇవ్వను. ఆఖరు నిముషంలోనైనా నిజం చెప్పు." ఉద్రేకంగా అన్నాడు రైఫిల్ గురిపెట్టి.

రవి ఒకసారి తండ్రి కళ్ళలోకి జాలిగా చూశాడు. "అవును, నేను రజనిని చంపాను, నేను హంతకుణ్ణి. నేను నిజం చెబుతున్నాను. నన్ను చంపండి. సందేహించకండి."

"అబద్ధం. రవి హంతకుడు కాడు. రవి చెప్పింది కట్టుకథకాదు, సత్యం, నగ్నసత్యం. ఇద్దరు సాక్షులూ చచ్చి


*With best compliments*

*from*

COATES OF INDIA LIMITED

Printing Inks Manufacturers

MADRAS

పోయారు. కాని మూడో వ్యక్తి ఇంకా బ్రతికే వుంది. ఆమెను నేను చూశాను. ఈ ఊళ్లోనే వుంది," అప్పుడే ప్రవేశించిన ఇందిర గబగబా చెప్పేసింది.

జగన్నాథం రైఫిల్ దూరంగా పడేశాడు. ఇందిర దగ్గిరకువచ్చి రెండు చేతులూ పట్టుకున్నాడు.

"మరోసారి చెప్పుతల్లీ, ఆ చల్లనిమాట - నా రవి హంతకుడుకాడని మరోసారి చెప్పు. రవికి ఉరిశిక్షపడ్డా సహించి బతగ్గలను. కాని వాడు హంతకుడని నమ్మిన మరుక్షణం నేను వుండను. మూడో వ్యక్తి ఈ ఊళ్లోనే వుందా ? నువ్వు చూశావా ? ఎక్కడ వుంది ? ఎవరామె ?" గుక్క తిప్పుకోకుండా ప్రశ్నలవర్షం కురిపించాడు జగన్నాథం.

"ఆమె ఎక్కడో లేదు- మా యింట్లోనే వుంది. ఆమె మా అమ్మ," అని సిగ్గుతో తలవంచుకుంది ఇందిర.

జగన్నాథం, రవీ, చేష్టలుడిగి నిల్చుండిపోయారు.

"మరి ఇంతకాలం ఎందుకు చెప్పలేదు ?" జగన్నాథం పూర్తిగా ఆశ్చర్యంనుంచి కోలుకోకుండానే ప్రశ్నించాడు.

"నాకు ఈ విషయం రాత్రి తెలిసింది."

"ఎంత చల్లటిమాట చెప్పావు తల్లీ, ఇక నా రవికి ఏ ప్రమాదమూలేదు. పదరా రవీ ! ఆమెను వెళ్లి కలుసుకుందాం," అన్నాడు జగన్నాథం.

"రవిని వెళ్ళనివ్వండి. మనం ఇక్కడే వుందాం ! కారణాలు అడగవద్దు. వెళ్ళు రవీ !" అంది ఇందిర.

రవి కారు తీసుకొని వెళ్ళిపోయాడు.

ఆ ఇంటి గడపలో కాలుపెడుతున్న రవి గుండెలు వేగంగా కొట్టుకున్నాయ్. బెల్ నొక్కాడు. తలుపులు తెరుచుకున్నాయ్. వాకిట్లో రవిని చూసి రాధాదేవి తోకమీద నిల్చున్న నాగును చూసినట్లు బెదిరిపోయింది.

"నమస్కారం అమ్మా ! నన్ను గుర్తించారా ?"

"ఎవరు నువ్వు ?'' కంఠంలో కసి.

"నేనమ్మా రవిని. ఆనాడు నన్ను మీరు దీవించారు ... అదే ఆ లేక్ ఒడ్డున."

"నీకేమన్నా పిచ్చా ? ఏ లేక్ ? ఏ ఒడ్డు ? నేను నిన్ను దీవించడం ఏమిటి ?" కళ్ళలో పగ బుసలుకొట్టింది.

''అమ్మా ఆ రోజు నన్ను నూరేళ్ళు వర్ధిల్లమని దీవించారు. బాగా జ్ఞాపకం చేసుకోండి."

''నాకేం తెలియదు. వెళ్ళిపో ! నిన్నెప్పుడూ నేను చూడలేదు."

రవి రాధాదేవి కళ్ళలోకి చూశాడు. ఆమెకు జ్ఞాపకం చెయ్యడం అనవసరం అని అర్థం చేసుకున్నాడు. నిద్రపోతున్న వాడిని లేపగలం. కాని నిద్ర నటిస్తున్నవాణ్ణి


# ఇంప్‌కాప్స్
# ప్రాచీన సాంప్రదాయము—ఆధునిక సాంకేతిక విజ్ఞానము సంధించిన క్షేత్రము



ఇంప్‌కాప్స్ సాటిలేని దేశీయ వైద్యుల సహకార సంస్థ. ఇది పురాతన గ్రంథ సూత్రములను పాటించుచు నాణ్యతలను ప్రతి ఘట్టమునందు నిపుణులచేత పరిశీలింపజేయుచు ఆయుర్వేద, సిద్ధ, యునానీ ఔషధములను తయారుచేయుచున్నది. ఇంప్‌కాప్స్ ఉత్పత్తి చేసిన ప్రాచీన ఔషధములకు ఆధునిక యంత్రముల ఉపయోగమువల్లను, ప్యాకేజింగు పద్ధతులవల్లను, ఆధునిక రూపకల్పనము కలుగుచున్నది. ఇంప్‌కాంప్స్ ఔషధులపైన నిరంతర పరిశోధనలు సాగిస్తూ ప్రాచీన ఔషధముల పునర్జీవనమునకు కృషిచేస్తూ యున్నది.

సిసలైన ఆయుర్వేద, సిద్ధ, యునానీ ఔషధముల నిలయము

impcops

ఇంప్‌కాప్స్ ఔషధములు అన్ని ప్రముఖ ఔషధాలయములలోను దొరుకును.

ఇండియన్ మెడికల్ ప్రాక్టీషనర్స్ కో ఆపరేటివ్ ఫార్మసీ అండ్ స్టోర్సు లిమిటెడ్
అడయారు - మద్రాసు 20

రీజినల్ ఆఫీసు : తాడేపల్లి పోష్టు గుంటూరు జిల్లా. ఫోను : 7306 ● సేల్సు డిపో : 27/16/71, బిసెంటు రోడ్, గవర్నరుపేట, విజయవాడ-2, ఫోను : 6285 ● సేల్సు డిపో : వైశ్య హాస్టల్ బిల్డింగ్సు, వీరసావర్కార్ రోడ్, హైదరాబాద్-27.

maa/IMP/961/M Tel

లేపడం ఎపరీతరం ? ఆమె ఎందుకో కావాలనే ఏమీ ఎరగనట్టు నటిస్తోంది. ఆమె ఎందుకో తనను ద్వేషిస్తోంది. బహుశా ఇందిర తనను ప్రేమించడం ఆమెకు ఇష్టం లేదేమో. అందుకే తన మీద అంత కసి! రవి గిర్రున వెనక్కు తిరిగాడు.

రాధాదేవి అలా వెళుతున్న రవిని చూస్తూ నిల్చుంది. కళ్ళలో నీరు తిరిగింది. ''బాబూ!'' అని ఏదో అనబోయి పమిటికొంగు నోట్లోకుక్కుకొని లోపలకు పరిగెత్తింది.

భర్త ఫొటో ముందు నిల్చుంది. ఆమె కళ్ళముందు ఇరవై సంవత్సరాలనాటి అదే దృశ్యం.

''నిలబడతాను. నిలబడి తీరతాను. మరో రెండురోజులు నాకు ఆ బలాన్ని ప్రసాదించు,'' అంటూ భర్త ఫొటోకి నమస్కరించింది.

## 24

యంత్రంలా నడిచివస్తున్న రవిని చూసి విషయం అర్థం చేసుకున్న ఇందిరకు తను కూర్చున్న కుర్చీ భూమిలోకి దిగిపోతున్నట్టనిపించింది.

"ఏమయిందిరా బాబూ! ఎందుకు అలా వున్నావ్? ఆమె ఏమంది ?" అడిగాడు జగన్నాథం.

"లాభంలేదు నాన్నా! ఆమె నన్ను గుర్తించదల్చుకోలేదు. కారణం ఏదన్నా కానియ్. నన్ను ఆమె చాలా ద్వేషిస్తోంది," అన్నాడు రవి.

జగన్నాథం ఇక అక్కడ నిల్చోలేకపోయాడు. బయటికి వెళ్ళిపోయాడు.

అప్పుడే ప్రాణంపోయిన శవంలా కళ్ళప్పగించి చూస్తూ కూర్చున్న ఇందిర దగ్గిరగా వచ్చి రవి నిల్చున్నాడు.

"ఇందిరా! నా కోరిక ప్రామిస్ చేస్తావా ? చావబోయే మనిషి కోరే ఆఖరు కోరిక! తీరుస్తావు గదూ!" ప్రాధేయపూర్వకంగా అడిగాడు.

ఇందిర చివ్వున తలెత్తి రవిముఖంలోకి చూసింది. ఉద్రేకంగా రవి చెయ్యి గట్టిగా పట్టుకుంది. "చెప్పు రవీ! నీ కోరిక ఏదైనా సరే తప్పక తీరుస్తాను. అంతకంటే నేను కోరుకొనేది ఏమీలేదు." ఈ క్షణంకోసమే ఎదురుచూస్తున్న దానిలా అన్నది.

రవి ఆలోచిస్తూ నిలబడ్డాడు. ముఖం గంభీరంగా మారింది. గవదల ఎముకలు పైకిలేచాయి.

"చెప్పు రవీ! సందేహించకు,'' అన్నది ఇందిర.

"తీరా చెప్పాక నిరాకరిస్తావేమోనని భయంగా వుంది."

''అంటే నా మాటమీద నీకు నమ్మకం లేదన్నమాట!"

"ఇందూ! నువ్వు పెళ్ళిచేసుకో. సుఖంగా వుండు. మీ


*Compliments for the season*

*from*

DOLTON PRESS

PRINTERS and BLOCK MAKERS

5-9-88, Public Garden Road, Hyderabad-500001

అమ్మగారి చల్లని నీడలో నీ జీవితాన్ని నందనవనంగా మార్చుకో! ఏదీ ప్రామిస్ చెయ్యి!" రవి చెయ్యి ముందుకు చాపాడు.

ఇందిర రవి చేతిలో చెయ్యివేసింది. అక్కడ ఒక్క క్షణం నిల్చోలేని దానిలా బయటికి పరుగుతీసింది.

రవి కళ్ళు సంతృప్తితో తళతళ లాడాయి. ముఖంలో రిలీఫ్ వచ్చింది. తేలిగ్గా నిట్టూర్చాడు. అలసిపోయిన శరీరానికీ, మనస్సుకూ విశ్రాంతి కావాలనిపించింది. మంచం మీద పడుకుంటూనే నిద్రలోకి జారిపోయాడు.

అప్పన్న భోజనం చెయ్యమని లేపాడు. "నాన్న వచ్చారా?" అడిగాడు రవి.

"లేదు బాబూ! ఎక్కడ కెళ్ళారో. మూడు అయింది." అన్నాడు అప్పన్న దిగులుగా.

"నాన్నను రానియ్! నాకు ఆకలిగా లేదు." అన్నాడు రవి కళ్ళు మూసుకుంటూ

అడుగుల శబ్దం అయింది రవి కళ్ళు తెరిచాడు. తండ్రి వచ్చి వుంటాడనుకున్నాడు. కాని గడపలో పెళ్ళికూతురి ముస్తాబులో నిల్చునివున్న ఇందిరను చూసి నిర్విణ్ణుడైనాడు.

"ఏమిటి అలా చూస్తావు? ఈ ముస్తాబులో బాగా లేనా?" నవ్వుతూ మంచం దగ్గిరకు వచ్చి నిలబడిదిం ఇందిర. రవి మంచం దిగి నిల్చున్నాడు ఆమెను రెప్పవాల్చకుండాచూస్తూ.

"ఏమిటిదంతా?" ఏదో అనుమానం తట్టగా భయపడుతూ అడిగాడు.

"చెబుతా! రా!" అంటూ రవి చెయ్యి పుచ్చుకొని వెంకటేశ్వరస్వామి ఫొటో దగ్గిరకు తీసుకెళ్ళింది.

గుప్పెట్లోవున్న మాంగల్యం రవి చేతిలో పెట్టింది. అనుకోకుండా ఎవరో పామునుతెచ్చి చేతిలో పెట్టినట్టు బెదిరిపోయి వదిలేశాడు రవి. కింద పడకుండా ఇందిర పట్టుకున్నది.

"ఏమిటిది?" రవి గాబరాగా అడిగాడు.

"మాంగల్యం, పెళ్ళిచేసుకుంటానని ప్రామిస్ చేశానుగా?" చిరునవ్వుతో అన్నది ఇందిర.

రవి బెదురుచూపులు చూశాడు

"నేను ప్రామిస్ చేయించింది నన్ను వివాహం చేసుకోమని కాదు."

"నీ సంగతి నాకు అనవసరం. నేను ప్రామిస్ చేసింది మాత్రం నిన్ను చేసుకుంటాననే!" అన్నది ఇందిర లాలనగా రవి ముఖంలోకి చూస్తూ.


దీపావళి శుభాకాంక్షలతో



రవి ఇందిర ముఖంలోకి అయోమయంగా చూశాడు.

"రవీ ! ఈ రోజు నేను చాలా సంతోషంగా వున్నాను. ఈ కాస్త సుఖానికి కూడా నన్ను దూరంచెయ్యకు.'' మాంగల్యాన్ని బలవంతంగా రవి చేతిలో పెట్టింది.

రవి మాంగల్యాన్ని రెండు చేతులతో పట్టుకొని రెండు తా ్ళ మధ్యగా ఇందిర ముఖాన్ని చూస్తూ ఆవేశంగా అన్నాడు.

"ఇందిరా ఇది మాంగల్యం కాదు, ఉరితాడు. ఈ ఉరి తాడు నేను నా చేతులమీదగా నీ గొంతుకు తగిలించనా ? నిరపరాధిగా చచ్చిపోవాలనుకున్నాను. నాచేత హత్య చేయించి హంతకుడిగా నాకు శిక్ష వేయించాలనా నీ కోరిక? ఏ జన్మలో ఏ పాపం చేశానో ఈ జన్మలో చెయ్యని పాపం మెడకు చుట్టుకుంది. ఈ జన్మలో కూడా పాపం చేయించి, మరుజన్మలో కూడా సుఖానికి దూరం చెయ్యాలని నీ కోరికా ? ఎందుకు నాకింత దారుణ శిక్ష విధిస్తావ్ ?" రవి కంఠం రుద్ధమైంది. నీరు తిరిగిన అతని కళ్ళకు ఇందిర రూపం కదిలిపోయిన ఫొటోలా కన్పించింది.

ఇందిర రవిచెయ్యి పట్టుకుంది. "ఇది హత్యకాదు. ఇది నా జీవితానికి ఓ అర్ధంకల్పించడం. నువ్వులేని ఈజీవితానికి ఓ ఆధారం కలిగించు."

"నేను అంతపని చెయ్యలేను ఇందిరా ! నాకు ఉరిశిక్ష తప్పదని తెలిసివుండికూడా నీ మెళ్ళో ఈ మాంగల్యం కట్టేంతటి దుర్మార్గుణ్ణి కాను."

"అవును ! నువ్వు దుర్మార్గుడివి కాదు. దయార్ద్ర హృదయుడివి. నువ్వు చాలా గొప్పవాడివి. గొప్పవాడిగానే చచ్చిపో ! నేను దుర్మార్గురాల్ని. నీ మెడకు హత్యాపాపాన్ని అంటగట్ట చూసేదాన్ని. మోడులా బతికి కన్యగానే చచ్చిపోతాను" మాట్లాడింది ఇందిర పిచ్చిఉద్రేకంలో.

"ఇందిరా ! నన్ను అర్థంచేసుకో !" దీనంగా అర్థించాడు.

"రవీ ! నా ఈ ఒక్కకోరిక... కోరక కోరక కోరిన కోరిక తీర్చలేవా ? నా జీవితంనుంచి నువ్వు వెళ్ళిపోయే ముందు ఈమాత్రం నాకోసం చెయ్యలేవా ? నీ ప్రేమకు చిహ్నంగామిగిలి, నిన్నే స్మరిస్తూ చచ్చిపోవాలని వుంది. నాకు అవివాహితగా చచ్చిపోవడం ఇష్టంలేదు." అంటూ భోరున ఏడ్చింది.

రవి ఇందిర కళ్ళు తుడిచాడు. వణుకుతున్న చేతుల్తో మాంగల్యం కట్టాడు.

"రవీ !" అంటూ ఇందిర రవిని చుట్టుకుపోయింది. రవి ఇందిరను గాఢంగా హృదయానికి హత్తుకున్నాడు.

"రవీ !"


యువభారతి సాహిత్యోత్సవాలు * ప్రచురణలు

మందార మకరందాలు

అచ్చమైన ప్రజాకవి పోతన భాగవతంలోని మన్నికైన కొన్ని పద్యాలూ-వాటికి డా. సి. నారాయణ రెడ్డిగారి కమనీయ వ్యాఖ్యలు గ్రంథం

1,00,000 ప్రతులు ప్రచురించాలని సంకల్పం

నాలుగు రంగుల ముఖచిత్రం
పుటలు : దాదాపు 80
వెల : కేవలం 1 రూ.
21-10-1973 న విడుదల

ప్రతి తెలుగు ఇంటినీ తప్పక అలంకరించవలసిన పుస్తకం
సాధారణ పోస్టేజీ : 0-25 పై.

వికాసలహరి

నన్నయ, పోతన, పింగళి సూరన కందుకూరి, తిరుపతి వేంకట కవులనుగురించి ఆచార్య దివాకర్ల వేంకటావధాని, డా. సి. నారాయణ రెడ్డి, డా. జి.వి. సుబ్రహ్మణ్యం, ఆరుద్ర గారల ఉపన్యాసాలూ-వాటి ప్రచురణ

25,000 ప్రతులు ప్రచురించాలని లక్ష్యం

మూడు రంగుల ముఖచిత్రం
పుటలు : దాదాపు 200
ప్రచురణపూర్వం వెల : 3 రూ.
ప్రచురణ తర్వాత వెల : 6 రూ.
2-12-1973న విడుదల
సాధారణ పోస్టేజీ 0-50 పై.

సాహితీ మిత్ర




కేవలం 5 రూ. సంవత్సర చందాతో యువభారతి ప్రతి ఏటా నిర్వహిస్తోన్న సాహిత్యోద్యమంలో మీరూ పాలుపంచుకోవచ్చు

ఈ సంవత్సరంలోగా 10,000 మంది సాహితీమిత్రుల్ని చేర్చాలని ధ్యేయం

ఇప్పటికి 3,000 కి పైగా చేరారు. సాహితీ మిత్రులుగా చేరినవెంటనే ఒక ఉచిత పుస్తకం + వికాసలహరి + మా ఇతర ప్రచురణలమీద 25% తగ్గింపు + ఇతర ఆకర్షణలు
వివరాలకు కార్డు వ్రాయండి

రెండింటికీ రిజిస్ట్రేషనుకుగాను అదనంగా రూ 1-00.
మీ ప్రతులకై వెంటనే డబ్బు M.O. చేయండి.

యువభారతి
5. కింగ్స్‌వే, సికిందరాబాదు-3

తన్మయత్వంలో, సమస్తదుఃఖాన్నీ మరిచి రవి కౌగిలిలో ఒదిగిపోయివున్న ఇందిర ఆ గర్జనకు ఉలిక్కిపడి దూరంగా జరిగి జగన్నాథం ముఖంలోకి చూసింది. జగన్నాథం కోపంతో ఊగిపోతున్నాడు.

"దుర్మార్గుడా ? ఏమిట్రాచేశావ్ ? ఒక అమాయకురాలి నిండుజీవితాన్ని నాశనంచేస్తావా ? రేపు చచ్చేవాడికి ఇవ్వాళ పెళ్ళికావాల్సివచ్చిందా ? మనిద్దరం దుర్మార్గులమేరా? నా వారసత్వమే నీకూ వచ్చింది. నేను ఇందిర తల్లి జీవితాన్ని నాశనం చేశాను నువ్వు ఆమె బిడ్డ జీవితాన్ని నాశనం చేశావు. నా రక్తమే నీలోనూ వుందిగా ? అందుకే మనిద్దరి పాపాలకు ప్రాయశ్చిత్తం ఇప్పుడే జరగాలి." అంటూ జగన్నాథం రైఫిల్ ఎత్తాడు.

ఇందిర రవికి అడ్డుగానిల్చుంది.

"నువ్వు తప్పుకో తల్లీ ! ఇవ్వాళ మా ఇద్దరిశవాలూ ఒకే చితిమీద కాలాలి. అప్పుడుగాని మా పాపానికి నిష్కృతి లేదు." అన్నాడు ఉద్రేకంగా.

"మామయ్యా ; కొన్నిరోజులైనా నన్ను పసుపు కుంకుమతో వుండనివ్వరా ? ఈ ఒక్కరోజు రవితో తనివితీరా గడిపే అవకాశంనుంచి నన్ను దూరం చేస్తారా ? నేనే బలవంతంచేసి మాంగల్యం కట్టించుకున్నాను. అవివాహితగా చచ్చిపోవడం నాకు ఇష్టంలేదు. అందుకే రవిని అతికష్టంమీద ఒప్పించా."

జగన్నాథం నీళ్లు కారిపోయాడు. తుపాకి దూరంగా పారేసి కుర్చీకి జారబడ్డాడు.

తన తల్లి ద్వేషానికి కారణం జగన్నాథం అని తెలుసుకుంది ఆతని మాటలద్వారా ఇందిర.

"మీరు హంతకులంటే నేను నమ్మలేను. అసలు జరిగిన విషయం చెప్పండి " అడిగింది ఇందిర.

జగన్నాథం, రాధాదేవిని కలుసుకోవడం, వారిమధ్య పెంపొందిన ప్రేమ, ఆతర్వాత ఆమె వివాహం, తను వేటకు వెళ్లడం, రాధాదేవి భర్త దొంగలచేత చంపబడటం... మొదలైన విషయాలు విన్పించాడు.

"రాధాదేవి కూతురివే నువ్వని నాకు ఇంతకాలం తెలియదు మీ అమ్మదగ్గర్నుంచి రవి నిస్పృహగా వచ్చాడు. నేను బయటికి వెళ్ళాను మిమ్మల్ని వదిలేసి. తిన్నగా మీ ఇంటికి వెళ్లాను ఒకసారి నువ్వు మీ ఇంటి గుర్తులు చెప్పావ్. తలుపులు తెరిచిన రాధాదేవిని చూసి, ఆకస్మాత్తుగా నెత్తిమీద సుత్తిదెబ్బ తగిలినవాడిలాఅయిపోయాను. దిమ్మెరపోయాను మళ్ళీ ఈ లోకంలోకి వచ్చేటప్పటికి ఎదురుగా రాధాదేవి లేదు. మూసివున్న తలుపులు జాలిగా నా ముఖం లోకి చూస్తున్నాయి. తలుపులు కొట్టాను. పుట్టేలా కొట్టాను. ప్రయోజనం లేకపోయింది." నిట్టూర్చాడు జగన్నాథం.

"అన్ని ఆశలూ నశించి ఇంట్లో అడుగుపెట్టిన నాకు రవి నీ మెళ్ళో మాంగల్యం కట్టడం చూశాను. కొద్దిరోజుల్లో ఉరికంబం ఎక్కబోతున్నట్లు తెలిసీ ఆ పనిచేస్తున్న రవి మీద నాకు అంతులేని కోపం వచ్చింది."

జగన్నాథం చెప్పి ముగించి, చివ్వున అక్కడ్నుంచి లేచి వెళ్ళిపోయాడు.

ఇందిర రవిని బలవంతంగా సినిమాకు తీసుకెళ్ళింది. ఇందిర ఇల్లు చేరుకొనేటప్పటికి రాత్రి దాదాపు పదిగంటలు అయింది. తలుపులన్నీ దగ్గరగా వేసివున్నాయ్. తల్లిగది తలుపులు బార్లాగా తీసివున్నాయి. ఆమె ఈ లోకంలో వున్నట్టులేదు. ఇందిర వెళ్ళి ఆమె వెనగ్గా నిల్చుంది.

తల్లి భర్త ఫొటోలోకి రెప్పార్పకుండా చూస్తూ నిల్చొని వుంది. "నా మనస్సును ఏదో బలహీనం ఆవరిస్తోంది. మరికొన్ని గంటలు నిలబడగలిగే ధైర్యం ఇవ్వు. కొన్ని గంటలుమాత్రమే. ఆ తర్వాత మనబిడ్డ ఆ దుర్మార్గుల విషవలయంనుంచి బయటపడుతుంది అంతరాత్మా, మనస్సూ చేసే ఈ దారుణవేదన త్వరలోనే అంతం కాబోతుంది. నాలో రగుల్కొన్న ప్రతీకారజ్వాల చల్లారేరోజు ఎంతోదూరం లేదు. స్వామీ ! కొద్దిగంటలు, నేను ఈ మానసిక సంఘర్షణకు తట్టుకొనే బలాన్ని ప్రసాదించు.'' రెండుచేతులూ జోడించింది.

వెనక ఎవరో నిల్చునివున్నట్లుతోచి రాధాదేవి గిర్రున వెనక్కు తిరిగి చూసింది. పెళ్ళికూతురిలా ముస్తాబై నిల్చుని వున్న కూతుర్ని చూసి తల గిర్రున తిరిగిపోయింది. మెళ్లో పచ్చని తాడు, ఉరితాడులా కన్పించసాగింది. పిచ్చిదానిలా కెవ్వున కేకవేసి, కూతురి మెడలోని మాంగల్యాన్ని పట్టుకుంది ఆవేశంగా.

తల్లి చేతుల్ని బలవంతంగా లాగేసి, మాంగల్యాన్ని చూపిస్తూ "అమ్మా ! నా మాంగల్యం కాపాడు." అన్నది ఇందిర గద్గదస్వరంతో.

రాధాదేవి కళ్లముందు ఇరవై సంవత్సరాలనాటి దృశ్యం ఒక్కసారిగా వచ్చి నిల్చుంది. జగన్నాథం నిల్చుని వున్నాడు తను మాంగల్యంకాపాడమని వేడుకుంటూవుంది. అతను అట్టహాసం చేస్తున్నాడు. అతని కళ్ళు విషం కక్కుతున్నాయి.

"అమ్మా ! నా పసుపుకుంకుమ కాపాడమ్మా !"

రాధాదేవి క్షణంసేపు కూతురు రెండుచేతుల్తో ముందుకు

...స్తున్న మాంగల్యంకేసి చూసింది. ఆమె కళ్ళలో
దు. ద్వేషంవుంది. పెదవులమీద కసివుంది.

"హూ ! నీ మాంగల్యం... నా మాంగల్యం తెంచిన వాడి కొడుకు కట్టిన మాంగల్యం - దాన్ని నేను కాపాడాలా ? స్త్రీకి జీవితంలో మాంగల్యంకంటే ప్రధానమైంది మరొకటి లేదు. వాడు అల్లుడుగా నా ఇంట్లో అడుగు పెడతాడా ? నాకు మిగిలిన ఆస్తి నా సర్వస్వం, అయిన నిన్నుకూడా నా నుంచి దూరంచేసిన ...ర్గులు వాళ్ళు !" పిచ్చిదానిలా అరుస్తూంది రాధ...

"అవును ! భార... మాంగల్యమే జీవితం ! నేను ఈ మాంగల్యంకొరకు ...తల్లిని కూడా వదులుకోగలను. ఒకటిమాత్రం గుర్తుంచు... నీ మాంగల్యం ప్రేమించిన వాడికి ద్రోహంచేసింది. ప్రే...ను ద్వేషంగా మార్చింది. నీ మాంగల్యానికి ద్వేషించడం ...తమే తెలుసు. కాని నా మాంగల్యానికి ప్రేమించటం మాత్రమే తెలుసు. నా మాంగల్యం ప్రేమకు చిహ్నం. ప్రేమకూ, మానవత్వానికి ప్రతిరూపం. నా మాంగల్యానికి ద్వేషించడం తెలియదు. వస్తాను, శెలవు !" అంటూ ఇందిర పరుగులాంటి నడకతో బయటికి వెళ్ళిపోయింది.

అప్పటికే వర్షం ప్రారంభం అయింది. రాధాదేవి నిశ్చేష్టురాలై నిలబడివుంది శరీరమూ, మనస్సూ కూడా తమ తమ పనుల్ని మర్చిపోయి నిలబడివున్నాయి.

"నీ మాంగల్యం ప్రేమించినవాడికి ద్రోహంచేసింది. నా మాంగల్యం ప్రేమకు చిహ్నం. నీ మాంగల్యానికి ద్వేషించడం మాత్రమే తెలుసు. నా మాంగల్యానికి ప్రేమించటమే తెలుసు." ఇందిర కంఠం గదిలో ప్రతిధ్వనిస్తోంది. రాధాదేవి చెవులు మూసుకొంది. ఇందిర కంఠం ఇంకా గట్టిగా వినిపిస్తోంది.

ఒక్కసారిగా కిటికీ చెక్కలు ధనధనా కొట్టుకొన్నాయి సుడిగాలితోపాటు వానజల్లు గదిలోకి వచ్చింది రాధాదేవి ముఖంమీద నీటిజల్లుపడింది. అయినా ఆమె ఈ లోకంలో లేదు. గోడకువున్న ఫొటో గాలికి ఊగి ఊగి ఒక్కసారిగా కిందపడి ముక్కలు పగిలింది.

రాధాదేవి ఉలిక్కిపడి చూసింది. ముందుకు పరిగెత్తింది. రాధాదేవి పాదాలకు గాజుపెంకులు గుచ్చుకొని రక్తంకారుతోంది. ఆమెకు అదేమీ తెలియడంలేదు. ఫొటోను చేతుల్లోకి తీసుకొని చూసింది ఫొటో మసక మసగ్గా వుంది. చేతుల్తో తడిమింది. గాజుపెంకులు గుచ్చుకొని రక్తం ప్రవహిస్తోంది. ఆమెకు నొప్పి తెలియడంలేదు.

ఫొటోలోకి చూసింది. ఈసారి భర్తఫొటో సజీవంగా కన్పించింది. అతని కళ్ళలో ఏవగింపూ, అసహ్యం కన్పించాయి. నువ్వు రాక్షసివా, మనిషివా అని నిలదీసి అడుగుతున్నట్టు వున్నాయి ఆ కళ్లు.

రాధాదేవి స్పృహతప్పి పడిపోయింది.

## 25

కోర్టులో ఇందిర వాదిస్తోంది.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ లేచి "మై లార్డ్ ! నేను ముందే చెప్పినట్టు ఇదంతా కట్టుకథ. సాక్షులు కన్పించారట. విమానం ప్రమాదంలో చనిపోయారట. దానికి మరో సంఘటనను చేర్చారు ఇప్పుడు. అది నిజమే అయితే ఆ మూడో వ్యక్తి ముందు ఎందుకురావడం లేదు?" ప్రశ్నించాడు.

"మిలార్డ్ ! ఆమె రాదు. ఆమె ముద్దాయి కుటుంబంమీద పగబట్టివున్నది. ఆమె మనిషి కాదు. రాక్షసి. ఆమె ఎవరో కాదు, సాక్షాత్తు నన్ను కన్నతల్లి." అంటూ కళ్లు తిరిగి కుర్చీలో కూలబడిపోయింది ఇందిర.

ఇందిర కొంచెం సేదతీరి కళ్లుతెరిచి చూసేప్పటికి రాధాదేవి బోనులో నిల్చొని వుంది. ఆమె ముఖంలో కాఠిన్యం లేదు. గొంతులో కర్కశత్వంలేదు. కళ్ళలో ద్వేషంలేదు. జరిగినదంతా వివరించి చెప్పి ముద్దాయి నిర్దోషి అని చెప్పింది. ఇంతకాలం తను ముందుకు రాకపోవడానికి కారణం చెప్పింది.

"ఇదిగో !" అంటూ మూర్తి ముందుకు వచ్చాడు.

బేబీ తను నీళ్ళలో ఎలా మునిగిందీ, చెప్పింది.

అంతలో హిప్పీరావూ, హేమా పరిగెత్తుకుంటూ బోను దగ్గరకు వచ్చి నిలబడ్డారు.

వాళ్ళను చూసి అందరూ ఆశ్చర్యపోయారు.

హిప్పీరావు బోను ఎక్కి తాము విమానం మిస్అయామనీ తిరిగివస్తుంటే ప్రకాశ్ మనుష్యులు తమను బలవంతంగా బంధించి టాక్సీలో వేసుకెళ్ళి ఊరిబయటి ఇంటిలో బంధించారనీ చెప్పాడు అంజిబాబూ, రమా పోలీసుల సహాయంతో తమను రక్షించి ఇక్కడకు తీసుకొచ్చారని చెప్పాడు.

ప్రకాశ్‌ను పోలీసు ఇన్‌స్పెక్టర్ బేడీలతో కోర్టులో ప్రవేశపెట్టాడు.

ముద్దాయి నిర్దోషి అంటూ జడ్జి తీర్పు చెప్పాడు.

Printed and Published by A. Sudhakara Rao, ot 5-9-88, Public Garden Road, Hyderabad. for YUVA Publications and Printed at Dolton Press, Hyderabad-500001.
Controillng Editor : "CHAKRAPANI"